ఆసామీ

(నాటకం)



రచన :

నాజర్



నగారా ప్రచురణాలయం

గుంటూరు

ప్రథమ ముద్రణ
1954 అక్టోబరు.

వెల : 1-4-0

లక్ష్మీ ఆర్టు ప్రింటర్సు,
గుంటూరు.

అంకితం

అమ్మానాన్నలకు

అన్నపూర్ణాంబకు

పరిచయం

బుర్రకథల్ని రచించడంలో నాటకీకరించడంలో వారి సవ్యసాచిత్వం ప్రదర్శించిన కొప్పరపు సుబ్బారావుగారిని ఎరుగనివారుండరు. ఇప్పుడే వారి నాటకకర్తగా తెలుగుదేశానికి సగౌరవంగా పరిచయం చెయ్యగల అపూర్వావకాశం లభించడం నాకు హర్షకారణం.

ఈ నాటకం 18 వ ఆంధ్రనాటక కళాపరిషత్తులో ప్రథమ బహుమానం పొందింది. తర్వాత అనేకచోట్ల ప్రదర్శింపబడింది. ఆ ప్రదర్శనలుచూచి ఆనందించిన వేలాది ప్రేక్షకులకు ఈ నాటకాన్ని గురించి కొత్తగా నేను పరిచయం చెయ్యవలసినది ఏమీగా వుండదు. ప్రదర్శనం చూడని ప్రేక్షకులకు ఈ అచ్చుప్రతియే తన్నుతాను పరిచయం చేసుకోగలుగుతుంది.

అయితే, తీరు తీయాలుగల తేట తెనుగు భాషలో "ఆసామి" లాటి నాటక రచనలు మనకు అనుదినము రావాలని ముఖ్యంగా నేను గట్టిగా చెప్పగలను.

— కొప్పరపు సుబ్బారావు

ముఖ్యపాత్రలు

ధర్మయ్య :- 45 సం|
శ్రీరంగం :- 50 ,,
అమరయ్య :- 50 ,,
ప్రకాశ్ :- 24 ,,
కొండయ్య :- 35 ,,
నాను :- 26 ,,
చలమయ్య :- 35 ,,
జ్ఞానయ్య :- 60 ,,
సక్కూర్ :- 40 ,,
అమీనా :- 45 ,,
వీరమ్మ :- 40 ,,
శాంత :- 15 ,,
మరికొందరు :-

కాలం :- ప్రస్తుతం.

స్థలం :- 1, 3, 5, 7 రంగాలు ధర్మయ్యగారింట్లో.
,, 2, 4, 6 రంగాలు అమరయ్యగారింట్లో.

నా మాట

ఇది నా మొదటి నాటక రచన. ఇందులో చాలా భాగం నా స్వానుభవమని చెప్పాలి. నేటి మధ్యతరగతి రైతు మనస్తత్వం. అతని ఆశలు, కోర్కెలు, ప్రాపాలు, యదార్థ జీవితంలో ఎలా విచ్ఛిత్తై నానాట తను ఆసామిగా మనలేక కూలిగా, పాలేరుగా కడకు బికారిగా ఏ గోడనీడనో రాలిపోయే స్థితికి ఎలా దిగజారి పోతున్నాడో చెప్పాలని నా ప్రయత్నం.

ఇది నా తలకుమించిన పని. అయినా సాహసించాను. ఆంధ్ర నాటక రసజ్ఞులు, రచయితలు, కళాకారులు, పెద్దలూ, పిన్నలు, ముఖ్యంగా ఆసాములు యిందున్న దోషాలు మన్నించి, మంచినెంచుకుని ఆదరించి నా అభివృద్ధికి చేయూత నిస్తారని నా ఆశ.

ఈ నాటకాన్ని వుత్తమంగా ప్రదర్శించిన విజయవాడ ప్రజా నాట్యమండలి వారికి, నా కోర్కెను మన్నించి తమ అభిప్రాయాన్ని ప్రేమతో ప్రసాదించిన వుత్తమ నాటక రచయితలైన శ్రీయుత కొప్పరపు సుబ్బారావుగారికి, నాకు సలహాలు యిచ్చి తోడ్పడిన మిత్రులందరికీ, ప్రచురించిన నగారా ప్రచురణాలయం వారికి నా హృదయపూర్వకాభివందనములు.

నాజర్.

ఆంధ్రనాటక కళాపరిషత్తు అష్టాదశ వార్షిక మహాసభలు ది. 7. 8. 9 తే 1954 బందరు మినర్వా హాలులో శ్రీ [illegible] గారి అధ్యక్షతన జరిగిన సందర్భంలో ప్రత్యేక నాటక ప్రదర్శన పోటీలలో

ప్రథమ బహుమతి పొందిన నాటకము.

—: నాటి నటీనటులు :—

ధర్మయ్య :- శ్రీ మాదినేని వెంకటేశ్వరరావు.
శ్రీరంగం :- ,, కర్నాటి లక్ష్మీనరసయ్య.
ప్రతాప్ :- ,, రామవరపు అప్పారావు.
అమరయ్య :- ,, నాయక్.
కొండయ్య :- ,, వెంగళనాథం.
దాసు :- ,, పురాణం వెంకటసుబ్బారావు.
పటేల్ :- ,, చిన్నకోట రామన్నపంతులు.
జ్ఞానయ్య :- ,, కాకర్లపూడి వెంకటరాజు.
చలమయ్య :- ,, తమ్మిన రామారావు.
అలీఖా :- ,, పొన్నాముల పిచ్చయ్య.
సీతమ్మ :- శ్రీమతి కొప్పరపు సరోజిని.
శాంత :- కుమారి కొమ్మినేని హైమ.
మ్యూజిక్ :- బి. గోపాలం.
ప్రొడ్యూసర్ :- విజయవాడ ప్రజానాట్యమండలి.

1-వ రంగం

— ధర్మయ్యగారి యిల్లు —

(రెండు కుర్చీలు, టేబులు, సోఫా, పుస్తకాలు అమర్చిన బల్లలు గోడకు రాముడు, కృష్ణుడు, వెంకటేశ్వర్ల పటాలున్నాయి.

శాంత : (గది చిమ్ముతూ)

— పాట —

నాగా దిగరా - నా
　యన్న దిగరా
నాగా దిగరా - నా
　మనవి చేకొనరా　　　　　నా॥
వూరికి వుత్తరాన
　వూడల్లా మర్రికింద
కోనల్లో వుండేటి
　కోడె నాగన్నా　　　　　నా॥
దిగు దిగు దిగు నాగా
దివ్య సుందర నాగా
ముదముతో రేపల్లె
ముద్దూల నాగా దిగు దిగు దిగు నాగా.

ధర్మయ్య : (వస్తూనే) ఏమిటే అది?

శాంత : (వూడ్చిన పోగు ఎత్తుతూ) ఏమిలేదు దొరా.

ధర్మయ్య : మా బాగా పాడుతున్నావే. ఎక్కడనేర్చుకున్నావ్?

శాంత : ప్రసాదుబాబు దగ్గర నేర్చుకున్నానండి.

ధర్మయ్య : ఓహాం... నువ్వాయనబళ్లో చదువుతున్నావుగదూ?

శాంత : అవునండి యిప్పుడే పాటాలు మొదలుపెట్టారు.

ధర్మయ్య : మరి ... వుత్తరాలేమైనా వ్రాస్తున్నావా?

శాంత : అచ్చరాలు అమ్మగారికి కుదిరినట్టు కుదరటం లేదండి.

ధర్మయ్య : వచ్చావురా హ. హ!

శాంత : (వెళ్లుతుంది.)

ధర్మయ్య : ఒసేయ్! శాంతా! శ్రీరంగం వచ్చాడేమో ఆఫీసు గదిలో చూడు.

శ్రీరంగం : (వస్తూ) వచ్చె! వచ్చె!

ధర్మయ్య : (నవ్వి) ఓ ... నూరేళ్లూ బ్రతికేట్టున్నావయ్యా శ్రీరంగం.

శ్రీరంగం : ఎందుకు బాబూ! చివాట్లకా? కళ్లూ కాళ్లూ వుండగానే రాలిపోనివ్వండి.

ధర్మయ్య : (మళ్ళీ నవ్వి) ఊఁ...ఏంజేసుకొచ్చావు?

శ్రీరంగం : చేసేదేముంది!

ధర్మయ్య : వాయిదా వేశారా!

శ్రీరంగం : లేదు.

ధర్మయ్య : మరి!

శ్రీరంగం : కౌలుదార్లే గెలిచారు.

ధర్మయ్య : కౌలుదార్లు గెలిచారు!

శ్రీరంగం : ఎక్కడికి గెలిచినట్టూ, ఆగండి.

ధర్మయ్య : ఏమిటయ్యా ఆగేది! ఆవేశంతా నీగుప్పిట్లో వున్నట్టు చెప్పావ?

శ్రీరంగం : కారణం లేకుండా పండించేవాళ్ళను తొలగించరాదని, కోర్టు తీర్పు చెప్పినప్పుడూ......

ధర్మయ్య : ఏ కోర్టది! కొత్తదా పాతదా! నా పొలం నేసాగు

చేసుకుంటానంటున్నా. నన్ను కారణం అడిగేవనే మొచ్చిందేకోర్టుకైన!

శ్రీరంగం: ఏమొచ్చిందో!

ధర్మయ్య: మరి నువ్వు తీసికెళ్ళినడబ్బు ఎక్కడతెగ తేసినట్టూ!

శ్రీరంగం: తమరు శెలవిచ్చినట్టే జాగ్రత్తగా కట్టేవాడాను. ఏంలాభం చెప్పండి. మన సాక్ష్యాన్ని మొత్తంగానే తిరగదీశాడుగా యీ కుర్రవెధవ.

ధర్మయ్య: ఆఁ!

శ్రీరంగం: ఆఁ! ఏదో మేతవేసినట్లుంది.

ధర్మయ్య: ఏడ్చాడు. వాడికంది మెయ్యాడు.

శ్రీరంగం: వాళ్ళా తలాకాస్త మేసుకున్నారట లెండి.

ధర్మయ్య: యీ వెధవలకి బుద్ధుంటక్కడ్లా. మేసినన్నాళ్ళూ మేసి మళ్ళలో ముంచుతారా!

శ్రీరంగం: అనుకుంటాంగాని, సిల్లు సిక్కవంత పారకె మిట్టలోకి పారుతవా చెప్పండి!

ధర్మయ్య: పారనివ్వండి. పారనివ్వండి. మరి వాళ్ళ వుత్తర సాక్షులెవరూ!

శ్రీరంగం: పేరయ్యా, పెదరామయ్యా, నర్సిరెడ్డి, అమరయ్య.

ధర్మయ్య: అమరయ్యా!

శ్రీరంగం: ఆఁ! వాళ్లు గెలవటానికి మూలం యీ అమరయ్య సాక్ష్యమేనండి. తలనెరిసినవాడు గదా.

ధర్మయ్య: ఊఁ......

చలమయ్య: (ప్రవేశం) దండం పెడతా దొరగారూ!

ధర్మయ్య: ఊఁ ... ఊఁ ...

శ్రీరంగం : ఒరేయ్ చలమాయ్. దొరవారు రమ్మంటున్నారని
అమరయ్యను తీసుకురా.

చలమయ్య : ఉహూఁహూఁ ! అసలే ఎంతకష్టమండి. యియ్యాల
మా నాకొట్టుకూడా ప్రాప్తిలేదు.

ధర్మయ్య : ఊఁ ...

శ్రీరంగం : ఏద్యావ్రతె పోరా !

చలమయ్య : (గొణుక్కుంటూ వెళుతున్నాడు)

ధర్మయ్య : ఒరేయ్ ! వచ్చేటప్పుడు గురవయ్యకొట్లో అగ్గిపెట్టె
సిగరెట్‌పెట్టె పట్టుకురా ... ఏది

చలమయ్య : (అక్కడే నుంచున్నాడు.)

ధర్మయ్య : ఆఁ ... అవస్థా యిలాగైతె ... తొందరగా జావు.

చలమయ్య : (వెళ్లాడు)

ధర్మయ్య : వృత్తివిధవ ఎదురుమాట్లాడ్డం నేర్చాడు. (పేజీలు
తిరగేస్తూ)

శ్రీరంగం : తమాషా అంతా తమకేమిలోవుందిలెండి.

ధర్మయ్య : వుంటే తింటాను. యింతకీ ప్లీడరేమన్నాడు ?

శ్రీరంగం : అనేదేముంది ! ఓహోహోహో ఏ మాగ్గ్యమెంటు
ఏ మాగ్గ్యమెంటు ! ఆయన మాట్లాడినంతసేపూ కోర్టు
కోత్తిపోయిందంటే నమ్మండి.

ధర్మయ్య : సర్లే. ఫీజెంతో చెల్లా ?

శ్రీరంగం : ఎంతిచ్చినా దండుగలేదంటాను. అసలీ అమరయ్యా
సాక్ష్యం ప్రసాదరావు ప్రయివేటులేకపోతే ... ...

ధర్మయ్య : ప్రసాదరావు ! రాకెంగాడు !

శ్రీరంగం : ఎందుకొచ్చాడు ! "వృల్లిపూలవనేమధ్యే జోరీశ

వండితోత్తమా'' అని యీ తలకాయల్లేని వెధవలంతా
వాడికి బ్రహ్మరథం పడుతూంటె ...

ధర్మయ్య : ఊఁ ......

శ్రీరంగం : కావాలంటె పాలుయిచ్చి వాడిక్రిందికి ఎద్దునిచ్చి
అడిగినప్పుడల్లా ఎద్దుపోటికి కట్టుండించినట్టు పాత్రో
వరకోయిచ్చి ......

ధర్మయ్య : యీ వెధవ మొఖంజూచి యిచ్చామా ? (ఉత్సాహం
జూపుతూ, యింతాకేసి ఏమవందలేనా అయింది.

శ్రీరంగం : రాత్రి తెల్లవారిందాకా అవస్తపడితె. ఆ మాత్ర
మైనా తేలింది.

ధర్మయ్య : ఆఁ!

శ్రీరంగం : ఆఁ!!

దాసు : (ప్రవేశం; దొరగారూ !

శ్రీరంగం : ఏం ?

దాసు : శెలవండి.

శ్రీరంగం : నీకూ యివ్వాళేటేటండీ!

దాసు : కొంత పుట్టిందిపుట్టినప్పేవుండా దొరగారూ! దానచ్చటా
ముచ్చటా ఎవరు సూత్తారు సెప్పండి!

శ్రీరంగం : వరహాలేమ లేవోయ్! నీ చెల్లెలుచక్కదనం చిన్న
బోదులే!

దాసు : కాదండీ! మనువులొచ్చిపోతావుండా. దానికొత్త
ముక్కుకీ సెవ్వ కన్నా...

శ్రీరంగం : యివ్వుడుగాను పో!

దాసు : మళ్లీ దొరగాకుంటే మీరుండరు, మీరుంటె దొరగా
రుండరు.

శ్రీరంగం : సాయంత్రం చూస్తాంపోరాంటు!

దాసు : డబ్బులు సాయంత్రమె యిద్దుమగానిలెండి.

శ్రీరంగం : అబ్బే! మీారెందుకు వింటార్రా! ఏదీ! ఓమాటు ఆ పుస్తకం యిలాయివ్వండి.

ధర్మయ్య : (పుస్తకం యిచ్చాడు. కుర్చీలోనుండి లేచి అటూఇటూ పచార్లు చేస్తున్నాడు. శ్రీరంగా ఆలోచిస్తున్నాడు.)

శ్రీరంగం : (కాగితాలు తిరగేస్తూ) ఆఁ... యిప్పటికి నీవు వాడుకున్నది నాగాలుగాక వందరూపాయలురా.

దాసు : నాగాల్లేవులెండి.

శ్రీరంగం : లేకపోవటమేం ?

దాసు : ఎక్కడుంది!

శ్రీరంగం : ఎక్కడా! (పుస్తకంమీద కొట్టుతూ) కాటికాయలంత అక్షరాలతో యిక్కడవున్నాయ్.

దాసు : ఆఁ......!

శ్రీరంగం : ఆఁ...!! మార్చిలో తడవరపోసిందని పద్నాలుగు రోజులు, మేలో ఎద్దుబాడిదించని గుండెల్లో నొప్పి పట్టిందని......

దాసు : దొరగారూ!

ధర్మయ్య : (అటు చూశాడు.)

శ్రీరంగం : ఏం!

దాసు : అయ్యా నాగాలేమంది!

ధర్మయ్య : అంటే ఆ రోజుల్లో నీ కింద పనిచేసినవాళ్ళెవ్వారికీ జీతంరావా!

దాసు : కొత్త అంటే ఆ ఎద్దు మయ్యనినంపినట్టు వన్నా

సంపాల్సినమాట. పోని అమాసలకి పండగలకి వస్తే కొచ్చాగా !

శ్రీరంగం : వస్తే ఏవంటావ్‌రా ?

దాసు : పోనీ ఆ రోజులికింద లెక్కగట్టుకోండి.

శ్రీరంగం : ఎట్టా ?

దాసు : ఆ రోజుల్లో అరకవస్తేదాయె. ఎద్దులూరికేవుంటావుండె.

ధర్మయ్య : ఎద్దులూరికెవుంటే మీరూ వూరికెవుండాలా ఏరా! పిచ్చిపిచ్చివేషాలువేయక లెక్కజూచుకొని న్యాయంగా నీకు రావలసింది పట్టుకెళ్లు !

శ్రీరంగం : మాటలు జెప్పేవాళ్లేగాని ఒక్కపూట తిండిపెట్టే వాళ్లెక్కడ్రా దాసూ! మన్నడిగావుండి మంచి అనిపించు కోవాలంటె చాలాకాలం బడుతుంది. చెడుదేముంది ఒక్కక్షణం. ఎందుకు జెడకావ్వగనీ విను! విను.

దాసు : చెప్పండి - బాగుపడి సావబొయ్యావంట.

శ్రీరంగం : మీ నాయనకాలూసు దిగబడినవక్షిబావత్తు యాభై రూపాయల తొమ్మిదణాల నాలుగుపైసాలున్నా, మీ నాయన దినానికి వాడినవి వక్షీఅసలుఫాయిదాలు నూట యాభై, మెరకి ,మొత్తం, రెండువందలరూపాయాల తొమ్మిదణాల నాలుగుపైసలురా.

ధర్మయ్య : ఏమరెయ్యా శ్రీరంగం! వాడి బతుకుబాటూ అది ఆలోచించి ... ...

శ్రీరంగం : ఆఁ...ఆఁ...అందుకే వందకు నోటురాయించి మిగిలింది చెల్లురాయిద్దాం అనుకుంటున్నా. ఏవంటావ్‌రా!

దాసు : మీ దయొచ్చినట్టే గానియ్యండి.

శ్రీరంగం : మధ్య మా దయేంటోయ్. నీ కష్టం నీకిచ్చేదానికి.

దాసు : హాఁ.... నా కష్టం. యీ జీతంతోటేనా మా అమ్మాయి ముస్తాబు బతుకలం చేయు. (వెళ్ళాడు)

ధర్మయ్య :
శ్రీరంగం : } (ఇద్దరూ కంగారుగా చూస్తున్నారు.)

చలమయ్య : (వచ్చాడు, అన్నిపెట్టెలు పెట్టి నెత్తిమీద పెడుతున్నాడు)

శ్రీరంగం : ఏమిరా!

చలమయ్య : వస్తున్నారండి; అన్నం తింటున్నారు.

ధర్మయ్య : (భుజంమీద తువ్వాలు, కళ్ళజోడు సర్దుకుంటూ) అరేయ్ చలమయ్! అబ్బా! తల పగలగొట్టుకుపోతూందిరా. మందేమన్నా!

చలమయ్య : తెమ్మంటారా?

ధర్మయ్య : పోయ్యిరా!

చలమయ్య : మరి;.........

ధర్మయ్య : ఏం? నువ్వు జూడాలనా?

చలమయ్య : (నవ్వాడు)

ధర్మయ్య : ఊఁ...అఘోరించు.

చలమయ్య : (వుషారుగా వెళ్ళాడు.)

శ్రీరంగం : (కళ్ళజోడు తీస్తూ) ప్రతివాడికి యీ చేతులుజాచటం బాగా అలవాటైపోయిందండి.

ధర్మయ్య : పైనుంచి క్రిందిదాకా లంచమే ఉద్యోగధర్మమై పోయిందిలే. ముండమోసి కాలుదాటి వ్యాపారానికి మారాడు వేలయ్యాయంటే ఏమిటి!

శ్రీరంగం : ప్రతివ్యవహారం యిలా అనుకోబట్టే ఏకు మేకవుతూ వుంది. చిన్న పామునైనా పెద్దకర్రతోనే కొట్టమన్నారు.

నిజంగా పెద్దబాబుగార్కి జెప్పుకోవాలండి, ఆవులించితే
క్రేపు లోపలికే వేసేవాడు.

ధర్మయ్య: ఊఁ......

శ్రీరంగం: ఆకోపమీసం. ఆ కోపుతలగుడ్డ చేతిలో ఆ పాంకో
కర్ర, కిర్రుచెప్పులూ పెకపెకలాడుతూ దిగివస్తావుంటె
అవడి ఎదురువచ్చి ఎరుగటండి ఆయన చచ్చేవరకు!

ధర్మయ్య: ఊఁ...... (మౌనం వహించుతున్నాడు.)

శ్రీరంగం: మీరిట్లా మీనమేషాలు లెక్కవేస్తాకూర్చుంటె
భూమి మన చేయిజారి పోయేట్టుంది.

ధర్మయ్య: అదశేవస్తే భూమి వల్లకాడుగామారుతుంది తెల్సా!

శ్రీరంగం: తెల్సు. మీరు భూమికుంటె భూమికుభూమినే తిర
గట్టించగలరనికూడా తెల్సు. మరి... మన పొలం
మీదే బ్రతుకుతూ మన మీదికే యీ అలగాజనాన్ని
తోలుతున్నారే యీ అమరయ్య ప్రసాదులూ...ఆఁ
...ఆఁ.............

ధర్మయ్య: అవును. వుపేక్షించి భూరుకుందామా భూమి జారి
పొయ్యేట్టుంది. తాడో పేడో తేల్చుకుందామా ప్లానంతా
తల్లక్రిందులయ్యేట్టుంది...ఊఁ......

శ్రీరంగం: ఏది ?

ధర్మయ్య: ఆఁ! వుందిగా. మనవూరుముందు యామైయలురాళ్లో
పీళ్ళదొక రెండెకరాలు కమతులా వుండల్లే......

అమరయ్య: (వస్తాడు) దండాలండి!

శ్రీరంగం: (నవ్వి మాఘతగా) ఆఁ... ఆఁ... రా అమరయ్యా,
కూర్చో.

అమరయ్య: ఎందుకు లేండి.

శ్రీరంగం: అదేమిటయ్యా!

అమరయ్య: కుర్చీ ఎందుకు లెండి.

శ్రీరంగం: కూలికి చేస్తున్నా తే కులానికి చేదవటయ్యా? సాటిసంసారివి. పంకంటి ఆసామివి.

అమరయ్య: ఎక్కడకూర్చుంటే ఏవుందిలెండి.

శ్రీరంగం: అయితే కుర్చీలోనే కూర్చో.

ధర్మయ్య: కూర్చో! కూర్చో!

శ్రీరంగం: రైతులేందె రాజ్యంలేదన్నారయ్యా!

అమరయ్య: ఆఁ... ఏమన్నారో (కూర్చున్నాడు)

శ్రీరంగం: కామందే. దొరవారికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పానే అని,

ధర్మయ్య: ఊఁ... దానికేమొచ్చె. మనంఎరగని అమరయ్యా శ్రీరంగం!

శ్రీరంగం: అవునవును. వట్టిఅమాయకుడు. కుదుంయిస్తే వందుగనుకుంటాడు.

ధర్మయ్య: నలుగురూవచ్చి పట్టుబడితే కాదనలేకపోయివుంటాడు. పోయింతరువాత యిష్టమున్నా లేకపోయినా వాళ్లు చెప్పమన్నట్టు చెప్పాలిగా.

అమరయ్య: (నవ్వి) నిజంగనుక్కున్నారు.

ధర్మయ్య: దీనిదేమిటిగాని చూడు! మనవాడికేమిటా మాల చుట్టరికం! అంతపొద్దుబోకపోతే ఏ కేరంబోర్డో చీట్లపేకో యిక్కడే తగలేస్తూ వుండొచ్చుగా.

శ్రీరంగం: బంగారమన్నట్లే, యిదేం పరిచయంలేనియిల్లాగే పాత చుట్టాలు, ఒక్కపాయలో బ్రతికినవాళ్లు.

ధర్మయ్య : అవును. కాలం మారింది. కులం గోత్రం లేవంటున్నారు. జోళ్ళు వాళ్ళమంటయ్యా! సంక్రాంతి అనాయికి అడిగావా!

అమరయ్య : చెప్పుతున్నా. నిత్యం చెప్పుతున్నా. రోజూ చెప్పుతున్నా. అయ్యగారికి చెప్పండి ... బాబుగారు ఫ్రెండు ... వాళ్ళకి ... చెవులు కోయ. ఏంజేసేది!

ధర్మయ్య : }
శ్రీరంగం : } (ఒకరి తరవాత ఒకరు నిట్టూర్పు విడుస్తారు)

ధర్మయ్య : రంగనాగితే పెళ్ళిచేసుకుంటా అన్నట్టుంది. పోని వాణ్ణి మళ్ళీ బతికించితే పోయెగా.

శ్రీరంగం : అవును. "సాంగత్యదోషాన కష్టాలే కలుగును ... మర్యాదలు తెలియక" అన్నట్టు ప్రసంగం చేస్తే ఆ బుద్ధులే అబ్బుతాయి. ... వాళ్ళ బాలేజికి సాగనంపవయ్యా!

అమరయ్య : ఏం సాగనంపమంటావు! మా గోజ్జెట్టి ఎప్పుడూ మీదికి ఎక్కి వగాలలేము. ధర్మయ్యగారి కులంలో కోటి ... ఎందుకు చెడగొడతావయ్యా ...

శ్రీరంగం : అంటావంటావా!

అమరయ్య : అన్నా, అనకపోయినా...

ధర్మయ్య : చూడు; శ్రీరంగం! బి. ఏ. దాకా చదివిస్తే ఏమాత్రమవుతుందంటా!

శ్రీరంగం : ఆ... రెండువేలు, మరో అయిదు లేమూడువేలయ్యేను.

అమరయ్య : అమ్మో!

శ్రీరంగం : నువ్వట్టా వుండవయ్యా!

ధర్మయ్య : ఎన్ని రావటంలేదు ? ఎన్ని పోవటంలేదు ? కాలుదాకు వ్యాజ్యంలో రెండుమూడువేలు పొయ్యిలో పోస్తేపోలా!

శ్రీరంగం : ఆఁ. ఎందుకబ్బోలా ?

ధర్మయ్య : అందుకే; మనవూరుకో చిన్న స్కూలు ఏర్పాటు అయింది. లైబ్రరీకూడా శంకుస్థాపన చేయించాం.

శ్రీరంగం : అవునవును. మంచినీటిభావి, సత్రంకూడా ఏర్పాటు చేయించాలని ఆలోచిస్తున్నాం.

అమరయ్య : సత్రమెక్కడనండి ?

శ్రీరంగం : ఎక్కడా! మనస్మశానంప్రక్క మైదానంలోనయ్యా!

ధర్మయ్య : అందుకే ఒక బి. య్యే. విద్యార్థికూడావుండడం...

శ్రీరంగం : ఎందుకైనా మంచిది. ఊళ్లోళ్లో ఏమిత్యాగం ఏమిత్యాగం! చెప్పించటానికి వీరే సమర్థులు! చదవటానికి వాడే సమర్థుడు!

అమరయ్య : అందులో అబద్ధం ఏవుందండీ. పలక పట్టింది మొదలు తరగతప్పకుండా యిస్కూలుపైను దాకా వచ్చాడు. చేతులో డబ్బులేక నేనే చెడగొట్టా..మ్బ్యా..

శ్రీరంగం : అవును. చదువుమాని ప్రజాసేవలోబడి చెడిపోయ్యాడేగాని కుర్రవాడు తెలివైనవాడే.

ధర్మయ్య : చేసినపనిక చాలుగాని ప్రజాసేవ యికవాణ్ణి కాలేజీ పంపుదాం.

అమరయ్య : మరి అబ్బాయిని తీసుకురమ్మంటారా !

ధర్మయ్య : ఆఁ... ఆఁ...

శ్రీరంగం : చూడావా అమరయ్యా దొరవారిమనస్సు తెల్సుకోలేక వాళ్లు అనవసరంగా కొట్టుకీడ్చారుగాని కడుపులో కూడు తీసిపెట్టుమంటె పెట్టరటయ్యా !

అమరయ్య : నాకు తెలియదంటావా శ్రీరంగం. వస్తా ధర్మయ్య గారూ !

ధర్మయ్య : ఆఁ ఆ.

శ్రీరంగం : చూడండి. ఆ చిల్లర వస్తువులన్నీ ఆగంగా పడున్నాయ్. అన్నిటిని కలిపి ఒకటి చేస్తే...

ధర్మయ్య : పోనియ్యవయ్యా, తేపురాయించవచ్చు. నీకాకీ కాదని వ్రాకొడిలిపోడులే.

అమరయ్య : ఎందుకూ ? నోటు రాసివ్వండండి.

శ్రీరంగం : నోటు వ్రాసేవుంది. మళ్ళీ నేను ప్రయాణమెళ్ళితే వారం రోజులవరకు రాను. ఏముంది వేలడ్డటమేగా !

అమరయ్య : సరే. కానివ్వండి... మరి వడ్డీ రేటు ఎట్లాకట్టావు.

శ్రీరంగం : ధర్మవడ్డీయే!

అమరయ్య : అంతా అంతేగా!

శ్రీరంగం : అంటె పలుకుబడిలో ఆక్షేపణలేకుండా మామూలు వడ్డీతోనే లెక్కచేల్చాను. 7 వందలైంది.

అమరయ్య : అమ్మో! నన్నొందలే! పోనీ అదిగూడా ధర్మవడ్డీతోనే!

శ్రీరంగం : అదెట్లా సాధ్యమయ్యా: అంతవిడ్డగర మామున్నర కాంపౌండు వడ్డీ వసూలుచేస్తా నీనక్కడికి తగ్గిస్తే కాలు దార్లంతా నాగొంతుపట్టుకోరూ... యింతటు సంతోషించవయ్యా... (నోటు అక్కించాడు)

అమరయ్య (వాకిలిదాకా వచ్చి) చూడండి ! మనం కట్టించబోయే సత్రానికి సున్నం రాయి అది చేసే తోలతాము. ఎట్లా కట్టా రెండో ఎద్దును కొంటాలెండి.

ధర్మయ్య : ఎందుకయ్యా అదో కండగా! తేపొచ్చి మనదాన్లో ఒకదాన్ని తోలించుకెళ్ళక.

అమరయ్య : (నవ్వి) కేవృత్తిగ్యాన్తు!

శ్రీరంగం : తోలించుకెళ్ళి పయ్యా తీరకక్కడ వుంటుందట. వెనక మీరూ నేను ఏలావుంచేవారు. కాడికట్టు పొలాలు వాడకట్టు వాకిళ్లు పన్నెండుంబాతిక లోగిళ్లు. మాచే వాళ్లు ఒకతంత్రి పెద్దలా అనుకునేవాళ్లు. మీరు పిల్లా జల్లా పదిమంది తినేవాళ్లుగావటం కొత్త అప్పుకు చెయ్యిజాపాల్సిరావటం పెళ్లిళ్లు పేరంటకాలు అల్లుళ్ల కట్నాలు ఒకటేమిటిలే! "అరయంగా కర్ణుడీల్గె ఆర్వురి చేతన్" అన్నట్టు యీనాటికి మీసంసారం యిట్లా అయిందిగాని. మీకేమంచాస్తే.

అమరయ్య : అయ్యో! ఆ పూనుముందు యాభైయకరాలు మాదేనండి!

శ్రీరంగం : అందుకే రెండో ఎద్దుంటె బాడుగో బండలో యిల్లు జరుగుతూవుంటుంది. యీ కౌలుపొలంలో నీ స్వంతపొలంలో అయివేజుపెట్టి యేటా ఒకయకరంకొని అక్కడ పారవేస్తే ...

అమరయ్య : కొనాలనే నూత్తన్నానండి. యాడజావను! అడా పాడా అన్నిటికి ఒక్కడ్నైపోతిని. వస్తా దర్మయ్యగారూ!

ధర్మయ్య : ఆఁ...ఆఁ...చూడూ శ్రీరంగం ప్రసాదు యిక్కడి ... ...

శ్రీరంగం : ఎందుకూ! మనంవెళ్ళి న్యూస్లో సీటుఖాళీవుందో లేదో అవన్నీ చూచి గుడ్డలు అవీ కుట్టించి యేకంగా ఒకేసారి పంపేద్దాం.

ధర్మయ్య : పక్లేలెండి...వస్తాను.

శ్రీరంగం : వెళ్ళిరా.. నే వెళ్లి సాక్షులసంతకాలు చేయించుకొస్తా.
ధర్మయ్య : ఊఁ ... (శ్రీరంగం వెళ్లాడు)
కొండయ్య : (ప్రవేశం. వెళ్తే అమాయ్యను శ్రీరంగాన్ని చూస్తున్నాడు. తనకు తెలియకుండానే ఎడమ చేతి పాటున వేళ్లు తడుముకుంటున్నాడు)
ధర్మయ్య : ఏరా !
కొండయ్య : దండం పెడతా దొరగారూ!
ధర్మయ్య : ఆఁ...ఆఁ...
కొండయ్య : డబ్బులుండి !
ధర్మయ్య : ఆఁ...
కొండయ్య : డబ్బులుండీ ! !
ధర్మయ్య : (నవ్వి) డబ్బులు ! ఒరేయ్ కొండలూ ! శంకీ, కాయ ఒక లెమిటిరా ! మనుషులకోసమే అన్నీ చూశైనా డబ్బులు చేశయ్యాట్లేదురా కొండలూ !
కొండలు : ఎట్లాగండి.
ధర్మయ్య : ఏదో పనిరోజుల్లో వాళ్ళే తీర్చుకుంటారు ఏ మార్వాడీ దగ్గరో 10 వందలు దెచ్చి పాటిమీద పోద్దాం అనుకున్నా. ఊఁ...చస్తున్నారు పాపం !
కొండలు : చచ్చేదేందుండి! సంసారాలు సంచులకెత్తి లేవలో తుంటేను !
ధర్మయ్య : ఎక్కడికిరోయ్ !
కొండలు : బతకటానికుండి.
ధర్మయ్య : ఎక్కడుందిరా బ్రతుకూ ! ఎక్కడవడ్డామో అక్కడ దేవులాడుకోవాలిగాని. రైతులిమిడిమేళం తెచ్చిపెట్టకపోతె మీ ముఠావరకైనా సద్దుబాటుచేసేవాణ్ణే. మర్చా ... చదువేంజేసిపోతావురా కొండలూ.

కొండలు : ఆఁ... సముద్రా ... వాసు.

ధర్మయ్య : వోసియ్యా [illegible] [illegible]! సముద్ర మూడో నేత్రం అన్నారా.

కొండలు : కనాటికి [illegible] తలపాణం తోకొట్టా వుంటి [illegible] [illegible]. [illegible] బతికి తూగదు తే దొర! మనా [illegible]?

ధర్మయ్య : [illegible]

కొండలు : [illegible] కబ్బులుండి!

ధర్మయ్య : ఎంత?

కొండలు : [illegible]

ధర్మయ్య : [illegible]

కొండలు : ఒకరకంగా లేదండి.

ధర్మయ్య : పోన్లే వకటితో మనకొంతేవిటి?

కొండలు : పొద్దు న్లేస్తే మీ సెప్పుసేతుల్లో మెలిగేవాళ్ళం దొరగారూ! మకీమధ్య [illegible] బల్ కట్టంతగిలిందుండి. [illegible] గట్టికేకలేక సతమతమైందనుకొండిముటా.

ధర్మయ్య : మీ కష్టం నాకెందుకురా! (జేబులో చెయ్యిపెట్టాడు) ఊఁ ....

కొండయ్య : ([illegible] పట్టాడు.)

ధర్మయ్య : సాయంత్రంవచ్చి మొత్తంగా రెండువందల యాభై పట్టుకెళ్ళండి. (అగ్గిపెట్టి తీశాడు.)

కొండయ్య : (కళ్లు [illegible]. చేతులు ఒణుకుతున్నాడు.) సర్లెండి! ([illegible] [illegible] [illegible] [illegible].) దొరగారూ, [illegible] వదిపట్టుండి!

[illegible] : [illegible].

కొండయ్య : అయిదూ! అయిదేంవుండీ!

ధర్మయ్య : అయిదేంవుండీ!

కొండయ్య : దూరపునీలుమోసి నచ్చిచెడి తోలేత్తే.....

ధర్మయ్య : ఎంతదూరమోయ్! కోసా రెండుగోనులా!

కొండయ్య : బుజాలు పచ్చిపుళ్ళయ్యిపొయ్యాని లబ్బున ఆగోరి త్తండాను మొగోళ్ళంతా.

ధర్మయ్య : వాళ్ళెట్లాంటి మొగోళ్లురా!

కొండయ్య : ఏ మొగోళ్ళయినా ఏంజేత్తారులెండి. చేసుగడ్డ కొట్టుడు. నలుగురు మనుసులు పాదులు జాడిత్తేనేగాని పనిజరక్కపోయె. వాళ్ళకూకలన్నా కట్టియ్యాండి.

ధర్మయ్య : ఆఁ.........

కొండయ్య : వాళ్ల నలుగురికీ కూలండి.

ధర్మయ్య : ఎందుకూ !

కొండయ్య : ఎందుకేందుండి !

ధర్మయ్య : ఒరేయ్ అరవకు. రేపొచ్చి యిన్ని వుల్లలో యింత కూరో గోంగూరో పట్టికెళుదూగాని. యింట్లో మరీ యిబ్బందిగాగూడా వుందన్నావ్‌గా.

కొండలు : ఆఁ... ఆయిబ్బందులుతీరేది నచ్చిన తెల్లారేలెండి. (వూర్చున్నాడు)

ధర్మయ్య : అయితే యిప్పుడు ఏవంటావురా!

కొండలు : ఏవంటాన్. పనిరోజుల్లోనన్నా కడుపునిండాకూడు తినేట్టు సెయ్యమంటాం.

ధర్మయ్య : ఓ...అయితే కూడుతినకండానే చేస్తున్నారన్న మాట.

కొండలు : ఆఁ... అడుగుతారూ మాకూడు.

ధర్మయ్య : ఊఁ...... ఆవేళ అనుకుందెంతని ?

కొండలు : అడగండి ! దాసయ్యగా పిలిపించి.

ధర్మయ్య : ఒరేయ్ దాసా! ...... దాసూ !

దాసు : (తెరలో) ఆఁ... ఆఁ... (వైటకొచ్చి) ఏందండి ?

కొండయ్య : ఆయాల ఏమనుకున్నామయ్యా ?

దాసు : ఏయాలా ?

కొండలు : ఏయాలా ! ఆ కొత్తయ్యను పిల్సినాడయ్యా !

దాసు : ఏమనుకున్నాం ? నలుగురికోపాటనిగదూ ?

కొండలు : ఓయ్! మొత్తాన్కి వీరగారి జీతగాణ్ణివిపిచ్చినవే!
చేను పనిపెక్క మాదక్కైవుండని సేనుమాల్నికుంటని.

ధర్మయ్య : చేనుమాల్నాగాక ఎక్కడుందోయ్ కుంట ?

కొండయ్య : వుంది. కుంటదగ్గరమడికి చచ్చేట్టరిత్తే తోటేసే వాళ్లకినపడలా. మాలనుందంటమాల్లు. నేల్లున్నా గాక.

దాసు : ఎంతిత్తావంటున్నారేం ?

కొండలు : అయిదిత్తారంట.

ధర్మయ్య : లా. పదహారికొరని వదిస్తారోయ్ !

దాసు : కట్టం తగిలింపంటన్నాముగా! పారెయ్యండి ఒకటో రెండో ?

ధర్మయ్య : ఛ్ఛు. ఛ్ఛు. ఛ్ఛు. ఎంతతేలిగ్గా జెప్పావురా. పారెయ్. నిక్షేపంలా పారెయ్. ఒరేయ్ మాదాట్లో రూపాయలచెట్టులేమురా పారెయ్యటాన్కి...

దాసు : అదిగాదండి నలుగురితోపాటన్నా...

ధర్మయ్య : నలుగురిలో నాకొంటా. పొద్దునేస్తే నాపాలాళ్లోకి రాందే కత్తెరగదు.

కొండలు : నాలుగు పాలివేస్తా కావిస్తేందెన్నమండి !

ధర్మయ్య : అచ్చే సూరామల్లావోయ్. వాకేయ్ దాసూ ! చెప్తున్నా, మీరు యెకరంమేర తన్నుకుచచ్చినాసరే అయినకన్నా దమ్మిడీ ఎక్కువిచ్చేదిలేదు.

కొండలు : నీ జీతంలో దిగబట్టవయ్యా ! పైరామాలోడా అంటే బండీపరం మీరాదేసుక్కుసచ్చారంటా ! అంతా నీదేఅన్నట్టు సెప్తావుగా ఆయూల ?

దాసు : సేయించుకునే నాటిమాటలు యిచ్చేనాడుండకపోయె ! అంటే మళ్లీకోపాలు. సమ్మెలు కడతారంటకట్టరూ ! (లోనికివెళ్లాడు)

ధర్మయ్య : ఊఁ... కట్టించు, నువ్వూ కట్టించవోయ్ !

కొండలు : ఒకేదవ గట్టిచ్చేదేమండి ? కడుపులో కాలేవోళ్లు సత్తారా ! యీపజాన చేసినచాకిరి దగ్గిరెట్టుకొని సంపుకుతింటుండారే ! మాకుమాత్రం కడుపునిండా తినాలని, వొంటినిండా గుడ్డకట్టుకోవాలని, మాబిడ్డలు సదువుకోవాలని......

ధర్మయ్య : ఏందోయ్ నీవినుకుడు! నేనిచ్చేదంతే! తీసుకుంటారా లేదా!

కొండలు : వుంచుకోండి! మీరే యింకో అంత్రస్తేద్దురుగాని!

ధర్మయ్య : ఏరా ! కళ్లుపూడుకుపోతున్నాయా.

కొండలు : ఆఁ... మారాజుల మాన్నాళ్లోతిని కళ్లూ కడుపు కానరాకుండా పోతండై. (వెళ్లాడు)

శ్రీరంగం : (వస్తూ) మామువ్వట్ల నల్లపూసలూ ఒకేరేవున తెగా

లక్ష్మ బ్రహ్మంగారి సూక్తికి మహాప్రాళ్లోనే ప్రారంభో త్సవంలావుంది.

ధర్మయ్య : కోతపదునొచ్చిందండి!

శ్రీరంగం : వచ్చినట్లేవుంది. (నోటు అందిస్తాడు)

ధర్మయ్య : (నోటుతీసుకుంటూ) పూర్తి అయిందా?

శ్రీరంగం : పొల్లుపోకుండా.

ధర్మయ్య : (నోటు తిరగవేసి) ఎవ్వెవరూ? సాక్షులు.

శ్రీరంగం : మొన్న చచ్చిన వెంకయ్యాది, మనయింటిప్రక్క లేదూ క్షయరోగి రామయ్య, వాళ్లిద్దరివీ నేనే (చేశానని సైగ చేస్తాడు)

ధర్మయ్య : ఆఁ...

శ్రీరంగం : ఆఁ... కాలమొచ్చి చిక్కిందండీ లేడీ! యిరవై సంవత్సరాలనాటి కాగితాలు, శిరాలు, పట్టాస్టాంపులు అగాబిళ్లలు కావాలంటె రావాలి!

ధర్మయ్య : ఏడువందలే అన్నట్టుగుర్తు.

శ్రీరంగం : దానిదేముంది! అంకెలపట్టు ఒకటి అక్షరాలపట్టు పది, కలిపితే పదిహేడువందలు అయినట్లేగదండి!

ధర్మయ్య : ఓరి నీ అసాధ్యంగూలా!

శ్రీరంగం : అంటె మనవోట్లకు ఒక ప్రత్యేకతవుంటుందిలెండి. యిట్లాంటి అవసరాలు వస్తాంటాయనే కొంచెంకొంచెం గాలింపుంచే వ్రాస్తుంటాను. (యిద్దరూ నవ్వుకున్నారు)

ధర్మయ్య : మరి దీని ఫలితం!

శ్రీరంగం : చెప్తా.

ధర్మయ్య : చెప్పటం వినటంతో మనవుంటె గెల్చింగదాని ఆశలు సాగిస్తారేమో.

శ్రీరంగం : కాలుదాస్తేనా?
ధర్మయ్య : ఆఁ ...
శ్రీరంగం : సాగించనివ్వండి.
ధర్మయ్య : సాగించనివ్వండి ?
శ్రీరంగం : అంతేనండి. మీారు లేవండి.
ధర్మయ్య : ఎక్కడికి ?
శ్రీరంగం : (ధర్మయ్య చెవులో ఏదో చెప్తాడు. తెరలో పాట)
ధర్మయ్య : ఆఁ ...?
శ్రీరంగం : ఆఁ ...!

(ఇద్దరూ నవ్వుతున్నారు. ఇంట్లోకెళ్లారు. శ్రీరంగం కాగితాలకట్ట తోను, ధర్మయ్య పైకుడ్డ కోటువేసుకొని బైటకి వెళ్ళిపోయారు. ఇది జరుగుతూవుండగా పాట పూర్తి అవుతుంది. తెరపడుతుంది.)

– పాట –

నీతివాక్యము లాడకురా – జీవా !
నీ నిజం బేదో
నిద్రమేల్కొని కనర నిజత్రోవ !
నీతులను వల్లించి నెత్తిన
చేతులిడి నిను పేదసాదల
బాధలకు బంధించుటది – నీ
బ్రతుకుదెరువుకు బాధికాదా ! నీ

రొక్కముందని మిడిసిపడకావా !
భోగాలగని – వా
పెక్కు జగతిని ధిక్కరించేవా !
మిట్టిపడి కాలాహిచీమలు
చుట్టుబడి నశియించినట్టులు

నిక్కముగ చిక్కులకు చిక్కి
సృక్కెదవు నిక్కుటకా - కుక్కా నీ।
నాది నాదని నామలాడేవా
నీ పాడెవెంటా
మంచివెంచి పంచుకొనవేవా
ఇందుగల నిక్షేప మొకటిది
అందరూ కలకాలి శ్రమపడి
మంది మధ్యన మంచిపుట్టును
అందమదలె అవతరించును నీ॥

—(శైక్)—

2-వ రంగం

— అమరయ్యగారి యిల్లు —

(నులక మంచం, ఒకమూల్న మంచినీళ్ళ కాన, యిత్తడి చెంబు రెండో మూల విడిసిన గుడ్డలు, అమీదుగా దుప్పికొమ్ముకు యేరగట్టిసామాను, ఆమూ దంపేసా తగిలించివుంటాయి. ఎదరగా లక్ష్మీపటం తగిలించివుంది. అమరయ్య నులకమంచం కాళ్లకట్టపైగిత్తావుండగా తెరలేస్తుంది. వీరమ్మ బుట్టచంక నెట్టుకొని వీధిలోనుంచి వస్తూ)

వీరమ్మ : లేవ్వా, లేవ్వా, లేవ్వా, ఆటినీ లేవు పాడుగాను. వ్వాడ్డుకుపోయిన లేవు.

అమరయ్య : ఏంది ?

వీరమ్మ : ఎట్టా యీవ్వాళ్లో కాపరంజేసేది ?

అమరయ్య : ఏందంటె ?

వీరమ్మ : ఏవుంది ?

అమరయ్య : ఏమిలేనిదానికి ఎందుకట్టా యీగలుబడ్డగొడ్డల్లే యిదిలిచ్చుకోటం.

వీరమ్మ : మనమూ జేత్తన్నాం నగుబాట్టమారి కాపరం.

అమరయ్య : ఓయ్ ఎక్కడన్నా సెట్టుదొక్కొచ్చావా ఏం! అసలు సంగతేందో జెప్పవేం!

వీరమ్మ : ఏందయ్యా సెప్పేది. పొద్దుట్నుంచి కట్టినగడవల్లా గాలిత్తే గిద్దెడు కందిపప్పు పుట్టకపోయె నా కొంగానికి.

అమరయ్య : (నవ్వి) ఏడిసినట్టుంది. యింకా ఏందోననుకుంటె నే.

వీరమ్మ : నీ కట్టనేవుంటది. వువ్వూతో తొమ్మిదీ వుంటేనే (యింట్లోకెళ్ళింది)

అమరయ్య : అదిగాదు నీ మేళంపాడుగాను. నాలుక్కూరలు నావకాయ పిండొంటల్తో భోంచెయ్యటానికి మనవే

మా[illegible]లమా! [illegible] పోషిస్తున్నవోళ్ళకి మన
[illegible].

వీరమ్మ: [illegible]. [illegible] కాకపోతే కూట్లో
[illegible].

అమరయ్య: ఆ... [illegible] చెక్కున్నం-చాలె. కారమో
[illegible] పాలో కాసినిబక్కనీలుండాగా.

వీరమ్మ: [illegible] ఆ మూలక్కి ఏమంటూ కందిపప్పులేవందో
కాసినిప్పె ఆ [illegible] యీ పూట తన్నింది.

అమరయ్య: దానికే మొచ్చింది.

వీరమ్మ: గుప్పెడు ముట్టి గుప్పెడు తప్పడు దానిమొకానయ్యాక
పోశిమి.

అమరయ్య: అయితె తప్పుకట్టి అయిపోయిందీ?

వీరమ్మ: యింకెన్నాళ్ళిట్టైతె. మావాణ్ణెళ్ళొచ్చింది.

అమరయ్య: ఏమొచ్చిందో. ఏ యమ్మనోటిన్నా మా యిల్లు
గమనిస్తుండకంటె మా యిల్లు గమత్తుందంటారు. యిదేం
పాడికెయ్యటమోమరి.

వీరమ్మ: అంగో యింగో అయితె నేనెప్పుడూ లేదనుకో,
అయ్యాః రోజుకీ సంజబెట్టంగ ఎన్నిటికనొత్తదంటా?
కావరాలెట్టా గమత్తాయయ్యా యిష్టూరం.

అమరయ్య: నీకన్ని యిష్టూరాలె. ఎన్నిటికని జావను. కొడు
కేమో కొమ్మునగాసై తిరుగుతావుండె.

వీరమ్మ: యూదయ్యా సదువు మాన్పిందగ్గన్నుంచి ఏదో ఒక
పూట అరకెల్లానే వుండాడా.

అమరయ్య: ఊఁ......

వీరమ్మ: బడిమీద పదో అయిదో వత్తే ముద్దరసుద్దిగా సీకే యిత్తన్నాడా.

అమరయ్య: యిత్తన్నాడ్రే.

వీరమ్మ: పెద్ద! వాడుమాత్రం ప్రాణకంటుందెక్కడ. మయ్యా మాటవినిపిచ్చుకునే మడిశేనా ?

అమరయ్య: అమ్మో నువ్వు మునసుకోవాల్సిందె.

వీరమ్మ: ఏం మునసుకోక. మయ్యాబుద్దెవురికుంది.

అమరయ్య: ఊహుఁ...

వీరమ్మ: మన్ని పువ్వుల్లో బెట్టి పూజిత్తావో లేదో సూడు.

అమరయ్య: ఆఁ......

వీరమ్మ: యిచ్చిందేవుడు సల్లంగా మాడాలెగాని. లోకానికి పేరుదేసూమయ్యా.

అమరయ్య: బద్దరం.

వీరమ్మ: సాల్లే లేకిమాటలు; సరేగానీ యీపడన్నా వాడికా రెండుగింజలు నెత్తినేసేముందా. బిడ్డ బమ్మాళ్ళారల్లే తిరుగుతావుండాడు. వాణ్ణి జూసుకుంటె కడుపు పగిలి పోతావుంది.

అమరయ్య: ఏం శేస్తాంజెప్పు. ఎప్పుడూ తవ్వడూ పూడవనే సరిపోతావుండె. కుంటలు సెరువులూ పూడతన్నా యీ పాపిష్టి పొట్టలు పూడెదారి కానరాకపోయె. రెండో ఎద్దును కొందావంటేనే......

వీరమ్మ: ఎద్దా! ఎందుకూ ఎద్దూ (అల్లాకిదాం పాట దూరంగా పాడుతూ వస్తుంటారు. వాళ్లు దగ్గరకొచ్చేకొద్దీ అమరయ్య మాటలు పెద్దగా చెబుతుంటాడు)

అమరయ్య : ఏం! రెండో ఎద్దుంటె బొమ్మగోబండలో యిల్లు జరుగుతూ వుండుండా? యీచిల్లరమల్లర కర్చులు ఎళ్లిపోతంటయ్యా మనసొంత పొలంలో ఆ కౌలు పొలంలో అయిమేజుపెట్టి యాటా ఒక యకరంకొని అక్కడ పాకేస్తే యీ యతలుండవుగా.

తెరలో } పాడిపంటల్ సల్గ్వ్యాం ద్వాల అల్లాకెనాం.
పకీర్ల } తల్లిపిల్లల్ సల్గ్వ్యాం ద్వాల అల్లాకెనాం.

అమరయ్య : యతేం వుండండి. ఏంగోల ఉఁ... ఉఁ...

వీరమ్మ : (యింట్లోకి వెళ్ళింది)

అమరయ్య : ఏమాటా యినపడకండా. నే నెరిగినాక ధర్మయ్య వందెకరాలు కొన్నాడు.

వీరమ్మ : (కంచం తెచ్చి పెట్టింది)

అమరయ్య : మనపనేమో రోజురోజుకి గోసిజాలక గోగునార కట్టుకున్నట్టు తగలబడతావుంది. ఎట్టోగట్టా ఆ రెండో ఎద్దును గొని ...

వీరమ్మ : వూరుకో వూరుకో. యీ పులుసుతో యీ ముద్ద పోతే అంతేచాలు. యిప్పటికే మోపుడు అప్పులతో తలమునిగివున్నాం. ఎందుకొచ్చి అప్పులపాలు జేత్తా.

అమరయ్య : యింకేం అప్పులుగాకుండా ఎలగబెట్ట రాదూఅమ్మా కొడుకు ఎవుడొద్దన్నాడు. నాకోసమేనాయిదంతా.

వీరమ్మ : ఎవురికోసమైనా యింకేముందయ్యా. తట్టలోకాపురం బుట్టలోకొచ్చే.

[illegible] : (వస్తూ) యీరమ్మగారూ బట్ట తెయ్యండి.

వీరమ్మ : అయితే కలమయ్యా చీరదేకండా చేతులూపుకుంటా వచ్చావే యియ్యాల యిట్టనేవుంచాలనా.

చలమయ్య: చావమంటారా ఏవండే, మాపిచ్చిమొగముది ధర్మయ్యగారి కుక్షల్లో ఏత్తే.

పీరమ్మ: ఏత్తే తాపడానికి తీరలేదా దొరగారికి. ఎప్పుడన్నా యింతపిలికొత్తే డండం తాపారబట్టి తీసికెళ్తావే. ముందు బోయి తీసుకురా.

చలమయ్య: ఆసుంటేనా లేంమండే.

పీరమ్మ: లేకేమైద్దిరా యెడవసచ్చినోడా.

చలమయ్య: ఆ దొరసానిగారా సీరిచ్చి సావగొన్నారంటుండే.

పీరమ్మ: సావగొన్నారూ! అళ్ళకేం పొయ్యేకాలమొచ్చిందిరా.

అమరయ్య: (పొగాకు పాడుచేస్తూ యింట్లోనుంచివత్తా) ఆఁ... పొర పాటుపడ్డారేమోఁలే. లేకపోతే యీపాడే యెక్కడన్నా పారేసి యీ దసువుకు తెచ్చుకున్నానో.

చలమయ్య: అదిగదే.

పీరమ్మ: పెద్దోలుచేత్తే పొరపాటు. అదే మనబోటోళ్ళమైతే లాగు లాగు అంటారు. పోయినట్టెగా సీరె.

అమరయ్య: లేకపోతే పాతసీరెకోసం బజారెక్కుతావాయేం?

పీరమ్మ: ఏం?

అమరయ్య: ఏఁ! పోయిన చీరె పోట్లాడితే వస్తదా?

పీరమ్మ: అంత లేకసత్తన్నారా?

అమరయ్య: పోనిస్తూ మనవేనంట అంతమాడిపోతావుంది.

పీరమ్మ: లే.

అమరయ్య: ఊఁ... ...

పీరమ్మ: మూడు రోజుల్నుంచి పక్కసీకతో మురిగిసత్తావుంటే.

అమరయ్య: సచ్చావులె నోర్మూయద్దా. వళ్ళొత్తన్నయ్, ఏం లాభం.

తెరలో } కేవల్లె వాడలో పెంచితా.
చెంచులు { గోవమ్మ సీలాడె నై భామ.

వీరమ్మ : మాయుకుంప్రకే ఎక్కడికీ సాలబుంలా. (యింట్లోకెళ్లండి)

తెరలో } చిన్నారి ఆటాలా పెంచితా.
చెంచులు { చిలకల్ల కొలికి నై భామ.

అందాల ఆటాల పెంచితా

కుందాల తల్లి నైభామ. (మారంనుండి పాడుతూ మధ్యలో అపకంటాకే అభిరిచరణంవరకు వచ్చారు)

అమరయ్య : యిన్నాన్లేవయ్యో, యిన్నాం యిన్నాం.

చెంచులు : (తెరలో) మహారాజులు, మహారాజులు.

అమరయ్య : ఆఁ... ఆఁ...అంతా మారాజులే. అడ్డగాడిదల్లే వుండాను. ఏదన్నా పనికి పోరాదురా. మాపాణాలు తియ్యకపోతె.

చెంచులు : ఒకపాతసీర దయసేయించండి.

అమరయ్య : సీరా. మాకుండి. మాకులేక మాడుమాసి ఆర తుకుతున్నాం.

వీరమ్మ : (బియ్యం తెచ్చిపెడుతూ) ఏషో పుట్టవగిలినట్టుంది మాయ బిచ్చగోళ్లు.

చలమయ్య : అమారాజేమారాజో వకన్నె లుకిర్రై లే దించిండంట గదండీ కట్టోళ్లని బొట్టోళ్లని.

వీరమ్మ : ఆ మారాజుల మేడల్లోనే తోలకపొయ్యాడు.

చలమయ్య : అనుకుంటాంగాని యీరమ్మగారూ అరుఎంగిలి చేత్తో కాకిని దిలిత్తారా! లెవ్వనోకద్దనో మనవెయ్యాల్సిందే కారదు మాకలు.

అమరయ్య : మీకేమంటావ్. బిచ్చగాళ్లని బతికిత్తావుంది.

చలమయ్యా : మాకుందిబతుకు ... మరా మేరగింజలు కొలిపి
చ్చారా. కొలిపిచ్చాంటే యింటో యిబ్బందిగావుంది.

అమరయ్యా : ఊఁ... ఊఁ... కొలుస్తాం, కొలుస్తాం.

వీరమ్మ : కొలవండి. మా దాకవకంఅమ్మాంటె మా యింటాయ
న్నికెమ్రాలేదా అన్నట్టుంది.

చలమయ్యా : యింకెన్నాళ్లింమకుంటాయండి. మళ్లీ వాలుగూడా
ఎల్తావుంటె.

అమరయ్యా : యీడికీ ఎల్లమగాని ఆగరా.

చలమయ్యా : మాకుమాత్రం జరగొద్దా ఏవండీ.

అమరయ్యా : జరగాల్లె లేసిలిప్పలే.

చలమయ్యా : ఎద్దుగట్టి యెగసాయంజేసే మీకే యిట్టాఅంటె
మేంజేసేది కావరాలేనండి. (మాలనున్న కుక్కల మడతపెట్టు
కుంటున్నాడు)

అమరయ్యా : అందరం ఏడిసేది అదేలేరా. సమకమ్మంగానే సరి
పెడతాలె. ఆగు.

చలమయ్యా : యీరమ్మగారూ: మీ బట్టలెయ్యిండమ్మా.

వీరమ్మ: (బైటకొస్తా) వున్నవక్కసీరా వాళ్ళఎదానకొడితివి.
యింకేంవసేని. మద్దాలనేసే సింజేసుకుంటాలెపో.
(లోనికెళ్ళింది)

శ్రీరంగం : (కేకలా) అమరయ్యా! అమరయ్యా.

అమరయ్యా : ఎవురో.

శ్రీరంగం : (వస్తా) యిదేనటయ్యా మర్యాదా! మాటంటే
చెల్లేట్టుండాలి; యిది నాలికయ్యా పీలిగ్గాదు.

అమరయ్యా : ఏంపిలికా ఏందండీ.

శ్రీరంగం : యీపేరు మిరపకాయలూ, వుగాకు ధర్మయ్యగారిల్లు యింటికే తెస్తున్నావా.

అమరయ్య : ఎవ్వరూ! నేనా! అబ్బే, ఆయనగారుకూడా ఎక్కడా అన్నట్టులేదే.

శ్రీరంగం : అవాలబయ్యా. ఆయన అదక్కడుందేకొత్తే ఎంత మర్యాదగా వుండేది. ఛ్ఛా. లౌకికం తెలియని మనుషులయ్యా.

అమరయ్య : పోనియ్ యిప్పుడు మించిపోయిందేవుందండీ. మనవాళ్ళు, కూడానండి. తొక్కాంతెండి రేపుట మాపట.

శ్రీరంగం : ఆ హాఁ హాఁ కదరదు కదరదు యీ రోజే ......

సీరమ్మ : (శ్రీరంగం కళ్లలోకి చూస్తూ) అయితే సీరంగంగారూ. యింకా ఎంతొందేవండి మా బాకీ.

శ్రీరంగం : వుంటుంది. షుమారు పదువందల్పైచిలుకు.

సీరమ్మ : పొట్టిల్నాయగట్టుకొని తీర్చేది తీసుకొస్తానేవుండాం. పెరిగేదిపెరుగుతానేవుంది. మేంయిచ్చినియన్ని ఎక్కడ తగలపడి పోయూ యింకా వదొందలుండను.

శ్రీరంగం : యెక్కడికీపోలా. చెల్లులకు చెల్లులు జమలకు జమలు అన్నీ వివరంగా వ్రాసి అట్టెపెట్టేవుంచా.

సీరమ్మ : మారాజు వదంటూ యిచ్చాడో గుక్కలోకి గుక్కెడు గంజిజారిన పాపానబోలా.

శ్రీరంగం : తినేవాళ్ళ రాతమంచిదిగావద్దూ.

అమరయ్య : అవున్లెండి. బుద్దులు బూమెల్లావుంటె రాత గాడిదలు గాసిందని ఏందో.

శ్రీరంగం : అదీ అసలువిషయం.

వీరమ్మ : ఏందోనయ్యా అంతా గందరగోళంగావుంది.

అమరయ్య : నీకెందుకు నువ్వూరుకో- నీమేళాం తగలేయ్యా.

వీరమ్మ : వూరుకోక వురిబోసుకుంటానా? నీయిట్టంవొచ్చినట్టే వూరేగుతుంటివిగా.

అమరయ్య : అదుగో అందుకే నోటిమీదకొట్టేది.

వీరమ్మ : మా తాత సంపాయించిందని నా బిడ్డ తినొచ్చేలకి, ఆ గోరెసంతా తేరంగాసేస్తున్నావు. నీ కాలుపోలం కట్టుకుపోను. వొయికంతి పోనుగూ లోకులబొందలే పొనుకుకేస్తుంటివిగా. (ఏడుస్తూ యింట్లోకెళ్ళింది)

అమరయ్య : మాటకిముందు యాడవటంమాత్రం తెల్సు. నీ యేడుపు తగలెయ్య. ఛీ.

శ్రీరంగం : "తనమగడెంత అజ్ఞానవంతుడైన పొనుగు వుల్లమ్మ కాపురము మెచ్చు" అన్నట్టు చస్తున్నామయ్యా!

ప్రసాద్ : (తెరలో. కిర్రి కిర్రి అనే మోత)

అమరయ్య : ఆయనెవరు ?

ప్రసాద్ : (వస్తూ) నమస్కారం శ్రీరంగంగారూ! (చేతిలో ఫోల్డ గిరకవుంటుంది)

శ్రీరంగం : ఆఁ... ఆఁ... అదేమిటిరా అబ్బాయ్.

ప్రసాద్ : మా స్కూల్లో కుర్రాళ్లు చిత్రవేషాలు వేస్తున్నారు. అందుకు. (లోనికెళ్లాడు)

శ్రీరంగం : ఎందుకొచ్చిన వెర్రివేషాలురా అబ్బాయ్. యీ రోజుల్ని బట్టి ఏదోవిధంగా పదికబ్బులు చేసుకున్నవాడే ఘనుడు. యిప్పుడుగానవోతే యింకెప్పుడు నువ్వు సంపాదించేది. (ప్రసాదు లోపలినుండి వైటకొచ్చాడు)

అమరయ్య : ఆ మాటెందుకంటారు. (ప్రసాదు శ్రీరంగాన్ని తేరజూస్తూ ఆయన చేతిక్రింద తీసుకొని జూస్తుంటాడు)

శ్రీరంగం : ఖర్చంతా నే భరిస్తాను. కావలసినంత చదువుకో మంచి భర్తయ్యాకామాట కాదన్నావా ? ఎల్లకాలం మీ నాయనకే సేవచేస్తుంటావా !

అమరయ్య : నేజెప్పేది వెళ్లాక ప్రాక్టీకాలికిపోదండి.

శ్రీరంగం : యింకా నాలుగేళ్లు తర్వాలుపడి ఏదోవిధంగా ఆ ఎం. ఏ. పాస్ ప్రాక్టీసుచేసి ఉద్యోగంకూడా ఆయనే యిప్పించేవాడా.

అమరయ్య : ఒకప్రయోగం చేదాండి.

ప్రసాద్ : మూడావాస్తే రాసిచ్చేవాను.

అమరయ్య : ప్రాక్టే రాసియ్యాలిరా. ఒకడి మొహంమీద తన్నినట్లు బలకటానికి చాలచూపిస్తే చాలను.

శ్రీరంగం : (నవ్వి, కుర్రతనం.

అమరయ్య : యింకా కుర్రతనం ఏమిదండి. రేపొచ్చే ఏరు వాళ్ళి యిరవైలో పడతాడు.

ప్రసాద్ : ఏమిటండీ విజయవాడ విశేషాలు.

శ్రీరంగం : ఏమున్నాయిరా అబ్బాయ్. ఆ చెరువేదో బాగు చేయించాలని ...

ప్రసాద్ : విజయవాడ వెళ్లారు! (శ్రీరంగం చేతికర్ర మంచమునకు ఆనించుకొని)

శ్రీరంగం : ఆఁ ... (నవ్వాడు)

ప్రసాద్ : (కిల్కిలింతగా నవ్వాడు)

శ్రీరంగం : ఏదో పర్మిషన్ తీసుకోవాలిగా.

అమరయ్య : అవున్లెండి. ఏ చెరువండీ ప్రాకెటువా !

శ్రీరంగం : కాదూ. ఆఁ... గట్టు పక్కచెరువు.

ప్రసాద్ : ఆ చెరువు పల్లెకూలీలు దున్నుకుంటున్నారుగా!

శ్రీరంగం : దున్నుతారు. దున్నుతారు. చెమ్మలూ దున్నుతారూ రేపు యిళ్లూ దున్నుతారు.

ప్రసాద్ : నోరున్న మహారాజు లేచెరువులైనా దున్నుకోవచ్చు బతకలేనివాడు పనికిరాని చెరువైనా దున్నుకోగూడదు. హుఁ...

శ్రీరంగం : పనికిరాక పోవడమేం! హుఁ... ఎన్ని జీవరాసులు బతుకుతున్నాయ్ "ఆత్మవత్సర్వభూతాని"

అమరయ్య : కాదుమరి.

శ్రీరంగం : వెళ్లొస్తా అమరయ్యా!

అమరయ్య : ఊఁ... ఊఁ... పదండి.

శ్రీరంగం : మరి... ఆయనకేం చెప్పమన్నట్టూ.

అమరయ్య : చెప్పేదేముంది. తోల్తాం అన్నాగా. తోల్తాం లెండి. మాటొకటా రెండా.

శ్రీరంగం : ఆఁ... ఆ... (ప్రసాదును కోరచూపులు చూచుకుంటూ వెళతాడు)

ప్రసాద్ : (శ్రీరంగం వెళ్లినవైపు చూస్తూ, తిరిగి) ఏమిటినాన్నా తోలేది.

అమరయ్య : ఆఁ... యీ పేటిపంట.

ప్రసాద్ : ఎక్కడికి.

అమరయ్య : ధర్మయ్యగారింటికి.

ప్రసాద్ : ఎందుకూ!

అమరయ్య : ఆఁ... కాస్తబాకీ తగలబడిగా.

ప్రసాద్ : వుంటె?

అమరయ్య : వుంటె!

ప్రసాద్ : సముకుతోలటం ఎందుకూ అమ్మి డబ్బు యివ్వొచ్చుగా.

అమరయ్య : ఏంతోత్తే. ఆయనేంతింటాడా మిరపకాయలూ, వుగాకు.

ప్రసాద్ : అయితే మిరపకాయలూ వుగాకూ కూడా తోలాలన్న మాట !

అమరయ్య : ఏంరావోత్తే. ధరొచ్చినప్పుడు అమ్మి తనకు రావలసింది చెల్లుపెట్టుకోని మిగిలింది యియ్యడూ.

ప్రసాద్ : అవసరమనమేం చేద్దాములె పిళ్లన్నమ్మి సముకుతోలటం అంతమంచిదిగాదు.

అమరయ్య : ఆఁ!... సాటోళ్ల సమ్మాళ కూటికిలేని పక్కిరెదవల్ని సమ్మితె తింటాం... రెండుసేతుల్తో.

ప్రసాద్ : అలా అనుకున్నా ఏల్లెట్టా మనసాటోళ్ల వుతారో.

అమరయ్య : ఏమోయ్ తాశ కూటికిపేదవైతె కులానికి పేదవయ్యావా !

ప్రసాద్ : కులం లేదు గిలం లేదు. యీ రోజుల్లో పొలంవున్న వాడే మహారాజు.

అమరయ్య : ఊఁ... ఎవుడికుంటే మారాజుతనం వాడికేవుంది లేవోయ్.

వీరమ్మ : (లోపలనుంచి వస్తూ) పోకునట్టం పొందులాభం అని రోజు యేందిరా యీ గోల ఎట్టోగట్టా తగలెట్టుకోనియ్.రా. కూడుతిందుగాని.

ప్రసాద్ : ఏమిటమ్మా! నువ్వూ అట్లాగే అంటావ్ చేయి కాలింతరువాత ఆనుకుంటె ఏంలాభం వుండేజాగ్రత్తేదో ముందే వుండాలిగాని.

అమరయ్య : మాలావ్ జాగ్రత్తగల్లోడివి బయల్దేరావులేవోయ్.

ప్రసాద్ : నువ్వేమైనాఅను. సరుకుమాత్రం తోలటాన్కి-వీల్లేదు.

అమరయ్య : యీల్లేదూ? నీపెత్తనం ఏందోయ్ జోకిపెత్తనం తోళ్ళక్తోళ్ళజ.

ప్రసాద్ : మంచిగ్గాదు. అంతా తలపట్లు పట్టుకోని చావటాని కొచ్చినట్టుంది.

అమరయ్య : సావండిరా. అంతా కట్టకట్టుకుని దేంటోవన్నా దూకిసావండి. అంతేగాని మాటపొరపాటు రావటాన్కి యీల్లేదు. మడిసిజచ్చినా మాటజావదు.

ప్రసాద్ : యిట్టాఅనే సంసారాన్ని కాడికి దెచ్చావ్.

అమరయ్య : ఏమన్నావ్?

ప్రసాద్ : యిక దేం వీల్లేదు.

అమరయ్య : యీల్లేదూ! యీల్లేదంటరా? యింతకాడికొచ్చా (ప్రసాదు మీదకెళుతున్నాడు.)

వీరమ్మ : బిడ్డ వాడిమాట కాదంటంఎందుకు! (అడ్డమొచ్చి కొచ్చింది.)

అమరయ్య : ఏంది వాడిమాటా నీమాటా (ప్రసాదు మీదికి ఎత్తిన చెయ్యి వీరమ్మ నెత్తిన పడింది.)

ప్రసాద్ : నాన్నా!

(తీవ్రంగా గదిమాడు. వీరమ్మ ఏడుస్తూ లోపలికెళ్ళింది. తల్లిదైతే అలాగేబాది పురల తండ్రివైజూచాడు. అమరయ్య యింకఅక్కడ ఉండలేక పోయాడు. చరచరా వీధిలోకెళ్ళాడు.)

(అలాగే విచారంతో మంచంమీద చతికిలపడ్డాడు. యింతలో కాఫీ అడ్డవాడిలో గ్లాసులేసుకొని వీరమ్మతో కులుమువ్వించుకోనుంటూ కాగోలు ప్రసాదుగా వచ్చింది. ప్రసాదును చెప్పటికి సంతోషం మాయమైంది. ఏమిటంట్నాయిట్టావున్నాడనే కటపటాయింపుతో మెల్లిగా లోపలికెళ్ళింది.)

జ్ఞానయ్య : (తెరలోపాట)

నిజముకల్లౌతుంది. కల్లనిజమౌతుంది.
నిజము నిలకడమీదా తెలియాలి బ్రహ్మయ్యా
శివగోవింద గోవింద-హరి
భజగోవింద గోవింద.

వర్ణభేదాలన్ని వదిలిపోతాయి
వర్ణాలై ప్రజలంత వర్ధిల్లు బ్రహ్మయ్యా ||శివ||
వర్ణధర్మాలన్ని వర్జింప బడతాయి
ధర్మ సూత్రాలన్ని తారుమారౌతాయి ||శివ||
(బైటకొచ్చి) అమ్మా! యీరమ్మతల్లీ!

ప్రసాద్ : రా తాతా!

జ్ఞానయ్య : నువ్వా బాబూ!

ప్రసాద్ : రా. కూర్చో తాతా.

జ్ఞానయ్య : (వచ్చి కూర్చుంటూ) కూర్చుంటే ఎట్లాగయ్యా! వేలవట్టున ఆ యిల్లా ఆ యిల్లూ తిరగొద్దూ. ఏం బాబూ అట్లావున్నావ్!

ప్రసాద్ : ఏం లేదు.

జ్ఞానయ్య : ఏం!

ప్రసాద్ : మనస్సేం బాగలేదు తాతా. ఏదన్నా ...

జ్ఞానయ్య : మంచిశాస్త్రం చెప్పనా!

ప్రసాద్ : కాదు. మంచిపాట పాడు.

జ్ఞానయ్య : పాటా (నవ్వి శ్రుతిసరిచేసుకొని గొంతు సవరించేసి)

– పాట –

జన్మ ఒకసారె లభియించురన్నా
దాని సన్మార్గమందనుభవించుమోరన్నా

కామాంధకారమున కాలుదువ్వుచునుండు
కాలుదువ్వకమునుపె కసిపెట్టియుండు
చపలాత్మ చెయిజారి చెదరిమేయుచునుండు
చెదరిమేయకమునుపె కుదురుకట్టుచునూ
జ్ఞానభాండము తరచు తరిగిపోవుచునుండు
తరిగిపోవకమునుపె తిరిగి నింపుచునుండూ.

కొండయ్య : (వస్తూ) ఓరి నీ కొంపలు గుల్లగాను. తిరిగి తిరిగి కాళ్లడిగిపోవడం కనపడిందిగాని సోలెడు గింజలిచ్చే మారాజు కనపడ్డే –.

ప్రసాద్ : ఏం? ఏమన్నారు?

కొండయ్య : ఏమంటారు. తలకిమాసిత్తాం. మేంపిలిసినప్పుడు పన్లోకిరావాలన్నారు.

ప్రసాద్ : పనిరోజుల్లోనూ ఆ మాసకేనా?

జ్ఞానయ్య : మా నెదుకాక నోసెడిత్తారాబాబూ!

ప్రసాద్ : అప్పన్నే యేరోజుకారోజు వాళ్ళగడవ కావలికాయాలిగా? రెండోపూటకి మిగిలేట్టిస్తారా?

కొండయ్య : అందుకేనోగానీ, పెదకాపుగారన్నది తమాసాగా వుందండి! ముందలేడబ్బిచ్చినందుకు వొత్తరం కోట నాకేసేట్టూ, రూపాయికి అణావడ్డీయంట, వాడ్డీ ముందే మినాయించుకుంటారంట. కొంపలు తాకట్టు పెట్టి తలా పాతిక్కెత్తుకెళ్లమన్నారండి. ఏడాదెల్లాలికి యియ్యాకపోతే, తాకట్టుకి వాకట్టుకి సెల్లు.

జానయ్య : కోరి నీ యన్నాయం పాడుగాను.

ప్రసాద్ : తెచ్చుకోకపోయారు మరి.

జ్ఞానయ్య : ఎవరికెంత పాపం లేదు బాబూ! ఆ రోజుల్లో రైతులు
పనోళ్ళందరికీ మేకలిచ్చేవారు. సేలో రైతు కైలు జేత్తా
వుంటే, పనోళ్ళంతా కోడెగాలాడుతూ పచ్చపచ్చంగ
కల్లాం సుట్టూ మూగేవాళ్ళు.

ప్రసాద్ : ఇప్పుడు మాత్రం మూగటం లేదా తాతా!

కొండయ్య : ఏంది బాబూ మూగేది? జోరీగలా?

జ్ఞానయ్య : కొండలిచ్చిన కమ్మరి, గుడ్డలిచ్చిన మాల, ఒకరేంటి
లే. పనోళ్ళందరికీ కల్లంలో గింజలు కల్లంలోనే కన్న
తల్లి తన బిడ్డను ఎలా చూసుకుంటుందో అలాగే
మావి తలా చారెడు పంచి, తానూ చారెడుంచుకొనే
వాడు ఆసామి. ఆ రోజులేవయిపోయాయి బాబూ!

కొండయ్య : అది సత్తెకాలం లేవే! ఇప్పుడంతా యెంపలచెట్లకి
నిచ్చెన్లేత్తున్నారు.

దాసు : (కోపంగానే) ఎద్దులూమనుకున్నా మేఁవ్రాసుకోడానికిప్పిల్లేదు.
డబ్బులియ్యాలొచ్చేలకి అన్నీ పేచీలే.

ప్రసాద్ : ఏమిటి దాసూ! (అంతా రేచాడు)

దాసు : వంచిన్న మెడెత్తకుండా చాకిరీ సేయించుకుంటారు...

జ్ఞానయ్య : ఏందయ్యా?

దాసు : ఏవేందే! సేసిన చాకిరి నాగాలకింద సెల్లిపోతావుంటే,
మాకు సెప్పండి సెనాదంగారూ యీనాయం. వూరంతా
అమాసలకీ పెద్దపండగలకీ సెలవలిత్తన్నారా లేదా!

ప్రసాద్ : ఊఁ.

దాసు : ఈయనేడంట అదేందో మరి.

ప్రసాద్ : ఇయ్యకపోతే అయన నేనిత్తా. యెక్కడైన చెయ్యాని
చాకిరొత్తుందా!

దాసు : ఇంకోచోటకి పోనీయండే.

జ్ఞానయ్య : ఏఁవంటాడు?

దాసు : ఏఁవంటాడు. రెండుపందలకిపైన దమ్మిడీయనంట. సెలవలు సెలవలు వప్పుకోనంట. నాగ్గిట్టదుబాబూ నే పోతానంటే, నా బాకీ నాగ్గట్టి పొమ్మంటుండె. ఆ బాకీజావ. యిక్కరం యిదబడిసేత్తావుండా, యెప్పటికప్పుడు ఆ వంద మిగుల్తానేవుంటాదే. యిట్టాగంటే సచ్చేది!

(తెరలో చాటింపు)

సమస్తమయినవారికి తెలియజెప్పేదేమనగా ధర్మయ్య గారి పొలాల్లో యెవరూ అరకలు కట్టగూడదహో!

(ఈ చాటింపు విని అందరూ ఒకరి మొహా లొకరు చూసుకున్నారు)

ప్రసాద్ : పంతులు విజయవాడ చేరేత్తగానే కదలిపోయారేమో అనుకున్నా... ఊఁ

కొండయ్య : ఎవరు?

ప్రసాద్ : ఇంకెవరు శ్రీరంగం!

జ్ఞానయ్య : బాబూ! ఆ కేసింకా తెగలేదాయేంటి?

ప్రసాద్ : తెగనిస్తేగా!

జ్ఞానయ్య : హుఁ! కాలికేత్తే మెడకీ, మెడకేత్తే కాలికీ యేత్తుంటే... యింకేం తెగత్తది లే.

ప్రసాద్ : వాళ్ళకాజబ్బు మొదటినుంచీ వున్నదేగా తాతా!

కొండయ్య : అసలుమన్లోమనకి మాటకలిసి చచ్చిందెక్కడుండీ. ఆయనగారికి యేఁవంటేయేం పెద్దమనిసి యెప్పుడూ కాదు వొంగొంగి దండాలుపెడతంద్రి.

జ్ఞానయ్య : దెయ్యొత్తి మొక్కితే చేతులునరికినట్లు చేత్తండాడు మారాజు.

ప్రసాద్ : ఊఁ...! స్త్రీఅక్కసు తెచ్చారన్నమాట.

కొండయ్య : అంటే యేంది బాబూ ?

ప్రసాద్ : ఏవుంది ! కేసు ఆటోయిటో తేలేదాకా యెవ్వరూ అరకలు కట్టకూడదు.

కొండయ్య : అయితే పోయినంతపోడుగూ యీ పాపాలబండి యిట్టా సాగిపోవల్సిందేనేముంది ?

దాసు : ఆఁ, సీగట్లబ్బ యెగేత్తే నువ్వేంజేశా? నాజీతం యిరగ్గోస్తే నేవేంజేశా? అంతేవారూ!

కొండయ్య : ఛూ! ఏవిండి యీబతుకు బతక్కపోతే. మొగబిడ్డ పుట్టి సచ్చాడన్నా అదీ ఒక పేరేనుండీ!

ప్రసాద్ : కొండయ్యన్నా అరిటాకు సామెతగా వున్నాం. ఈ చాటింపువిని రైతులకు నడుములు విరిగిపోయుంటై.

జ్ఞానయ్య : రైతులేందిబాబూ ! ఆమారాజు ఆపాలవంతా అట్టా పాకుపెడితే యింకా యేఁవైనావుందా వూరి బతుకు.

కొండయ్య : యహె. ఏవండి సీరపోతులు గుక్కకొనేకంటే బొంత తగలేసిందిమేలు.

ప్రసాద్ : పోదాం. యీపాటికి రైతులంతా రచ్చబండదగ్గిర చేరుంటారు. మీరెల్లి మీవాళ్ళందర్నీ కలుపుకురండి. అందరం కలిసి మంచీచెడ్డా వివరంగా మాట్లాడుకుందాం. ఏదోఒకటి తేల్చేద్దాం. (కొండయ్యభుజంమీద చెయ్యివేసి) ఏవంటా !

అమరయ్య : (వస్తూ) ఏవోయ్ కొండలూ ! బొత్తిగా కుడి చెయ్యి యెడమచెయ్యి లేకుండాపోయినట్టుందీ ?

ప్రసాద్ : పదండి పదండి. (అందరూ వెళ్లారు)

అమరయ్య : నువ్వెక్కడికిరా ? (ప్రసాదు ఆగాడు)

ప్రసాద్ : మనాళ్ళతో మాట్లాడుదామని.

అమరయ్య : ఏంది నువ్వు మాట్లాడేది ?

ప్రసాద్ : ఏందంటే ! విన్లేదా చాటింపు.

అమరయ్య : యింటే ?

ప్రసాద్ : ఆ విషయమే మాట్లాడుదామని.

అమరయ్య : ఏం ! వాళ్లో మాట్లాడుకోలేరా ! చెప్పేవాళ్లులేక చెడిపోయారని. నీ కెందుకురా !

ప్రసాద్ : అదేంవిటి ? మన పొలంమాత్రం పోదూ ?

అమరయ్య : ఆ సంగతి నాక్కూ తెలుసు. అందుకే మనం జాగ్రత్తచేసుకోవాలనేది. వూరందరితో కొట్టుకుంటే ఒకందానరాము.

ప్రసాద్ : ఊఁ !

అమరయ్య : ఎవ్వడిమాట యెవ్వడి నెత్తింది. నీముందు నీమాట, నాముందు నామాట, మడిసిముందు మడిసిమాట మాట్లాడే మాయదారి కాలమైపోయెనే. యింకెప్పుడ్రా నీకు తెల్సేది !

ప్రసాద్ : తెలియందేవుందినాన్నా. పది పధ్నాలుగు సంవత్స రాలనుంచీ పోట్లా బీట్లా దున్ని ...

అమరయ్య : దున్నితేనేవంటా ! ఈ రోజు ఆయనపొలం ఆయన దున్నుకుంటానంటున్నాడు.

ప్రసాద్ : ఆయనిష్టమేనా !

అమరయ్య : ఏందని ? ఆయనిష్టంకాక నీ యిష్టవా !

ప్రసాద్ : పండిచేవాళ్లిష్టమేంలేదా ? ఏచేను ఏమూలుందో తెలియను. మే జెటువట్టుకోవాల్నో తెలియదు. మన్నుతాడంట మన్నటం. ఆయనకున్న మాత్రిం వాళ్ళకు మనకులేదేం ?

అమరయ్య : వుంటే అయ్యాన్ని వాళ్లూ వాళ్లూ తేల్చుకుంటా రులే. కూట్లో రాయితీసుకోలేనోళ్ళం మనకొద్దు.

ప్రసాద్ : వాళ్లెవరూ ?

అమరయ్య : ఎవురా ? కవులుజేసే ఆసాంవులు.

ప్రసాద్ : మనం కాదా ?

అమరయ్య : అవునో కాదో, ఏందిరా ! పెద్దసవాళ్లు. మన కూడదని చెబుతుంటే యినవేం ?

ప్రసాద్ : కూడదని కూర్చుంటే కూటికీ గుడ్డకీ మాడిచావ టంవే జరిగేది.

అమరయ్య : ఊం! చచ్చేవాళ్లని బతికిత్తాడీయన.

ప్రసాద్ : ఎవణ్ణైనా బ్రతికించేవాడు లేడు.

అమరయ్య : అందుకే మొవడిబతుకాడు దేవులాడుకోవాలనేది.

ప్రసాద్ : ఇప్పటిదాకా దేవులాడుకుంటుండలేదేగా ? దేవులాడు కుని దేవులాడుకుని యీస్థితికొచ్చాం.

అమరయ్య : ఏంవో !

ప్రసాద్ : కవవడ్డంలే. ఏదైనా వూరందరిదీ యేదారో మద్దీ అదేదారి.

అమరయ్య : అదేవొద్దంటున్నా.

ప్రసాద్ : ఒద్దన్నా కద్దన్నా నలుగురితోపాటు నడవాల్సిందే.

అమరయ్య: ఇదిగో చెప్తున్నా. బాగా ఆలోచించుకో. కొంప మీదికేదైనా తెచ్చిపెట్టాకో. నాగడప తొక్కటానికి యీలుండదు. ఆఁ!

ప్రసాద్: సరేలే. (చరచరావెళ్లాడు)

అమరయ్య: ఆఁ! ఏందా పోవటం. పోతావంట్రా! ఏమిరో? ఓరే అబ్బాయ్!...... ఆఁ. సరేపో. (యింట్లోకి వెళుతున్నాడు)

(తెర)

3-వ రంగం

— ధర్మయ్యగారి యిల్లు —

(అంతా చెల్లాచెదురుగా వుంది. ధర్మయ్య తుపాకిని తుడుస్తూవుండగా, శాంత అక్కడినుండి రెండుపొట్లాలుతీసుకొని బైటనుండి యింట్లోకి వెళుతూంది.)

ధర్మయ్య : ఏమిటే అది ?

శాంత : (నవ్వింది)

ధర్మయ్య : నవ్వుతావేమే ! పిచ్చిముండ.

శాంత : మసాలాదినుసులు బాబుగారు.

ధర్మయ్య : సరేగాని, అవతక్కడబెట్టి అమరయ్యగారియింటికి వెళ్ళి ఎవరెవరున్నారో చూచి త్వరగారా.

శాంత : ఏందోనండి వూరంతా గందరగోళంగావుంది. యింకె వుర్నన్నా పంపించండి.

ధర్మయ్య : ఊఁ ...

శాంత : (యింట్లోకెళుతూంది)

ధర్మయ్య : శాంతా! చూడూ. చింతచేనుకెళ్ళి మీ అన్నయ్యకి అన్నంయిచ్చి అక్కడేంజరుగుతూందో చూచిరా.

శాంత : (లోనికి వెళ్ళింది)

ప్రసాద్
కొండయ్య } (ప్రవేశం) నమస్కారమండి.

ధర్మయ్య : (అటు చూశాడు)

ప్రసాద్ : ధర్మయ్యగారూ !

ధర్మయ్య : (తనపనిలో వున్నాడు)

ప్రసాద్ : మీతో మాట్లాడ్డానికి ...

ధర్మయ్య : (చురచురా చూచాడు)
ప్రసాద్ : రైతులంతా పంపితే వచ్చామండి.
ధర్మయ్య : ఊఁ ...
ప్రసాద్ : ఆపొలాలెవ్వరూ దున్నటానికివీల్లేదని అర్జీతీసుకొస్తిరి.
ధర్మయ్య : ఏం ?
ప్రసాద్ : మీరే ఆలోచించండి.
ధర్మయ్య : అక్కర్లేదు.
ప్రసాద్ : పోనీ మీకు న్యాయంగావుందా?
ధర్మయ్య : లేదు.
ప్రసాద్ : తమరుణంలో యీ అర్జీ తీసుకొస్తిరి. బలాలుగట్టి బలపర్చిన పొలాలు బీళ్ళయిపోతావుండె.
ధర్మయ్య : ఎందుకుపోవు.
ప్రసాద్ : బంగారంవంటి పొలం.
ధర్మయ్య : అందుకే మీరు పాడుబెట్టినా...
ప్రసాద్ : పండించుకుతినలేక పాడుబెట్టామంటారా ధర్మయ్య గారూ! యీ మూడుసంవత్సరాలనుండి గొడ్డుమేతకి తిండిగింజకి మేం పడే అగచాట్లు ఎవరితో చెప్పుకోం ముసలి ముతక పిల్లాజల్లావున్న కొంపలు దినవస్తులై వుంటున్నాయ్.
ధర్మయ్య : పాపం!
ప్రసాద్ : పాపం లేదు. పుణ్యం లేదు.
ధర్మయ్య : ఏం లేకపోవటమేం! నాపొలం నే సాగుచేసుకోవటం మంచి ఏమిటి? మీనోటికాడకూడు కొల్లదోయటమెం గదూ!
కొండయ్య : తప్పేమున్నాది న్యాయం దేవుందిలెండి.

ధర్మయ్య: కొళ్లు తగ్గించమనటం బకాయీలు రద్దుచేయమ
నటం అధికపక్షాలకి కూలికి గొంగూరని అలగాజనాన్ని
నామీద కెగదోలటం న్యాయం ధర్మం. ఏం?

ప్రసాద్: ఖాత్తిగా పండని సంవత్సరాల్లో అడుగుతున్నామండి
బకాయీలు రద్దుచేయమని అని.

ధర్మయ్య: ఏం? ఎందుకని?

ప్రసాద్: పండింది ఎక్కడపెట్టిస్తాం చెప్పండి. పండిన సంవత్స
రాల్లో కమ్మిషీలకోసహా యిస్తూనే వున్నామా.

ధర్మయ్య: ఏం? ధర్మం యిస్తున్నారా?

ప్రసాద్: మాటకోసం. మీనాముఖ్యం మాకెందుకండి. మా
కెక్కలకష్టం మాకు దక్కితే చాలు.

ధర్మయ్య: మీ కెక్కలకష్టం మాకెందుకండి. మాకివ్వవలసింది
మాకిస్తే చాలు...... ఏం? పండకపోతే బకాయీలు
రద్దుచేయమనే న్యాయస్థులూ పుట్లకుపుట్లు పండిన సంవ
త్సరాల్లో పూటికపుల్లంతైనా అదనం యివ్వరేం?
అందుకు మీన్యాయం అంగీకరించమనకాబోలు. ఏం?

ప్రసాద్: అట్లా అనుకున్నా మేం వేసిన మేపులూ మిద్దెలు
పోగుపోసిన డబ్బూ దనకం ఏవండి. గట్టిగా గాలివీస్తే
తలదాచుకోటానికి ఏలుగా వొక్క కొంపుందేమో
చెప్పండి. ఎవరు తనకోసం తాను బ్రతుకుతున్నాడో
చెప్పండి. మేమూ వుంటున్నాం; చచ్చేచావూ బ్రతికే
బ్రతుకూ తెలియకుండా.

ధర్మయ్య: మీరు చస్తున్నారో బ్రతుకుతున్నారో అదంతా
నాకనవసరం. నాక్కావలసింది ఆ పొలం.

ప్రసాద్: కావచ్చు. (కళ్లొత్తుకొని)

ధర్మయ్య : ఓ ... అయితే వెళ్లొచ్చు.
కొండయ్య : యింతకీ ఏం దేలినట్టుంది?
ధర్మయ్య : ఏం తేల్చటానికొచ్చావోయ్ ?
కొండయ్య : వూళ్లో యిల్లూలేదు. పొలంలో సేనూలేదూ. నేం దేశ్చేదేంవుంది లెండి. తేలేనాటి కదే తేలిద్ది.
ధర్మయ్య : ఊఁ ... కానివ్వండి.
ప్రసాద్ : ధర్మయ్యగారూ! పండంటి గ్రామాన్ని ఎందుకు పాడుజేసుకోవటం చెప్పండి.
ధర్మయ్య : ఆఁ ... అదే నేనూ అనేది.
ప్రసాద్ : ఊఁ ... రాజీలేదంటారా?
ధర్మయ్య : ఏం? అరకల కష్టంవస్తారా?
ప్రసాద్ : ఎవరూ ఆ పొలం దున్నటానికిష్టల్లేదని అన్నరు తెచ్చిందీమీరే కోర్టులో వ్యవహారం కోర్టులోనేవుంది. మళ్ళీ అరకలు కట్టించిందీమీరే. ఏంచెప్పమంటారు.
ధర్మయ్య : మీరుచెప్పేదేంటిరా. ఆనాటినుంచి ఆ పొలంమాది.
ప్రసాద్ : అట్లా అనుకుంటె ఆదిలో అందరిది. జనం అంతా బ్రతకటానికి ప్రకృతికల్పించిన సిక్షేపాల్లో భూమిఒకటి. అతిప్రధానమైందికూడా. ప్రకృతిసిద్ధంగా మీ కేవిధమైన ప్రత్యేకాధికారాలులేవు.
ధర్మయ్య : వున్నాయ్.
ప్రసాద్ : అబద్ధం. వచ్చి అబద్ధం.
ధర్మయ్య : దానదమన వినిమయవిక్రయాలతో పుత్రపౌత్ర పర్యంతం అనుభవించమని న్యాయచట్టం యీ నిమిషం వరకు అంగీకరిస్తూనేవుంది. అంగీకరించటమేగాదోయ్. పవర్నామా కూడా యిచ్చింది.

ప్రసాద్ : తరతరాల పనికేసేవాళ్లు మన్ను మేసి పోతున్నారు.

ధర్మయ్య : అయితే న్యాయచట్టాన్ని చేతనైతే ప్రభుత్వాన్నే మార్చుకోండి.

ప్రసాద్ : అందాకా అరకలు వూళ్లోకి తోలించుకురారన్న మాట.

ధర్మయ్య : వీల్లేదు.

ప్రసాద్ : వీల్లేదూ!

ధర్మయ్య : వీల్లేదు!

ప్రసాద్ : వీల్లేదు. స్టే. ఆర్డరుతో అరకలు కట్టించటానికివీల్లేదు.

ధర్మయ్య : వీల్లేదని చెప్పటానికి మీరెవర్రా. నాపొలం నా యిష్టమైతే దున్నిస్తాను కష్టమనుకుంటె బీడుపెట్టిస్తాను. మీరెవర్రా అడగటానికి. యీరోజునుంచి ఎవడైనా పొలంలో కాలుపెట్టాడా నరికిపోగుచేయిస్తాను. మీరా డిందాట వాడిందిపాటగావుందా? ముండేల్తందనుకు న్నార్రా. వూరుబారు సర్వనాశనం అయినాసరె వూళ్లోకి అరకలురావు. వెళ్లండి.

కొండయ్య : రాండి. చెరుకా బెల్లంపెట్టవే అంటేపెట్టుద్దేంటి.

ధర్మయ్య : వళ్లురాల్తాయి.

ప్రసాద్ : అదీచూస్తాం. కౌలుదారీచట్టం వస్తుందనగానె స్వంత సాగంటూ మాగొంతులు కొయ్యబోతున్నావు. వూరు మకాదన్ను వ్యక్తి-దరకలు కట్టిస్తావో అదీచూస్తాం. పద. (వెళ్తారు)

ధర్మయ్య : (కేక) ఛంగా బజాయించి కట్టిస్తాన్రోయ్. వూరుగాడు అయిదూళ్లు కట్టగట్టుకొచ్చి ఏం? ...... కదిలిస్తారో చూస్తా.

(తెరలో జనంపాట)

బంధించుట కెవరితరం
దండించుట దెవరిబలం
ఏదిబలం ఎవరితరం
మాశక్తిని ధారవోసి
శ్రమశక్తిని వారవోసి
ఘనసంపద సృష్టిస్తాం.
జనక్షేమం సాధిస్తాం. ||బం||
మముకాదని హద్దుమీరి
తమదేనని తలమోటిన
మెలివేయును కాలుపాలం
బలిదీయును ప్రజాబలం ||బం||
ఏదిబలం ఎవరితరం ఏదిబలం ఎవరితరం

శ్రీరంగం : (ప్రవేశం హడావుడిగా, కోటుమీద పేడమరకలు కొట్టుకున్నాయ్) హద్దూపద్దూలేకండా పోయింది. నాశనం. "వినాశకాలే విపరీతబుద్ధి" అని వూరు సర్వనాశనం గావటానికి వచ్చింది.

ధర్మయ్య : ఏమిటి?

శ్రీరంగం : చూడండి.

ధర్మయ్య : వీళ్లేనా?

శ్రీరంగం : ఎవళ్లో. క్షుద్రవెధవలు. ఎవళ్లని అడిగేట్టుందా గుంపులో.

ధర్మయ్య : గుంపు. వెధవగుంపు. వెర్రెత్తికొట్టుకుంటున్నారు. కాల్చేస్తా వెధవల్ని. (లోపాకి అందుకున్నాడు)

శ్రీరంగం : (అడ్డంవెళ్ళి) ఆగండి... కాగలపని గంధర్వులె తీస్తారు. మనమెందుకు చెయ్యిజేసుకోవటం.

ధర్మయ్య : వస్తున్నారా?

శ్రీరంగం : ఎవడికోసం.

ధర్మయ్య : మాట్లాడావా?

శ్రీరంగం : చస్తే!

ధర్మయ్య : అదేమిటయ్యా?

శ్రీరంగం : ఏమిటండీ?

ధర్మయ్య : సర్కిల్ తోనయ్యా?

శ్రీరంగం : అదేనండి. రెండే రెండుమాటలడిగాను. వీరున్నట్లో లేనట్టో మాకర్థంగావటంలేదు. మమ్మల్ని అవ్వాళ్లో వుండమన్నారా? నెత్తిన కొంగేసుకుని ఏబస్తేకన్నా లేచిపొమ్మన్నారా అని బాగా అడిగాలెండి.

ధర్మయ్య : రిజర్వుపార్టీతోనె వస్తున్నారా?

శ్రీరంగం : ఆఁ... వానూగీనూ. కన్నంవేయబోయేవాడు కత్తి మర్చిపోతాడటండి.

చలమయ్య : దండంపెడతా దొరగారూ!

ధర్మయ్య : ఏంరా! దొరికిందా?

చలమయ్య : ఓ! యీవరకంటె యాడో ఒకవూళ్లుండేది. ఎవకాడుపోయేతలకే ముందాడు మింగికూసున్నేవాడు. యిప్పుడేంకసువుండి.

ధర్మయ్య : మంచిదేనా?

చలమయ్య : సుక్కెం ఆచ్చాదన లేదులెండి. నిప్పుతో సమానంగావుంది.

శ్రీరంగం : ఆరేయ్! గ్లాసుతీసుకురా.

చలమయ్యా : అమ్మో దొరగారు పైకి అట్టావుంటారుగాని ఏమి ఎరగనట్టూ; ఎత్తినకాయ దించకండా ఒక్కగుక్కలో మింగేత్తారుండే.

ధర్మయ్యా : ఊఁ... ఏడిశావ్... పద. లోపలికి తీసుకుపో.

(యిద్దరూ లోనికెళ్ళారు.)

శ్రీరంగం : (పక్కపాడి నములుతూవున్నాడు. అటూ యిటూ పచార్లు చేస్తున్నాడు.)

ధర్మయ్యా : (మూతితుడుచుకుంటూ, మీసం సవరించుకుంటూ వచ్చి) ఒకేయ్! చలమాయ్. ఓకేయ్

చలమయ్యా : అయ్యా!

ధర్మయ్యా : అగ్గిపెట్టె. అగ్గిపెట్టె.

చలమయ్యా : (అగ్గిపెట్టె తెచ్చియిచ్చాడు.)

అమరయ్యా : దండవండీ.

శ్రీరంగం : ఊఁ................ ..

ధర్మయ్యా : దండాలకేం తకుగేవుందిలె.

అమరయ్యా : ఎందుకో రమ్మన్నారంట!

శ్రీరంగం : ఎందుకైనా తల తగిలింతరువాత తడివిచూసుకుంటాం ఏంలాభమయ్యా. ఎప్పు ఎదురుతిరక్కముందె ముసుగులో మొంగతాడు పొడవాలి.

ధర్మయ్యా : ఎవరిజాగ్రత్తలో వారేవున్నారు.

అమరయ్యా : ఏందండీ! (అర్థంగాక అవస్థపడుతున్నాడు.)

శ్రీరంగం : ఏముంది. ప్రసాదు పెద్దవాడయ్యాడుగా.

ధర్మయ్యా : పెద్దవాణ్ని చేసిందాయెనగా.

అమరయ్యా : ఆఁ... నేంచేశా నాఁకొండ.

శ్రీరంగం : నువ్వేం చేస్తావులె. ఎంతచెడ్డా కన్నకొడుకు.

అమరయ్య : ఆఁ... కొడుకూ కోరివి.

శ్రీరంగం : కోరివైన కొడుకుమా ఎలా కాదంటావులె.

ధర్మయ్య : ఎందుక్కాదనాలయ్యా, లోకులసొమ్ము తేరగా తెస్తావుంటె వచ్చేవరవుంటె చచ్చేవాడు లేచొస్తాడంట.

అమరయ్య : ధర్మయ్యగారూ! నే నేంజేశేది జెప్పండి.

ధర్మయ్య : అవును. చేసేదేముంది. చెయ్యాల్సిందంతా ఇదివరికె జేశేవుగా.

అమరయ్య : నేనా? నా సంగతి మీకు తెలియదు.

ధర్మయ్య : యింకా తెలియకండ ఎలావుంటుంది... అంతా మోసం.

అమరయ్య : ఆఁ... నాదా?

ధర్మయ్య : నాయింట్లో దిని యింటివాసాలు లెక్కెడుతున్నారు. అంతా దగాకోర్లు దగుల్‌బాజీలు.

అమరయ్య : ధర్మయ్యగారూ!!

ధర్మయ్య : ఏం? యింతకన్నా తడిగుడ్డలతో గొంతులుకోయటం యింకేముంటంది.

అమరయ్య : ధర్మయ్యగారూ!

ధర్మయ్య : ఏం? వున్నదానికెంత వులుకెందుకు?

అమరయ్య : (కోపంతో నిలువునా వణికిపోయినాడు) వుంటవుండాడు. పోతేపొయ్యాడు నాకు పుట్టనేలేదు యీ కొడుకనుకుంటాను. (వెళ్లాడు)

ధర్మయ్య : ఏడి వ్యవహారం ఎంతవరకొచ్చినట్టు?

శ్రీరంగం : పూర్తిఅయినట్టె లెండి.

ధర్మయ్య : జాగ్రత్త. రెండోకంటివాడికి తెలియకూడదు.

శ్రీరంగం : మూడుకళ్లున్నవాడిక్కూడా తెలియనివ్వను.

దాసు : (ప్రవేశించి నిలబడిపోతాడు)

ధర్మయ్య : ఏంరా వచ్చా?

చలమయ్య : (ఒక ప్రక్కన కృంగిపోతాడు)

దాసు : మన్నటూరికి వల్లగాడు పట్టెళ్ళిపోతారండి.

ధర్మయ్య : ఎవర్రా?

దాసు : ఆసాములు.

శ్రీరంగం : భూస్వాములేంగాదా! వాళ్ళు పట్టెళ్ళుదూస్తే చెవులు
ఝూడించుకుంటూ వచ్చావన్నమాట!

దాసు : కాక తన్నులు తినమంటారా! ఏమండి.

ధర్మయ్య : ఏంరాతింటె నువ్వుజస్తే మట్టికేంరా. నేలేనా.

శ్రీరంగం : అనుకుంటూంటారు రైతునాయకుడు పట్టెళ్ళుదూస్తే
పాలేళ్ళ నాయకుడు......

దాసు : అదేంకాండి. రైతునాయకుడేంది పాలేళ్ళ నాయకుడేంది.
ఎన్లెన్ల పోట్లాడుకోని లేగలకాళ్ళు యిరగదొక్కినియ్యాని
ఆరూఆరూ సమస్యలు మద్దెమాకెందుకొచ్చానండి.

ధర్మయ్య : యిన్నాళ్ళనుంచి నాయింట కుక్కతిన్నట్టుతిని...

దాసు : వూరికె తిన్నేమటండి! గొడ్డులు ముడ్డులు జేమకుంటునే
ఆబోక్కడు మొతుకులు ఏరాడు. (లోనికి వెళుతుండగా)

ధర్మయ్య ; ఆఁ... వూరికే తిన్నేవురా. (పోయితన్నాడు.)

దాసు : (లోనపడినకష్టం) ఏంటండీ తన్నటం!

ధర్మయ్య : (పులిచర్మం మీదవున్న కొరడాతీసికొని) తిన్నేవురా (కొడు
తున్నాడు.) తిన్నా!

దాసు : అమ్మో! బాబో చచ్చానండో శీరంగంగారూ.

చలమయ్య : బాబూ బాబూ శీరంగంగారూ.

శ్రీరంగం : (చక్కపాడి తింటున్నాడు.) ఏం!

చలమయ్య : (అతన్ని కొట్టినట్టు బాధపడుతూ) స్సంపుకు తింటం న్నారండి; రాండి. (ఇంట్లోకెళ్ళబోయాడు.)

శ్రీరంగం : అరేయ్! వదిలావంటె పక్కలుజారతాయ్ వెధవ. నీకెందుకురా?

చలమయ్య : (కోపంగా) యింతన్యాయవండి ఎవరైనా యింతేగా మీారుజేసేది. సంపుతారండి. తు. (బైటకి పడ్తాడు.)

ధర్మయ్య : (దాసుని మెడపట్టి బైటకి గెంటాడు. దాసువచ్చి బొక్కబోర్లా పడ్డాడు.)

శాంత : అన్నా!...... (దెబ్బలన్నీ పరికించింది. కళ్లుమండిపోయింది.) చంపుతారండి చంపుతారా? దిక్కులేనోళ్ళమనా? మీాకు పిల్లాజల్లా లేరు?

ధర్మయ్య : ఏయ్! (కొట్టబోయాడు.)

శాంత : (కళ్ళుమున్నది)

ధర్మయ్య : (తలతిరిగింది. ఆగిపోయాడు. ఆలోచించాడు. జాలిపడి బైట కెళుతున్న దాసు శాంతనిచూచి) ఆగు.

దాసు : రా అమ్మాయ్. రా. (వెళ్ళిపోయాడు.)

శాంత : (ఏడుస్తూ నిలుచుంది.)

ధర్మయ్య : శాంతా! యిలారా. (పదిరూపాయలు నోటు జేబులోనుండితీసి) ఊఁ... యిదిగో, యీామన్నా వండుకుతినండి. వెళ్ళండి.

దాసు : రావే అమ్మాయ్.

శాంత : (పెల్లుబికిన దుఃఖముతో దాసుకేసి చూచి, నోటు అక్కడే పడి పోయింది. కంగారుగా వెళ్ళిపోయింది.)

ధర్మయ్య : (యింట్లోకెళుతూ) చలమాయ్!

శ్రీరంగం : వాడప్పుడే వెళ్ళాడండి.

ధర్మయ్య : పోనియ్ (యింట్లోకెళ్లాడు.)

శ్రీరంగం : (కిందపడివున్న నోటును మెల్లగా తీసుకుని అటుఇటూ చూసి కళ్ళకద్దుకుని జేబులో పెట్టుకున్నాడు.)

ధర్మయ్య : (మీసం సవరించుకుంటూ యింట్లోనుంచి వస్తున్నాడు.)

శ్రీరంగం : చూడండీ యీ నేస్తుమకతలు.

ధర్మయ్య : (పనివాళ్లని పిలవటానికి లోనికెళ్తూ) ఆఁ. ఆఁ...

తెరలో : (కారుహారన్)

శ్రీరంగం : ఆఁ... ఆఁ... నమస్కారమండి.

ధర్మయ్య : (తప్పిమాత్రగా) దయచేయండి.

సర్కిల్ : (మర్యాదలు అందుకుని) ఏమిటండి!

ధర్మయ్య : (నవ్వుతూ) ఏం చెప్పమంటారు!

శ్రీరంగం : వూళ్లోవుండే ఆచారం లేకుండాపోయిందండి.

సర్కిల్ : పోదూ! మాట్లాడితే కూలోళ్ళని పాలేళ్లని కొట్టడం తిట్టడం కాలువదార్లను బలవంతాన పొలాల్లోంచి గండి వేయటం కదిల్తే కొట్లాటలు. మెదిల్తే వ్యాజ్యాలు ఏమిటండీ యిది.

శ్రీరంగం : విన్నారా!

సర్కిల్ : ఏమిటయ్యా వినేది. యిదిగో...... (జేబులోనుంచి మహాజరు తీశాడు.)

ధర్మయ్య : ఏమిటది!

శ్రీరంగం : ఏముందీ! గిట్టనివాళ్లెవరో కాలిముద్దర్లూ వేలి ముద్దర్లూ.

సర్కిల్ : ఏం!... ఊఁ... మీవూళ్లో మూడువందలమంది పంపుకున్న మహాజరు.

ధర్మయ్య : ఎవర్రా అక్కడా!

శ్రీరంగం : ఆఁ... ఆఁ... (లోనికెళ్లాడు)

ధర్మయ్య : యింతభూమిని మేనేజ్ చేస్తున్నవ్వాడు ఏవోకొన్ని గొడవలు వుంటూనే వుంటాయనుకోండి.

సర్కిల్ : ఎందుకుంటాయండి. భూమికి మీరు ధర్మకర్తలనే విషయం మర్చిపోతున్నారు. అసలు ప్రభుత్వం లేనట్టే ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వాన్నింత తేలిగ్గాచూట్టం ప్రమాదకరం.

ధర్మయ్య : (నవ్వుతూ) మీకు తెలిసిందంతా యదార్థమే అనుకుంటున్నారా.

సర్కిల్ : మరి.

ధర్మయ్య : (మళ్లీ నవ్వాడు)

శ్రీరంగం : (ప్రవేశించి రెండుచేతులూ యింట్లోకిచాపి ట్రే అతని చేతులో వుంచుతూనే) దేభిమొగం వేసుకొని నువ్విక్కడకెందుకు అదిలా తే. (తెచ్చి బల్లమీద వుంచుతాడు)

ధర్మయ్య : కాఫీ పుచ్చుకోండి మాట్లాడుదాం.

శ్రీరంగం : పుచ్చుకోండి. పుచ్చుకోండి. (ముగ్గురూ ఫలహారాలు తీసికుంటున్నారు)

(సర్కిల్ అక్కడ టేబుల్ మీద పడియున్న అందంగా ఆకర్షణీయంగావున్న ఫలకాన్ని చూస్తున్నారు)

ధర్మయ్య : ఆస్తిపాస్తులుండటంగూడా ఒకప్రాణ కంటకంగానే వుందండి. లేనివాళ్లవనే మెరుగు. తెచ్చుకున్నాడు తింటారు. లేన్నాడు కడుపులో కాళ్లు ముడుచుకొని హాయిగా పడుంటారు.

శ్రీరంగం : అవును అడిగేవారు లేరు.

సర్కిల్ : (ఫలకాన్ని చూస్తూ) ధర్మయ్యగారూ! దాన్ని మీరే వేశారా!

శ్రీరంగం : అప్పుడండీ పిరి ఎవరు తాతగారు వేశారు.

సర్కిల్ : బావుంది.

ధర్మయ్య : దానికో పెద్ద కథవుందిలెండి. అందుకే దాన్నంత జాగ్రత్తగా వుంచుతున్నాం.

సర్కిల్ : పెద్దల జ్ఞాపకార్థమైనా వుంచాలిగామరి.

ధర్మయ్య : అవును. ఒకనాటిని పందికోసం వారంరోజులు పులి వాగుదగ్గర యేపెమానుమీద కాపుగాశారట తాత గారు.

సర్కిల్ : (వినాలని లేదు) ఊహూం...

ధర్మయ్య : మాబులోవుండగా ఎలుగుబంటువచ్చి వాగులో నీళ్ళు తాగుతూవుండట. అదే పందనుకొని యీటుకు సర్దుకుంటున్నాడు. యింతలో ఆవొడ్డు పొదలోనుంచి పంది యీవొడ్డు పొదలోనుంచి పులి రెండూ ఒకేసారి వచ్చాయ్. ఇంకేముంది... వాటికంటికి అగ్గిమీద గుగ్గిలంగదా. రెండూ ఒకదాన్నొకటిచూస్తూ కూర్చున్నాయ్.

సర్కిల్ : (వినాలని కుతూహలంగా వున్నాడు) అహా!...

ధర్మయ్య : వాటినిచూచి నీళ్లుతాగే ఎలుగుబంటుంది చూశాడూ... గబగబావచ్చి యీాయనవున్న చెట్టే ఎక్కి యీాయనముందే కూర్చుంది.

సర్కిల్ : (బాగావింటున్నాడు) అరెరె...

ధర్మయ్య : వినండి. అప్పుడు తాతగారు తమాయించుకొని చెత్తగూబకు బెత్తెడుతప్పించి కొట్టాడు.

సర్కిల్ : పులిని!

ధర్మయ్య : వండిని. అమాంతం పులిమీద దూకింది.

సర్కిల్ : పండి!

శ్రీరంగం : (వాళ్ళిద్దరూ మాటల్లో వుండగా తను ఆ సేవ్యవహారంలో వున్నాడు.) పందెం కైపుందా.

సర్కిల్ : ఆఁ... నువ్వుండవయ్యా.

ధర్మయ్య : సిలుప్రనాప్రలిని అమాంతం చీల్చేసింది. రెండూ అక్కడే చచ్చేయి. యిక యీాయనముందు కూర్చున్న ఎలుగుబంటుని చూశారు; ఎప్పుడైతే చెవుప్రక్కన తుపాకిదెబ్బ ఫెనేల్‌మని మోగిందో అక్కడనుంచి గభేలున పడమా...... ఉఁ... ఉడాయించింది. (అంతా నవ్వుతున్నారు.)

సర్కిల్ : వండర్, వండర్.

ధర్మయ్య : పోనీ కావాలంటె......

సర్కిల్ : చాలా రోజులుగా అనుకుంటున్నానండి.

ధర్మయ్య : అయితే అమ్మాయిగారి పెండ్లినాటికి పంపిస్తాను లెండి. యింకో డాన్ని వేసి. ఆఁ... పెద్దమ్మాయిగారి పెండ్లి తలపెట్టారటగా. ఏమయ్యా!

శ్రీరంగం : (నక్కిళ్ళు మింగబట్టి) ఆఁ... ఆఁ...

సర్కిల్ : (శ్రీరంగాన్ని చూచాడు.)

శ్రీరంగం : నిముడే చేయాల్సిందని చేతిలో డబ్బులేక యీాడేర్ని బిడ్డని యింట్లో వుంచుకోవల్సి వచ్చింది అని చాలా యిదిగా అన్నారులెండి.

సర్కిల్ : ఆఁ.........

శ్రీరంగం : అమ్మగారు.

ధర్మయ్య : ఆఁ... సంబంధం స్థిరపడినట్లేగా.

సర్కిల్ : కల్లుదగ్గరే కొంచెం "ట్రబుల్‌సం" గావుందండీ. వాళ్లేమో పనిపోయారు అఘాయిత్యం చేస్తున్నారు. మనంవదిలో సరిపెట్టాలని చూస్తున్నాం.

ధర్మయ్య : ఆఁ అయినాసరే కోర్టుకే. కానివ్వండి. ముహూర్తం ఖాయపర్చండి.

శ్రీరంగం : [illegible].

సర్కిల్ : నర్సింహం అని యింకొకాయన ఆయనేటి......

శ్రీరంగం : అంటె అదేం చేస్తుంటాండి.

సర్కిల్ : (వినయంగా) బోర్డుమీదే వుంటుంది చదువుకోండి. ('ధర్మయ్యతో') కాని సెక్రటరీగారబ్బాయ్. బి. ఏ. ఫస్టియ్యర్ క్లాస్ చదువుతున్నాడు...... యిదేమిటండీ (నిరటీ [illegible] కొత్తగా వచ్చాడు ...... ఎవరో...... (శ్రీరంగం ధర్మయ్య ...... చూస్తూంటున్నారు. సర్కిల్ ...... , ... వున్నాయ్.

శ్రీరంగం : చిత్రం......

సర్కిల్ : ఏమిటి చిత్రం?

శ్రీరంగం : ధర్మయ్యగారి జీతగాడ్ని

సర్కిల్ : కొట్టారా?

శ్రీరంగం : కొట్టడమేమిటి.

సర్కిల్ : చంపేశారా?

శ్రీరంగం : మీరు వస్తున్నారని విని పాలేరాల్లో విడిచిపెట్టారు గాని అసలు ప్రాణాలుతీసి ఆకేను.

సర్కిల్ : మీమీద బనాయించాలని వాళ్ళప్లాను. అంతేనా?

శ్రీరంగం : నిజం గ్రహించారు.

సర్కిల్ : ప్రభుత్వానికి చెవులూ చేతులేగాని తలకాయలేదను కుంటున్నారా?

శ్రీరంగం : అంటున్నారండి.

సర్కిల్ : (ఆలోచనలోపడి సిగరెట్ విపరీతంగా పీలుస్తున్నాడు.)

ధర్మయ్య : అన్యాయాలు చేయాలన్నా అబద్ధాలాడాలన్నా గొంతుపిసుక్కు చస్తాం.

శ్రీరంగం : మనం.

ధర్మయ్య : వాళ్ళకేమిటి చెప్పండి.

శ్రీరంగం : వాళ్ళకు! ఆస్తిపాస్తులా అడిగేవనిలేదు. పరువు మర్యాదలు అంతకుముందే లేవు. పరపతి అంటారా సత్తిని కాని పెడితే దమ్మిడీ ఖరీదు జేసేవాడు ఏవాళ్ళకూ లేడు. యిక కొంపలార్పాలన్నా ఖూనీలు చేయాలన్నా వాళ్ళకి లెక్కేమిటి చెప్పండి.

సర్కిల్ : అవుననుకోండి.

ధర్మయ్య : కడిత్తే పంటప్పైక్ష నరికేయటం. పశువుల నోటిదగ్గర మేత కాల్చేయటం.

సర్కిల్ : జరుగుతోందా.

ధర్మయ్య : జరిగి తీరుతుంది.

శ్రీరంగం : యీరోజు గవర్నమెంటువారి ఆర్డరు చేతిలోవుండి. అగకలు కట్టగూడదురా అబ్బాయిలూ అన్నందుకే... వాళ్ళి అలా చావచితకతన్ని సాగనంపారంటె—

సర్కిల్ : ఆసాములేనా!

శ్రీరంగం : ఆఁ... వాళ్ళ పనివ్వాడలా వుందంటారు.

సర్కిల్ : ఏది వాడొక్కడా.

ధర్మయ్య : యిప్పుడే మందేయించి కట్టుగట్టించి ఓ అరమూట పాతబియ్యంవేసి బండిమీద యింటికి పంపించాను.

సర్కిల్ : పదండి.

తెరలో జనం } (పదండి. యింతదుర్మార్గమా ఎంతమందిని కొడతాడు. ఎన్ని ప్రాణాలుతీస్తాడు.)

ధర్మయ్య : ఉఁ... అయినా కాల్చమనండి. వాళ్లు మాటల్తో ఆగేవాళ్లుగాదు.

సర్కిల్ : (హుషారుగా పిస్తోల్ తీశాడు.)

తెరలోజనం : చస్తే చచ్చాం. బ్రతికితే బ్రతికాం. యివ్వాళ చస్తే రేపటికి రెండు. పదండి.

సర్కిల్ : ఆగండి. కాలు కదిపారంటె కాల్చేస్తాను. వెళ్లండి. ఎక్కడవాళ్లక్కడ వెళ్లండి. డిస్పర్స్.

తెరలోజనం : వెళ్లం యిదేదో తేలేవరకు వెళ్లం.

సర్కిల్ : మర్యాదగా చెప్తున్నా. మీలోపెద్దల్ని పంపండి. యింతమంది ఎందుకు వెళ్లండి.

(ప్రసాదు కొండయ్య దాను చలమయ్య వస్తారు.)

ధర్మయ్య : (ప్రసాదునుచూపుతూ) వీడేనండి ప్రసాదు.

శ్రీరంగం : వీళ్లేనండి యీపూటకు యీతిప్పలు తెస్తున్నది.

ప్రసాద్ : మేమా! కౌలుదారీచట్టం వస్తుందనగానే కౌలుదార్లందర్ని పొలాల్లోనుంచి గెంటి దయాదాక్షిణ్యాలు లేకుండా కోర్టుకీడ్చి దిగువకోర్టులో గెలిస్తే అక్కడ్నించి హైకోర్టుకు అప్పీలుచేసి దుర్మార్గంగా స్టే ఆర్డరుతెచ్చి కౌలుదార్లందరి కొంపలు......

సర్కిల్ : ప్రసాద్. నువ్వు ప్రజాసేవకుడివా.

ప్రసాద్ : కాదు.

సర్కిల్ : దేశభక్తుడివా.

ప్రసాద్ : ఆసామిని కొలుదాన్ని.

సర్కిల్ : అయితే అందరివిషయం నీకెందుకు?

ప్రసాద్ : అందరి బ్రతుకులో నాబ్రతుకు వుందిగాబట్టి. ఆస్తి పోతున్న వారిలో నేనూ ఒకడిని. ఎప్పటికవ్వుడు ఏవో ఆక్షన్లపెట్టి సందేశభూమిని పాడుపెడుతూంటె ఈ మూడు సంవత్సరాలనుండి అన్నమో రామచంద్రాని అల్లాడే వారిలో నేనూ ఒకణ్ణి. వీళ్ల పుణ్యమాఅంటూ దిన వస్తులుంటూ.

దాసు : చేసేచాకిరిచేస్తూ తన్నులుతింటూ చస్తూ బతుకుతూ.

శ్రీరంగం : ఒరేయ్ నువ్వెందుకొచ్చావురా దాసు.

దాసు : దొరగారితో మనవి జేసుకుందామని

సర్కిల్ : (ఏమీ అర్థంకాలేదు) ఏమిటి ప్రసాద్.

ప్రసాద్ : వారినే అడగండి.

దాసు : అడిగేదేవుందిబాబూ పెబువులు న్యాయంఇసారించాలి.

ధర్మయ్య : అవన్నీ మేం మాట్లాడాంలేవోయ్.

కొండయ్య : ఏంఏంటి మీరు మాట్లాడింది.

సర్కిల్ : సైలెన్స్.

దాసు : పనిజేసుకు బతక్కుండా అన్యాయింగా వృత్తివున్నానికి యిట్టా సంపుకుతిన్నారె.

సర్కిల్ : నిన్నే నా!

దాసు : నన్నేనండి.

సర్కిల్ : కొట్టారాగదూ.

దాసు : చూశండి.

సర్కిల్ : అక్కన్లేను. (వాస్తున్నాగా. చూసు. నన్ను కొడుతు న్నప్పుడు మీవాళ్లెవరూ లేరా... (ఇంట్లోకి వెళ్లాడు. వీరో అనుమానించి లేచాడు.)

భాను : ఎవరుండారు బాబూ మా అమ్మా అయ్యా చిన్నప్పుడే పోయ్యారు.

సర్కిల్ : వున్నవాళ్ల సంగతి చెప్పుకోయ్. (శ్రీరంగం చూడగా ఇంట్లోకి వెళ్లాడు. లోపలికి కనిపించి వెంటనే లోని వెళ్లాడు.)

శ్రీరంగం : ఎవరువున్నారండి.

చలమయ్య : (కోపంగా) ఎవరూ లేరా. ఎందుకయ్యా నెయ్యా న్నంతిసేమా రాజులు కటికబస్తాలాడతావు. నువ్వు లేవు. కుక్కిలో దేవిదేవరల్లే కూర్చుని. అయ్యోపాపం అంటా నికి నోరు రాకపోయెనే. అష్టంపో బాబూ అంటె పైగా పళ్ళూలుజారకతయ్ అన్నావ్. ఎవరూ లేరంటె పోద్దును కున్నా యిదివ్యాయగాదు! న్యాయం అన్యాయం లేదు!
(చలమయ్య అంటూవుండగానే సర్కిల్ పోయిన వైపు ధర్మయ్య శ్రీరంగంచూచి కొంపమునిగిందని ఒకర్నొకరు చూచుకున్నారు. ధర్మయ్య కంగారుగావచ్చి శ్రీరంగం ప్రక్కన నిలబడ్డాడు. సర్కిల్ లోపలనుండి కొరడా తీసుకువచ్చాడు. అదితెగిపోయి చివర కిటు లేగివుంది.)

సర్కిల్ : (చలమయ్య ఆఖరిమాటలు చెప్తుండగానే ప్రవేశించి.) పైతన్నా ఊఁ......నువ్వెవడివిరా. గెటవుట్. ఆఁ ఏమంటావు.

ధర్మయ్య : చెప్పాగదండి యిందాక. పోనీ ఆ మొత్తం నేను భరిస్తాను.

సర్కిల్ : ఊఁ.............

శ్రీరంగం : సందేహించకండి. వీళ్ళంతా లంచాలుమేసి దొబ్బాక తయారయ్యారు.

కొండయ్య : లంచాలుమేసినా దీపాలార్పినా .....

సర్కిల్ : సైలెన్స్

కొండయ్య : మీకాళ్ళ లేవదు.

సర్కిల్ : షటప్

(యింతసేపు కొండయ్య కంఠం, దాసుడు ఎలాకొట్టినా, తానెంత వాక్ పటిమ చూపించి. చలమయ్య ప్రకాశరావులతో నిలుచున్నాడు. మాటలువిన సేటు లేచి వాని అతనిముఖంలో అనంతా ద్యోతకం అవుతూంది.)

సర్కిల్ : మిస్టర్ ప్రసాద్ యువర్ అండర్ అరెస్టు మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాను. (యీ మాటవినగానే చలమయ్య పారి పోతాడు.

దాసు : అరెస్టా! యింకేనా కాబూ మీకారికొచ్చే న్యాయం.

సర్కిల్ : న్యాయమూ న్యాయాలు విచారించేది. ప్రభుత్వన్యాయ స్థానం.

కొండయ్య : ప్రభుత్వం న్యాయం ఎక్కడుందండీ అది. హు...

ప్రసాద్ : ధర్మయ్యగారి సుపుత్రులో, మరనైతేన.

సర్కిల్ : ప్రసాద్ మీకిష్టమైన నేరస్తులు తెల్సా.

ప్రసాద్ : అవును. యిప్పుడేగాదు ఎప్పట్నుంచో నేరస్తులు గానే వున్నాం. యింకా కొంతకాలం వుంటామనికూడా యిప్పుడే తెల్సుకుంటున్నా.

సర్కిల్ : అయితే నడవండి. ఊఁ (వాకీటాకీ నడిపించి) ఏ 444 వీళ్ల ముగ్గుర్నీ వ్యాను ఎక్కించండి.

తెరలో పోలీసులు : కమాన్ సర్ కమాన్.

తెరలోజనం : వీల్లేదు తీసుకుపోటానికి వీల్లేదు. మా ప్రాణాలు పోయినా తీసుకుపోనియ్యం.

సర్కిల్ : ఎందుకైనా మంచిది. అక్కడదాకా రండి.

తెరలోజనం : తప్పంతా ధర్మయ్యది శ్రీరంగానిదే.

సిక్కిల్ : ఆగండి.

తెరలోజనం : వాళ్ళిద్దర్నీ అరెస్టు చేయాలి.

సిక్కిల్ : ఆగండి.

తెరలోజనం : వాళ్ళిద్దరూ చావాలి.

సిక్కిల్ : ఆగండి. మా పద్ధతి ప్రకారం యిద్దర్నీ అరెస్టు చేశాం. ([illegible] న్యాయస్థానం వారు) యిక న్యాయాన్యాయాలు విచారించేది శిక్షించేది కోర్టు. మీది న్యాయమైతే మీరే గెలుస్తారు. కమాన్ నాక్ కమాన్.

తెరలోజనం : మాదిన్యాయం ఎప్పటికైనా మేమే గెలుస్తాం.

(తెర)

4-వ రంగం

అమరయ్యగారి యిల్లు.

(అంతా [illegible] వుంది. శాంత నీళ్లబిందె బుజాన పెట్టుకొని బావదగ్గర కెళ్లింది. [illegible] దదించి [illegible] కడిగేందుకు వైటకు తీసికెళ్లింది. అమరయ్య చింతా ముఖం పెట్టుకొని ఇంట్లోనుంచి బైటకెళ్లాడు. శాంత బావతో యింట్లోకొచ్చి [illegible] యథాస్థానములో పెట్టి నిల్చుపోతూ)

శాంత : జీవితమంతా - ఇంతేనా
మా జీవితమంతా - ఇంతేనా
నా యనువారు - నాకెవరేరా.
తీరని వగలె.
[illegible] పనీపయా ||జీవి||

చిన్నతనానె - అమ్మానాన్నా
దిక్కుమాలినా - పక్షినిజేసెను.
కన్నులబెంచిన
అన్నయునేడు
వైరాగ్యంలో - కుములుచుండెనా ||జీవి||

వీరమ్మ : ([illegible]. [illegible] గొడ్డిగా [illegible]. [illegible]) అమ్మాయ్! శాంత! శాంత!

శాంత : ఆఁ......

వీరమ్మ : [illegible] అన్నయ్యగూడా వత్తన్నాడు.

శాంత : ఆఁ (ఆశ్చర్యంగా) నిజంగానా?

[illegible] : ఆఁ!

వీరమ్మ : ఓ! పంజరం, పంజరం, ప్రాణం లేకా వాళ్ళు ముక్కుపుడకెల్లా.
(ఇదంతా [illegible] శాంత [illegible] ఆనందంలో వుంది. [illegible] వుంది. [illegible] తిరుగుతూ.)

శాంత : చందమామ రావె జాబిల్లి రావె
బండిమీదరావె బంతిపూలు తేవె.

వీరమ్మ : (తెల్లబోయింది. [illegible])

శాంత : (వీరమ్మ [illegible])

వీరమ్మ : వుండు పిల్లా.

శాంత : కాకీ కాకీ కావ్ కావ్
శకునం చెప్పు చక్కని పిట్టా
మా అన్నొస్తే ముక్కెర యిస్తా
బావొస్తే పంయిస్తా

వీరమ్మ : ఏందా నీ పెళ్ళికేయిస్తా.

శాంత : పో! ఏం దమ్మా...... (ఓం... (బుంగమూతిపెట్టి దూరంగా వెళ్ళి నిలిచింది)

వీరమ్మ : (పకపక నవ్వింది.) మూన్నాళ్ళ పగాలు తరువాత అమ్మో
వచ్చుగాని (మెల్లిగా) కాసిని ఎర్రనీళ్ళు చెయ్యాలి
వుండమ్మా (వెళ్ళింది.)

శాంత : (ఎంతో వుత్సాహంగా వుంది. ఆ వుత్సాహం అంతా పాటగా మారింది.)
అన్నయ్యా మా అక్కయ్యా
వస్తున్నాడూ, వస్తున్నాదూ
పాడుకైలు శేకి
నేడే వచ్చునుగాద అన్నా!

చందమామ కన్నా
చల్లనైన అన్నా
నాన్న కన్న మిన్నా
నన్ను జూచు అన్నా ॥అన్న॥
అన్ని పనులావిన్న
అన్నమనసు వెన్న
దుక్కిఎద్దుకన్నా
కష్టజీవి అన్న ॥అన్న॥

వీరమ్మ : (లోపలనుంచి ఎర్రనీళ్లు కలిపిన చెంబుతో వస్తుంది. శాంతపాట అయిపోయింది.) అయ్యో నామతిమండిపోనూ. (ఏదో మరిచి పోయింది. ముఖంమీద మూసుకొని చెంబు అక్కడపెట్టి లోపల కెళ్ళింది. కుంకుమకు కేంబుకు మాల తువాలు తెస్తుంది.)

ప్రసాద్ : (రాముతో పాటు వాదాత్రుడిగా వస్తూనే) అమ్మా!
(ప్రసాదు, రాము వీధిలోనుండి యింట్లోకి అడుగుపెట్టడం వీరమ్మ లోపలనుంచి రావటం ఒకేసారి జరిగింది. ఆత్మ అమాంతం)

వీరమ్మ : నాయనా. (అంటూనే కొడుకుని చేతిలోకి తీసుకుంది. సంతోషంలో కంటికొంట నీరు గారుతుంది.)

శాంత : (వీరమ్మ నాయనా అనగానే) అన్నా!

రాము : అమ్మాయ్! (చెల్లిని చేతిలోకి తీసుకుని తలనిమురుతు న్నాడు. సంతోషమల్లా శాంతకు క్రమంగా కొద్ది విచారంలోకి దిగుతోంది.)

వీరమ్మ : అయ్యో నామతి మండిపోను. పదండయ్యా! వాకిట్లోకి పదండి.
(ఆ పిచ్చితల్లికి యిప్పటికి గాని ఆ చెంబు జ్ఞాపకము వచ్చిందిగాదు. ఆదుర్దాగా చెంబు అందుకుని ఆ యిద్దర్ని వాకిట్లోకి నడుపుతూంది)

ప్రసాద్ : ఏమిటమ్మా! యిదేమిటి!

వీరమ్మ : అయ్యో వూరు కళ్ళన్ని మీ మీ దేవుండయ్ రా.

(యిద్దర్నీ వాకిట్లోకి నడిపించింది. పైటజారిపడింది. అక్కడ్నుంచి చెట్టుమీదవాలుతున్నవిల్లో ఏమో పైటకొంగు. ప్రసాదు, దాసు యిద్దరూ తోసుకొస్తారు. శాంత కిటికీగా ఒక మూల నిలబడి పోయి ఏదో ఆలోచించుకుంటోంది.)

ప్రసాద్ : ఏమిటి శాంతా! ఏమిటి!

శాంత : ఏమీలేదు.

ప్రసాద్ : వచ్చామని సంతోషపడాలిగాని!

శాంత : సంతోషం. ఏం సంతోషం. ఆ మాయదారి లోకంలో ఎక్కువుండిసి యీలోకం నాశనంగాను. ఈ లోకం వూడ్చిపెట్టుకుపోను.

ప్రసాద్ : వునూకుమంటూ కూర్చుంటే వూడ్చిపెట్టుకు పోతుందా. పనిజేసుకు బ్రతికే లోకంరావాలని, పనివాళ్ళని గౌరవించే లోకం రావాలనీ, పైట నడుంకుచుట్టి, పిడికిలి బిగించి.........

కొండయ్య : మీసందువ్వి (మీసం మెలివేస్తూ యిటుగా వస్తాడు. అంతా విస్తుపోయ్యారు. శాంత నవ్వింది. అంతానవ్వారు.)

ప్రసాద్ : వెనకాడివి వెనకనె పొయ్యావేం కొండయ్యన్నా!

కొండయ్య : ఆఁ...సోమయ్యోడో సోదిజెప్పి.

జ్ఞానయ్య : (వస్తూనే) ఏదో మొదలెట్టాడే గందరగోళం!

ప్రసాద్ : ఏకంగా మీసం మెలెయ్యమంటున్నాడె శాంతని.

జ్ఞానయ్య : శాంతనే. (నవ్వాడు. అంతా మళ్ళీ నవ్వారు.)

శాంత : చూడు అయ్యమొకం.

కొండయ్య : ఆ మొకం బాగుందా! (ప్రసాదుని చూస్తున్నాడు.)

శాంత : చూడన్నా.

దాసు : అహో వూరుకో సీదంతా.

శాంత : పాడుగోల మళ్ళావచ్చింది. (యింట్లోకెళ్ళింది)

జ్ఞానయ్య : జైల్లో మీకెట్లాగడిచిందోగాని యీ పదిహేను రోజులనుంచి వూళ్ళో సందడే లేదురా కొండలూ!

ప్రసాద్ : జైలంతా చుట్టాలయ్యారే యీపదిహేనురోజుల్లోనే కొండయన్నకి.

రాము : అన్నే మొగానితాతా. ఎవ్వరికుండా లేకపోయినా కొండయ్యదగ్గరుండేయో కట్టలకట్టలు పుగాకుబీడీలు.

జ్ఞానయ్య : ఎంతమందుండారేం జైల్లో!

కొండయ్య : ఎంతమందిలేకేమయ్యారే. జేబుదొంగలూ సారాగాళ్లు, పోలీసోళ్లు నిలపొడుగూ వచ్చేంతమందుంటేను. పొద్దుస్తమానూ తై పదిమందిని.

జ్ఞానయ్య : ఎందుకో?

కొండయ్య : సారా గాయలేదని. (కొంటెగా అన్నాడు.)

రాము : అయ్యో తెలివేదిరా! గాయలేదనా?

ప్రసాద్ : వాళ్ళు దేవుళ్ళంతే. [illegible]మంది.

జ్ఞానయ్య : వాళ్ళెవరో!

ప్రసాద్ : ఆఁ వాళ్ళకి మనగోలకిమత్తైనే వుండలె.

కొండయ్య : వాళ్ళకీనాందాకీ గోల మనకీగోల.

రాము : అంతేనా. గోదావరిజిల్లా కూలిక్లేషూ!

కొండయ్య : ఆఁ రేటుదగ్గర కూలీలంతా సమ్మెగట్టారంటనే. ఆ మొయిన పోలీసులుబోయి; కూలెంతిచ్చినా సాలూ సాలూ అని దండాలుపెట్టిందాక తన్నారంటనే. వాళ్లో గొల్లండి తాతా. అబ్బ నాయాల్లుది దెబ్బల్లేని తావులే మరో.

జ్ఞానయ్య : త్చు. త్చు. త్చు. పాపం.

దాసు: అన్ని దెబ్బలు తింటున్నప్పటికీ... హుఁ... ఏంటోబాబూ
యింకా ఆ రైతుల్లో యిక్యతెక్కైందో పౌలం ఏమైందో
అనే గుంజాటన కనపడిందిగాని. ఆఁ......

కొండయ్య: నిజమే. రైతుల్లో కొన్నాళ్ళుండి దేశభక్తిగా తెలుసు
గాని మళ్ళీ కష్టిగానే వుండాను బాసయ్యా.

ప్రసాద్: కష్టెంతే. వాళ్ళకష్టపడతేవుంటే మనం ఏనాడో
బాగుపడేవాళ్ళం.

జ్ఞానయ్య: ఆఁ...!

ప్రసాద్: వాళ్ళు ఒక్కొక్కమాటన్నారు తాతా. నిజంగా ఆ
మాట నా జీవితంలో మర్చిపోలేను. నేనేగాదు. ఎవరూ
మర్చిపోలేరు.

జ్ఞానయ్య: ఆఁ!!

ప్రసాద్: ఏవుందండి మాకుపోను. పోతే యీ దరిద్రమేగా
యిట్లాగేజా బిచ్చేకంటె బతకటంకోసం పోట్లాడతాం.
అంతగా చావాలేసివస్తే అంతా యేకంగా ఒకేసారి
చస్తాం. ఏం మొండిస్తే మాబిక్షలన్నా సుఖపడతారేమో

దాసు: ఆ మాటలు అప్పుచెప్పుతుంటె తాతా నానాముఖంగా
రోమరోమం నిక్కబొడిచిందనుకో.

జ్ఞానయ్య: హుఁ నిజంగా నే మనకేముందిబాబూ పోను. పోతే
యీ కష్టాలేగా.

అమరయ్య: (సకిలించుకుంటూ వీధిలోనుండి లోనికొస్తున్నాడు. అంతా
కేరిపోరబాచి. యింట్లోకొస్తూ.) ఎంతసేపైందిరా వచ్చి
దాసూ? (సమాధానం వినకుండానే లోపలికెళుతున్నాడు.)

దాసు: యిప్పుడే నే.

చలమయ్య : (వస్తూనే) ఏంబాబూ (అమరయ్య తన్నే అనుకొని తిరిగి చూచాడు. ఆగాడు) యిడిసిపెట్టే నట్టేగా యిప్పట్లో యిడిసిపెట్టరని వూరంతా గుబ్బెట్టాడి పోతందిలె.

అమరయ్య : వూరికె మాటల్తో వదిలా(రా చలమా. సేతులు గావు కాళ్ళనుకోమని కాళ్ళావేళ్ళావడి కాసినిచ్చే బత్రి నమ్మి ఆ శ్రీరంగం దోసిట్లోకొత్తే

ప్రసాద్ : అయింది! (వీరమ్మ చెంబుతో యిప్పటికి వచ్చింది. లోనికి పోతూ సంభాషణవిని ఆగింది.)

అమరయ్య : అప్పుడే ఏంఅయింది. యింతూరివీకాద ఏలుబెట్టి మాపిచ్చినోడు లేదు యింతవరకి. ఏంలాభం ఎవురు సెప్తే యినేట్టుంక్. ఎవరిట్టం వారిదిగావుంది, కొంపలో!

వీరమ్మ : నువ్వ అన్నానికి రారాదంటయ్యా (అమరయ్య చూశాడు) నిన్నే నయ్యో

అమరయ్య : వస్తన్నాన్లే (కొంచెం విసుగ్గాఅని, కదిలి, లోనికెళుతూఆగి) వాళ్ళుకూడా రమ్మను ఎప్పుడు తిన్నారో ఏమో ఆపాడుకూడు.

వీరమ్మ : వాళ్ళకొత్త అలస్యంవుందిలె. (తనూ వెళ్ళింది.)

ప్రసాద్ : చెప్పకుండా చెయ్యకుండా నోటురాసి తగలేశాడు. వద్దని మొత్తుకున్నా వినకుండా సరుకంతోలి అట్టామొద నష్టం చేశాడు. గేదెనమ్మాడంట. గేదని. వాళ్ళ మాటలునమ్మి కొంపంతా కొల్లబుచ్చుతున్నాడు. (తలకొట్టి గొణుక్కున్నాడు.)

చలమయ్య : అదేంటో అదిమాటలే ఏమిటాబూ.

ప్రసాద్ : పోరేంది. కొమ్ములుతిరిగిన మొగాళ్ళయినా వాళ్ళిద్దరి మత్తుపట్లారంటె సింగరాల దిరగాల్సిందె.

కొండయ్య: ఎంతమంది సింగరాల్ దొరగండె ఆక్రొంతకారాం పొలం ఆరలచ్చరకెల. అంతపెద్దమేడ అమిరాయంటా యిహ వాళ్ళకి. పదలసామ్ము పంచదారతో సమానంలే.

చలమయ్య: ఎట్టయినా ఆళ్ళతెలివె వేరులె కొండలూ.

కొండయ్య: ఏంది. ఆరి తెలివి నీ తెలివి. ఆ పొలంవొదిలిపెట్టి నామాదిరి కొక్కులమీద బతకమను. తేలిద్ది.

ప్రసాద్: కొక్కులమీద బ్రతకాల్సిన ఖర్మ వాళ్ళకేమొచ్చింది. అన్నీ అమ్మిపెట్టే ఆసాములు, కూలీలు వున్నంత కాలం, యీ న్యాయసూత్రాలున్నంతకాలం అన్ని సుఖాలు వారివె. వారి ఆశకు అంతమే వుండదు.

జ్ఞానయ్య: అవును బాబూ. ఆశకంతంటుంటె జ్ఞాపకమొచ్చింది. వెనకటికో మారాజు.........

కొండయ్య: ఆఁ ఆఁ ఆఁ... చెప్పవే కాత్రిం... (అందరూ ఆఁఆఁ(అ))

అమరయ్య: (కారచెప్పి దానికిస్తూ) ఒరే అబ్బాయ్ దాసూ ఇది కాస్త చీలుపమ్మా! కాళ్ళకట్టకాడ బొత్తిగాపోయింది.

ప్రసాద్: కాంతా కాసినిమంచినీళ్ళిచ్చిపో. (కాంత గ్లాసు తెస్తుంది)

దాసు: చెప్పాకాకా. మంచికాత్రం చెప్పు.

కాంత: (పక్కనున్న కుండలో నీళ్ళుముంచి ప్రసాద్‌కిస్తుంది.)

ప్రసాద్: (మంచినీళ్ళు తాగి గ్లాసు కాంతకిచ్చాడు. కాంత గ్లాసు అందుకొని ఒక ప్రక్కగా కూర్చుంది.)

కొండయ్య: నిజమేనె నీ కాత్రిం యిని కానాళ్ళయింది.

వీరమ్మ: (చాటలో బియ్యంపోసుకొనివచ్చి కాంతతో) కాస్త రాళ్ళేరమ్మా నాక్కనపడిసావ్వ.

చలమయ్య: కాసియ్యావె సిన్నయ్యా.

జ్ఞానయ్య : ఊఁకొట్టండి మరి.
ప్రసాద్ : ఊఁ కానియ్.
కాంత : (రాళ్ళేరుతూ వడ్లగింజలు చేట్లో వేసుకుంటూంది.)
చలమయ్య : (నిదానంగా వినబోతూ అక్కడున్న గుడ్డలు మడుసుకుం టున్నాడు.)
జ్ఞానయ్య : అనంగనంగా వృజనీమాంకాళికనే పట్టణాన్ని ఓ మా రాజు పాలిత్తన్నాడంట ఆయనఒకానొకనాడు మంత్రిని పిలిసి మంత్రీ మంత్రీ ఆకాశానికి అంతంయెక్కడా అన్నా డంట. ఆ సేలకి మంత్రి పుక్కిరిబిక్కిరి అయిపవాడై సమాధానం చెప్పలేక నాలిసంత ద్రవ్యాన్ని గట్టుకొని కాల్లో అశ్వాన్ని దీసుకొని కాకులుదూరని కారడివి చీమలుదూరని చిట్టడివి గండాభేరుండాలు ఎలుగులు పులుగులు మద్దులు మారేళ్లు జెల్ల పిల్లలు గొయ్యపీతలు దాటి ఏడేడుపద్నాల్గు సముద్రాలు దాటికినా సమా ధానం దొరకలేదంట.

కొండయ్య : యిప్పటికి వాకినవిన్నంకి !
జ్ఞానయ్య : ఆమట్న పట్నానికి వచ్చాడంట.
కొండయ్య : తిరిగి తిరిగి యిసుక పుట్టిందిగామాలు రాక పత్తాడా.

జ్ఞానయ్య : వచ్చి ఆపట దండోరా వేయించాడంట. ఏమని మారాజుగారి బేట్లో ఎవరు ఎన్నిఅంగుల గరికమేత్తే అన్నికరాలు మారాజుగారు బవుమతి యిత్తారహో అని దండోరా వేంచాడంట. వేయించాలకె అప్పాళ్లోనే తయారయ్యారంట. ఎవరూ యిద్దరు ఆకగొండోల్లు.
(ప్రసాదు నవ్వుతూ కాంతని చూచాడు.)

కొండయ్య : ఏవుళ్లో తెల్దే.

దాసు : మద్దె నీదేందె.

జ్ఞానయ్య : నేనెక్కువ తెచ్చుకోవాలంటె నేనెక్కువ తెచ్చుకోవాలని పోటీలమీద బీటి కొచ్చారంట.

చలమయ్య : సిన్నయ్యా, తెచ్చుకునేదేందె.

జ్ఞానయ్య : బవుమతి.

చలమయ్య : గరికమేశా!

ప్రసాద్ : డబ్బుకో ఏపనైనా సాదిస్తాం. అనుకునే వాళ్లు ఆడబ్బుకోసం ఏ గడ్డైనా గరుస్తారు. ఏం కొండయ్యన్నా.

కొండయ్య : అవున్నే

దాసు : యిచ్చేవాళ్లుంటె కొండమామ పూసుకుంటాడా!

కొండయ్య : ఏవిఁరయ్యా... హుఁ... (నిట్టూర్చి) బంగారపగల గుద్ది పావలా డబ్బులు కళ్ళజూస్తానయ్యా.

వీరమ్మ : (యింట్లోకి లైటు వస్తాపోగూవుంటుంది. యింటిలోంచి వొస్తా...) ఒకేయ్, శాంత, మట్టితింటున్నా.

కొండయ్య : తిందువులె అమ్మా తిందువులె. నిమ్మకాయలూ, చింతపండూ పాలకాలకెలు......

శాంత : కొండమామో, నా సంగతేరగవ్.

దాసు : కుండెడు కూడుంచుకుని మట్టితింటా ఏందమ్మాయ్.

శాంత : ఎవ్వరుదిన్నారయ్యా. ఆ (అని నాలిక ఎట్ల పెట్టి నోరు మూసుకుంటుంది)

వీరమ్మ : (కొండయ్య దగ్గరికి వచ్చి, చిరునవ్వుతో) ఆ నేమాట అవమానం తెలవకుండా కొండవా.

ప్రసాద్ : ఎవర్నీ ఒకర్ని ఏదో కటి అంటూవుంటారా కొండ యన్నా.

జ్ఞానయ్య : అబ్బే ఎవరిసేత్తో ఒకరిసేత సివాట్లుతింటూంటేగాని
వాడికి సమ్మంగవుండదు.

చలమయ్య : తిట్టేనోరు తిరిగేకాలు వూరుకోదుగాని నువ్వు
కానియ్యి సిన్నయ్యా పోవాల.

కాంత : చెప్పాకాకా.

జ్ఞానయ్య : చెప్తానమ్మా. ఆఁ... ఆమట్టు నేంజరిగిందంటే...
ఊఁ... ఊఁ... ఇప్పుడెక్కడికొచ్చాం? (అంతానవ్వారు)

కాంత : అల్లిద్దరూ పోటీలమీద బీటేకొచ్చారు.

జ్ఞానయ్య : ఆఁ... ఆఁ... వచ్చీ అట్టాదినిఅట్టాదిని నాలుగంళ్ల
పొద్దువాకా దిన్నారంట.

కొండయ్య : అబ్బా!

దాసు : ఏహే నువ్వాడు.

జ్ఞానయ్య : తినాలకే సవిరికితిరక్క. (ప్రసాదు కాంత నవ్వారు)

చలమయ్య : ఆఁ.! (నోరుతెరిచాడు)

కొండయ్య : కామును?.

వీరమ్మ : చ్చు. చ్చు.

దాసు : తిరక్క ?

జ్ఞానయ్య : సవిరికి తిరక్క పొట్టలు తేరికుండలల్లే వుబ్బుకరాను,
చావను.

చలమయ్య : చచ్చారూ!

కొండయ్య : సావలా పాకాలిడికాను... యిందుగ్గాదంటయ్యా
మెదమాంసాలు తినేవోళ్లకి పొందురు తక్కువనేది.
అయితే కలమయ్య వుండంతసేవూవుండి. మాంచి
కొబవగాడి ముండమోపిపెళ్ళ వశినవే. (అందరూనవ్వారు)

చలమయ్య : (తల గోకుతుంటూ) అదిగాదు లె.

కొండయ్య : యింకేంచెయ్యాను! ఇక పోదాం! (లేచి పోతున్నారు)

చలమయ్య : (వెళ్ళిన మనుషులొచ్చి చెప్పేదాకా

వీరమ్మ : అన్నానికి లేవండయ్యా!

ప్రసాద్ : లే దాసూ... రారా...

జ్ఞానయ్య : వెళ్ళొస్తా బాబూ.

వీరమ్మ : నువ్వుకూడారావాలె సిన్నయ్యా.

ప్రసాద్ : భోంచేస్తాంరా... కొంచెమున్నా.

(భోజనం ముగించుకొని మధ్యాహ్నం అందరూ తిరిగొచ్చారు. ప్రసాదుకూడా ఎందుకో కదిలొచ్చాడు. యింతలో దాసు వాళ్ళతో ఏదో చెప్పాడు. యింతలో ప్రసాదు వచ్చి.)

ప్రసాద్ : ఊఁ... రండి.

జ్ఞానయ్య : బాబూ వాళ్ళెవ్వరొప్పుకోవటంలేదు.

ప్రసాద్ : ఎవరికి?

జ్ఞానయ్య : అదే! శాంతిని అడిగేసయ్యాకే.....

ప్రసాద్ : వాళ్ళతో (ఆలోచిస్తున్నాడు.)

జ్ఞానయ్య : ఎదిరిసబిస్తవి అట్టాపుంచటం......

ప్రసాద్ : మంచిదిగానుకో.

జ్ఞానయ్య : దాని దరిద్రమేమో. ఎప్పుడు కంప్లెయింటు యిచ్చిన్ని కేసు పుచేసుకునే బాబు. నిజంగా అన్నదైలుకుపోయి ఆదరించే దిక్కులేక అల్లాడిపోయింది సమయానికి మీయమ్మ దగ్గరికి తియ్యబట్టి సరిపోయె. లేకపోతే దాని బతుకు ఏంగాను బాబు.

ప్రసాద్ : ఏదిచెయ్యటానికి ఎటూ తేలిచావకపోయెగా యీ పోలింగోల.

దాసు : యీ వాయిదాతో అటోయిటో తేలుద్దనగా పిడరూ.

ప్రసాద్ : అన్నాడనుకో.

జ్ఞానయ్యా : ఏమీ లేదుగాని బాబూ. దాన్నొక యింటిదాన్ని జేసి దానింటికిదాన్ని బంపితె దానిబతుకు అది బతుకుద్ది.

ప్రసాద్ : యిప్పుడుంది దానిల్లుగా కపోయిందంటగాని, రండి తరువాత మాట్లాడుకుందాం.

జ్ఞానయ్యా : అరేయ్. దాసు

దాసు : ఆఁ వందే.

జ్ఞానయ్యా : పంతులు బాపయ్యా పెళ్లైతగాడు మానుకున్నాడంటరా.

దాసు : నేనుంటానే

జ్ఞానయ్యా : సరే. అన్నంతినిపోయ్ మాట్లాడుకో. (అందరూ కదిలారు.)

—(తెర)—

5వ రంగం

ధర్మయ్యగారి యిల్లు.

(అంతా [illegible] ధర్మయ్య గారు [illegible] ఉన్నారు)

శ్రీరంగం : (ప్రవేశించి) నమస్కారమండీ.

ధర్మయ్య : అప్పుడే వచ్చావేం?

శ్రీరంగం : యిప్పటికి తెలివివచ్చిందండీ

ధర్మయ్య : పాపము. ఇప్పటికేగాదు. ఎప్పటికీ తెలివిరావదు.

శ్రీరంగం : ఊఁ... యిందుకే చెప్పేవాడికి చేసేవాడు లోకువ న్నారు.

ధర్మయ్య : ఎందుకయ్యా! వారం రోజుల్నాడు పండబెట్టుకెళ్లి నందుకా ఒక్కణ్ణే పంపినందుకా. అన్నారంట. అన్నారు. పైకం [illegible] మాకేం [illegible] పరిమాణమాలోచిస్తా.

శ్రీరంగం : మావల్ల నేనేం చేస్తున్నానంటారు.

ధర్మయ్య : ఏమీ చెయ్యటంలేదులె ఎందుకు.

శ్రీరంగం : నష్టం చావమన్నారా చెప్పండి.

ధర్మయ్య : నీ ఖర్మంగాలింది. యీ ప్రాణంగాకపోతె యింకో ప్రాణం. అది గాదనుకుంటె కోట్టపక్క చెట్టు నీడైనా చాలనుకుంటావు.

శ్రీరంగం : మీరట్లా అంటారుగాని.

ధర్మయ్య : అనేదేముంది. ప్రాణంమీద ప్రాణంపడినా కరణం మీద కాసుపడదని...

శ్రీరంగం : ఊఁ...

ధర్మయ్య : నీ ఎద్దులుబండ్లు కదలందేముంది. నాకోసం మీరె

వరూ పేశ్రమా తీసుకోనక్కరలేదులె. నా విషయం నేను చూసుకుంటాను. చేసుకుంటాను.

శ్రీరంగం : జైలు ఎలావుందో ఏం జరుగుతుందో మీకు తెల్సుకోకుండా.

ధర్మయ్య : తెల్సు. వాళ్ళన్నీ తెల్సు. నేనంత కళ్ళుమూసుక్కూర్చోటంలా ఏమూఢిని.

శ్రీరంగం : ధర్మయ్యగారూ! మీరు వ్రాయివేటుబోయి వూళ్లో పడపడిబోయి పోలీసోటుగూడా వ్రాయించుకునే దిక్కులేక...

ధర్మయ్య : లేదనుకోటం ఎందుకు! అన్నీబోయినా నన్ను బట్టావుగా.

శ్రీరంగం : ధర్మయ్యగారు నేను మిమ్మల్ని బట్టానా!

ధర్మయ్య : ఆడరాలా.

శ్రీరంగం : ఆగోడు తాడన్నగొడ్డి కోస్తేకొక్కంది మీకు.

ధర్మయ్య : [illegible]

శ్రీరంగం : [illegible]

ధర్మయ్య : [illegible]

శ్రీరంగం : [illegible]... వేసుకొని ప్రాకులాడినా [illegible] అనవలసినమాట అన్నేఅన్నామగా ధర్మయ్యగారూ [illegible]. నిజా నిజాలు ఎప్పటికైనా తెలియకపోతాయా అప్పుడైనా అనకపోతారా.

ధర్మయ్య : అప్పుడైనా ఇప్పుడైనా ఎప్పుడైనా ఎవర్నేం అనవలసిన పన్నాకేం లేదులె.

శ్రీరంగం : మీరా ముదనష్టపు వ్యాద్యంలో తలదూర్చిం దగ్గర నుంచి పోలీసులేండి తిప్పలనక కంటిమీద కునుకెట్లాటిదో

పోక ఎన్ని బాధలు పడుతున్నానో ఎంతమంది కాళ్లా గడ్డాలు గడుస్తున్నానో.

ధర్మయ్య : ఎందుకూ అన్ని బాధలూ పడి మీరు సాధించిన ఘన కార్యమేదో ఒక్కటి వేలుమడిచి చూపండి! ఒక్కటి!

శ్రీరంగం : కాలం కల్సిరావట్లేదు. మనం ఏంచేస్తాం చెప్పండి. యీ మహామారోగాలనుంచి కాలికిబలపం కట్టుకొని ఎన్నివూళ్లు తిరిగానో....

ధర్మయ్య : ఏంలాభం. నలుగురు మనుషులు పోకలా. వూళ్ళల్లో మనుషులే లేకుండా పోయారు.

శ్రీరంగం : ఏంచెప్పమంటారు. చుట్టుప్రక్కల వూళ్లు విపరీతంగా భయపడి పోతున్నాయి.

ధర్మయ్య : అవున్లేవయ్యా ఎవరున్నావింటె నవ్విపోతారు. భయపడుతున్నారట. భయం.

శ్రీరంగం: అవునండి. మనూర్రావాలన్నా మనింట్లోవుండాలన్నా ప్రతివిధవా పారిపోతున్నారు. వూళ్లోవాళ్లకొడతారని, చంపుతారని...... .....

ధర్మయ్య : వాళ్లు అంటుంటారు. నీ తెలివితేటలు ఏమైనట్లూ!

శ్రీరంగం : చెప్పానూ. అలాంటి పిచ్చివేషాలేమీ జరగవురా అబ్బాయిలూ అని.

ధర్మయ్య : ఎన్నో అన్ని చెప్పావు.

శ్రీరంగం : కనుకోండి.

ధర్మయ్య : ఎందుకూ............ఇంతకీ మళ్ళా దారిక వట్టేగా.

శ్రీరంగం : ఒకవిధాన దారికాడా! యుగంధర ప్లానువేసి భగీ

రథ ప్రయత్నంజేస్తే చివరకి వాళ్కాడు చిక్కాడు. వంటకి.........

ధర్మయ్య : వంటకా?......అదైనా?

శ్రీరంగం : ఆఁ... చెయ్యిదిరగా చేసేవాడేనటలెండి. మనిషి కూడా చాలామెత్తనివాడని.

ధర్మయ్య : ముందు మెత్తగానె వుంటారులె. నిన్నటిదాకా చెలమాయ వచ్చినకుక్కల్లే వడుండలా. నేడుగా నెత్తి కొక్కెమ్మొచ్చింది. మరి వాణ్నెప్పుడు రమ్మన్నా.

శ్రీరంగం : చెప్పాలెండి.

ధర్మయ్య : ఎప్పుడని?

శ్రీరంగం : రేపు... రేప్పొద్దు పొడిచేసరికి వంపించమన్నా.

ధర్మయ్య : ఎవరికో.

శ్రీరంగం : వున్నాడులెండి. శ్రీరాంపురంలో మావేలు విడిచిన మేనత్తకు.

ధర్మయ్య : వుంటే.

శ్రీరంగం : వాడికెలా అని మాట్లాడా!

ధర్మయ్య : పంపించమన్నావా. నువ్వుమాత్రం మాట్లాడలా

శ్రీరంగం : అక్కర్లేదనుకుంటా. అవ్వారు కదిలేశం వాడిదె. మంచి మాటకారికూడా లెండి.

ధర్మయ్య : చచ్చాడుగా నోర్ముయ్యవయ్యా!

శ్రీరంగం : అదిగాదండి.

ధర్మయ్య : ఏదిగాదండి... ఏదిగాదు. నీవల్ల ఏదిగాదు. ఎంత డబ్బు ఎంతడబ్బు వుళ్లో వెధవలుఅట్లా సివిట్టానా. నన్నన్నిండాలా నాశనం జేస్తున్నారు. మీరంతా నన్ను

సాగనంపాలని చూస్తున్నారు. నాచావు కోరతన్నారు.
నేనుండటం ఏ వక్కడికీ యిష్టంలేదు.

శ్రీరంగం : (మెల్లగా ఆలోచనలోకి జారుకుంటున్నాడు,

ధర్మయ్య : కానివ్వండి. కానివ్వండి. ఆలోచేపస్తే... ఊఁ...
అక్కడికి...... విజయవాడ వెళ్ళాలి.

శ్రీరంగం : ఎప్పుడూ!

ధర్మయ్య : ఇప్పుడే.

శ్రీరంగం : పని?

ధర్మయ్య : పనుండబట్టేపోవాలంటుంది. స్టే ఆర్డరునురద్దుచేస్తా.

శ్రీరంగం : ఆఁ రద్దుచేస్తా......

ధర్మయ్య : సాగుచేసుకుంటున్న వాళ్ళకిచ్చిన పర్మిషన్ ఇచ్చిందికోర్టు.

శ్రీరంగం : ఆఁ క్రిందికోర్టు తీర్పునే ఖాయంచేశిందన్నమాట.

ధర్మయ్య : ఎందుకు చెయ్యదు. న్యాయశాస్త్రాలు తెలియని
వాళ్ళంతా న్యాయాధిపతులౌతూంటే.

శ్రీరంగం : హుఁ......

ధర్మయ్య : అధికోత్పత్తికి ఆటంకమట ఆటంకం.

అమీనా : (వస్తూనే) నమస్తే సాబ్!

ధర్మయ్య : ఆఁ... ఆఁ......

శ్రీరంగం : ఓ! అమీనాగారా... రండి. రండి.

అమీనా : వేలం నోటీసు తెచ్చా సాబ్.

ధర్మయ్య : ఆఁ

అమీనా : వేలం నోటీసులు.

ధర్మయ్య : ఏవీ!

శ్రీరంగం : ఆఁ ఆఁ అవెలెండి.

అమీనా : తొందరగా అచాటింపువివయుంజా స్తే సేవాల్తానండి

శ్రీరంగం : భోంచెయ్యకుండానే.

అమీనా : ఆఁ యిప్పుడిక భోజనం కుదిరేట్టులేదులెండి.

శ్రీరంగం : అమ్మా, అకాలం అయిపోతేనూ. అన్నందినకుండా మిమ్మల్ని ప్రాణంవుండగా బోనిస్తానా?

అమీనా : కాదులెండి. యింకా మాటామాట్లున్నాయ్.

శ్రీరంగం : సరే మీాయిష్టం వదండి. మాట్లాడుదాం. (వెళ్లు తున్నాడు;

ధర్మయ్య : యిదిగో శ్రీరంగం.

శ్రీరంగం : ఆఁ ఆఁ.............

ధర్మయ్య : మాట. (శ్రీరంగం వచ్చాడు.) కరణం ఏమన్నా పేచీ పెడతాడేమో!

శ్రీరంగం : ఆయనేం పెడతాడు పేచీ యీా విషయంలో ఆయనా గొంతువరకున్నాడు.

ధర్మయ్య : అంటే!

శ్రీరంగం : ఏప్పుడంటి దమాబంది మామాళ్ళమీాద, జాయింటు పట్టాలమీాద పోరంబోకు పెస్తుమీాద

ధర్మయ్య : ఆఁ ఆఁ ఆఁ

శ్రీరంగం : పది పన్నెండు వొందలు గిటుతుండేవండి.

ధర్మయ్య : ఆఁ.............

శ్రీరంగం : ఆఁ మరి వచ్చే పొయ్యేవారందరికీ కోళ్ళని కొక్కరాళ్ళని విందులని వీరంగాలని ఎట్లా వెళ్లదీస్తున్నాడంటారు.

ధర్మయ్య : ఊహూఁ...సరె జాగ్రత్తగా సరిచేసుకురా.

శ్రీరంగం : ఊఁ...ఊఁ (వాకిలిదాకా వెళ్లాడు.)

ధర్మయ్య : చూడూ, మరీయున విషయం.

శ్రీరంగం : ఆఁ ఆఁ...... (వెళ్ళాడు.)

ధర్మయ్య : (అటుచూస్తూ) శ్రీరంగాళ్ళని మాట్లాడుకొచ్చివస్తే సరే సరే. (అంటూవాళ్ళకేసి వస్తున్నాడు. సైకిళ్ళాపి వాళ్ళు నిలబడి) ధర్మయ్య అటుచూశాడు.) నమస్తే! నమస్తే

సర్కిల్ : నమస్తే!

ధర్మయ్య : దయచేయండి. దయచేయండి.

సర్కిల్ : దయచేసేట్టేవుంది. యీ వూరు మా ప్రాణాలు తోడేట్టువుంది.

ధర్మయ్య : అందుకేగదండి అన్నికబుర్లంపాను.

సర్కిల్ : మీకేం మీరెన్ని కబుర్లైనా అంపుతారు.

ధర్మయ్య : అంతేకే, అనవసర ప్రచారాన్ని అరికట్టక చేతులు ముడుచు కూర్చుంటామండండి.

సర్కిల్ : మీరెందుకూర్చుంటారు.

ధర్మయ్య : ఎలాకూర్చోవండి. ఎవరికైనా...

సర్కిల్ : మీరుకూర్చోరు. మమ్మల్నికూర్చోనీరు కూర్చోనివ్వరు. అస్తమానం చస్తున్నాం మీ పిటీషన్లతో మహజర్లతో.

ధర్మయ్య : మహజర్లేనా! వాళ్ళమాటలు, మీరు లంచాలకి తలవంచారని

సర్కిల్ : వాగేస్తున్నారు.

ధర్మయ్య : వూరంతా మతమార్పిస్తున్నారు. కాదంటే; కయ్యానికాలుదువ్వుతున్నారు. అన్నిస్తాన్లా వేస్తిమి, అంత హడావుడిచేస్తిమి. చివరికి ఏనుగుసామెత చేస్తిమి.

సర్కిల్ : చేశాం. అనవసరంగా వాళ్ళని అరెస్టుచేశాం, తిరి పోని రిమ్మాండకి జట్టుకున్నాం.

ధర్మయ్య : ఏం మాటలండి.

సర్జీల్ : నావా! మీావాయింటు ఏది? ఏకోర్టులో నిలిచిందో మీారు చెప్పండి?

ధర్మయ్య : దానంతటది ఎలానిలుస్తుందండి.

సర్జీల్ : నోట్లోనాలికలేని పొట్టకూటి వెధవల్ని పోగుజేస్తిరి వాళ్ళతో నానాయాతనాపడితిమి. తీరా బోనెక్కేస్తే త్రె. త్రై. తె. మ్మె. మ్మె. మ్మె.

ధర్మయ్య : ఏమైనా పోయారని పోయినమాటకాదుగాని దేని కైనా ఆ యింగ్లీషువాళ్ళని చెప్పుకోవాలండి. వాళ్ళ మతలబేవేరు.

సర్జీల్ : వాళ్ళమతలబును. వాళ్ళన్యాయ సూత్రాలను కాద న్న దేమున్నదండి!

ధర్మయ్య : కాదన్నారా కావాలన్నారా అనేదికాదండి. కావ ల్సింది కార్యసాధన. ఏదోవిధంగా యీా జనాన్ని అదు పులో పెట్టండి కాలుకదపటానికి వీలుండదంటాను.

సర్జీల్ : వీలుండదనుకుంటు కానివ్వండి. పాపం అనివాడిలేస్తే

ధర్మయ్య : పాపం అనుకోబట్టే పిచ్చెక్కిపోతున్నారు.

సర్జీల్ : అందుకే కానివ్వమంటున్నాగా; పై ఆఫీసరుగూడా మంచివాడొచ్చాడు.

ధర్మయ్య : ఆఁ!

సర్జీల్ : ఆఁ. అయినాచేసేది కాస్తగట్టి ప్రయత్నంగాన చెయ్యాలి.

ధర్మయ్య : గట్టిప్రయత్నమే చేద్దాం. కాకపోతె వెయ్యనుకున్న చోట యింకోవెయ్యి. లేవండి. యీాలోకే ఆర్డరు

వేయించుకోద్దాం. ఏమైనాసరె వాళ్ళ ఆర్డరు రద్దు చేయించాలి.

సర్కిల్ : ఆగండి. పెద్దఆఫీసర్లతో కూడిన వ్యవహారం. మన ఆదుర్దాకొద్దీ పనులు జరుగుతాయా?

ధర్మయ్య : ఏం? పర్మిషన్ పుట్టించలేమంటారా?

సర్కిల్ : ఏదో కారణం చూపెట్టాలిగా.

ధర్మయ్య : కారణం లేకపోవటమేం. యిదంతాఏమిటంటారు. వీళ్ళంతా వూరుమ్మడిగా నా భూముల్ని ఆక్రమించుకోవటం నా యింట్లో పనిపాటలు చేయకుండా నన్నన్ని విధాల వూరంతా వొత్తిడిచెయ్యటం కారణంకాదంటారా? నా ధన ప్రాణమానాలకు రక్షణేమిటి.

సర్కిల్ : అంతదూరం ఆలోచించాల్సింది ప్రభుత్వంఅనుకోండి.

ధర్మయ్య : ప్రభుత్వం అయినా పెద్ద ఆఫీసరైనా యీ జబ్బు నాతోనె పోతుందనుకుంటున్నారా!

సర్కిల్ : ఎవరేమనుకున్నా రోజులు మారాయ్ సార్.

ధర్మయ్య : ఏం మారాయండీ యీ రోజుకీ వందలకొరాలకి కిస్తు చెల్లిస్తుందెవరు! ఇన్‌కంటాక్సులిచ్చేదెవరు! సూపర్ టాక్సుకట్టేదెవరు! మరణసుంకాలు ఎవ్వరివ వసూలు అవుతున్నాయ్!

సర్కిల్ : నిజమే మరి.

ధర్మయ్య : కోట్లకొద్దీ అప్పుకావలసిన్నాడు మేమా! మాకు రక్షణివ్వాల్సొచ్చేప్పటికి రోజులు మారాయంటారు! ఏమిటండీయిది.

సర్కిల్ : (నవ్వుతూ) మీరొచ్చింది క్షేమసమాచారంగా సార్.

(నవ్వాడు) సరే మీ ప్రయత్నంలో మీరుండండి. నేతీసు
కునే జాగ్రత్త నేనూ తీసుకుంటాను.

ధర్మయ్య : ఎప్పుడో తీసుకోవటంగాదు. లేవండి. చెప్తా.

సర్కిల్ : యిప్పుడే వెళ్దాం అంటారా.

ధర్మయ్య : ఆఁ...

సర్కిల్ : (ఆలోచిస్తున్నాడు) యిప్పుడు కుదిరేట్టులేదే.

ధర్మయ్య : ఏమిటంటారు?

సర్కిల్ : శెలవు పెట్టబోతున్నానండి. యిప్పుడు మళ్లీ యీవ్యవ
హారంలో తలదూరిస్తే యింటిపనులు కుంటుపడేట్టు
న్నాయి.

ధర్మయ్య : అదేమిటండీ మీరు వుండగానే యీ వ్యవహారం
అటోయిటో తేల్చేద్దాం అనుకుంటుంటె.

సర్కిల్ : నిజమేంమరి ఏంచెయ్యను.

ధర్మయ్య : ఏమంత మునిగిపోయిందంటారు. ఎందుకు శెలవు
పెట్టడం.

సర్కిల్ : పెద్దమ్మాయిపెండ్లి తలపెట్టానండి. నిన్ననే సెటిలైంది.

ధర్మయ్య : అహాఁ... (ముఖం ముడుచుకుంది)

సర్కిల్ : పది రోజులనుంచి నానా అగచాట్లూ పడితె 15
వేలు ఇస్తేనేగాని వీల్లేదని మొండికేస్తే సరె పోనీలెమ్మని
అంగీకరించి రేపు 18వ తేదీ ముహూర్తం స్థిరపర్చాం.

ధర్మయ్య : శుభస్యశీఘ్రం... కానివ్వండి. ఏంజేస్తాం.

సర్కిల్ : ఎందుకు ప్రసాద్‌వాళ్లను మునసబు యింటికి పిలి
పించిపెట్టవలసిన నాలుగు చివాట్లూ గట్టిగా పెట్టేవెళ
తానండి... ఊఁ... మరి మీరూవచ్చి ఆ పెండ్లి
వాలుఖండించాలా వుంటె......

ధర్మయ్య : ఓ... తప్పకుండానూ, మీమాట కాదంటానా.

సర్కిల్ : అన్ని విషయాలూ అక్కడ్నే తేల్చేద్దాం. మీరు కొంచెం ఘట్టి ప్రియత్నంగా న రండి.

ధర్మయ్య : ఆఁ... ఆఁ...

సర్కిల్ : నమస్తే!

ధర్మయ్య : ఆఁ...ఆఁ... నమస్తే! నమస్తే! వదండి. (సర్కిల్ వెళ్ళాడు. ధర్మయ్య వాకిలిదాకా పంపి అటేకాస్తా) గుడ్డిగుడ్డిదైనా దానికి తెలుగు లేదని చేసింది లేకపోయినా చేతులుమాత్రం చాపుతుంటాడు. పెండ్లి తలపెట్టాడంట. వెర్రి. (అటూయిటూ పచారు చేస్తున్నాడు.)

శ్రీరంగం : ఆఁ... యిక లేవండి.

ధర్మయ్య : ఏఁవన్నాడు. పెట్టాడా సంతకం.

శ్రీరంగం : లేదు. చెప్పింట్లో చెప్పాడు.

ధర్మయ్య : కరణం.

శ్రీరంగం : ఆఁ! ఆయనకి కష్టంవచ్చినప్పుడు ఎవరూ ఆదుకో లేదట. ఎవరికే వొచ్చినా కానీదో......

ధర్మయ్య : మిడిశాముతె కక.

శ్రీరంగం : చివరికి చేశాడు లెండి.

ధర్మయ్య : మరి... మీాయన

శ్రీరంగం : చాటింపువేసినట్టు రాసుకుపోయ్యాడు లెండి.

ధర్మయ్య : అదిసర్లేవయ్యా! ఎంతలో సరైయ్యాడూ అని.

శ్రీరంగం : ఆఁ ఎంతా! వశై

ధర్మయ్య : వెళ్ళాడా.

శ్రీరంగం : ఆఁవెళ్ళక ఇక్కడి కొంపకూ, నెడవ చేరం. మీరు లేవండి.

ధర్మయ్య : లేవటంసరేగాని ముందాబ్యాంకిఎక్కొంటుచూడు.

శ్రీరంగం : ఏం జూడమంటారు.

ధర్మయ్య : డబ్బు ఎంతుందో చూడవయ్యా

శ్రీరంగం : చూసేదేముంది. పాతిక వేలున్నాయ్.

ధర్మయ్య : హాఁ...పాతిక వేలదాకా దేకిందీ! సరేభోంచేసిరా.

శ్రీరంగం : ఆఁ యిప్పుడిక భోజనంలేదూ నిద్రాలేదు.

ధర్మయ్య : ఊఁ...అదేమిటి! అన్నం తినకండానా! యిది యివ్వాళటిదో తెగేదా చచ్చేదా

శ్రీరంగం : అంతగా అయితే అక్కడే ఒక అణా అరటిపండ్లో ఏవో పట్టిస్తూపోవచ్చుతె పదండి.

ధర్మయ్య : సరే; పద. ఎన్నివేలు ఎదురుపెట్టినాసరే యీ అర్జును రద్దుచేయించాలి. (లోనికెళ్లారు - తెరలో పాట)

కొక్కుముందర మిడిసిపడకావా
భోగాలగని - వా
[illegible] [illegible] శిక్కించేవా.
ముద్దిపడి కాలాపా ప్రేమలు
[illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible] ॥సీతి

(పాట అయిపోతూండగా ధర్మయ్య, శ్రీరంగం బైటకెళ్తారు)

(తెర)

6-వ రంగం

(ఉరుములు మెరుపులతో వాన కురుస్తుంది. కొంత సేపటికి వాన వెలిసింది. ఎక్కడినుంచో వినసొంపైన స్వరం యిలా వినిపిస్తుంది)

కష్టాలో యిక తొలగిపోయె కాపాడవచ్చు
వృక్షములనుండి రాలిన పక్షులటుల
మసగచీకటి ముసుగులో మసలుచున్న
పేదలోకము బ్రతుకులకు వెలుగ నారా.

(తూర్పున పొద్దు పొడుస్తుంది. రైతులంతా ఏరువాక పాటపాడుతూ పోతున్నారు)

శాంత : (పసుపు కుంకుమతో వున్న పళ్లెం తీసుకొని యింట్లోనుంచి బయట వైపుకు వస్తూ)

— పాట —

సాగవయ్యా ఏరువాక ఆసామి
ఆపవయ్యా కరువుల రాక ,,
నీటుగ తలపాగ చుట్టి ,,
కోలేరు తీరిచి దిద్ది ,,
చేలన్నీ అరకలమయమూ ఆసామీ
సాలుకు వెయ్యిపుట్లను మోయగా ,,
పంటలు మాబాగా పండి ,,
యింటింటానందంనిండి ,,
ఆగిపోవు నాకలిశోకం ,,
అన్నదాత అంటది లోకం ,,

(పాట పూర్తికాగానే పళ్లెం చంకలో పెట్టుకొని వీధిలో వస్తుంది)

ప్రసాద్ : (బజాన చంద్రకోల, తలగుడ్డ, చేతిలో ములుకర్రతో శాంత

కనుక్కొస్తూనే) ఓహో! యింతా బొమ్మల్లా బోనాలకాడ
వుండే వ్యవహారం ... అమ్ముందా?

శాంత : (నవ్వింది ముందు) లేదు. విత్తనాల జొన్నలు తీసుకురా
పోయింది. (అంటూ సాగింది)

ప్రసాద్ : (శాంతను అనుమానంగా చూస్తూ) అక్కొచ్చి సాలుకు వెయ్యి
వుల్లు పండాలి గామాలు యీ సంవత్సరం.

శాంత : (తిరిగి ప్రసాదువంక చూస్తూ) ఓఁ (నవ్వుతూ వెళుతూండగా)

ప్రసాద్ : ఆఁ ... (అంటూ అర్థంచేస్తాడు)
(యింతలో వీరమ్మ వస్తుంది)

వీరమ్మ : కానియ్యమ్మా కానియ్యవే.

ప్రసాద్ : (కంగారుగా యిల్లోకెళుతాడు. శాంత వైపు కెళుతూంది)

వీరమ్మ : ముసలమ్మొస్తే అనుకుంటాను. ఎంత పొద్దుకాడ
లేసినా చింతకుంటకాడ అన్నట్టుండేమి పాడైన పని.
(యింట్లో కెళ్ళింది)

ప్రసాద్ : (పుస్తకమట్టి వున్న మస్తాను పట్టీ తీసుకువచ్చి పలుకుతూ మంత్రం
చేస్తుంటాడు. యింతలో కొండయ్య వస్తాడు.) గొప్పకట్టించ
టం అయిందా?

కొండయ్య : ఓ.

ప్రసాద్ : నిండుగా మామిడిచెక్కలా సమానంగా వస్తున్నాయా!

కొండయ్య : ఓ. ముప్పెక్కు.

ప్రసాద్ : అయితే కొత్త గొప్పుకు అంటురాయి. అదిగో సీసా.

కొండయ్య : (సీసాపక్కనే కాలు ఉన్నాడు)

ప్రసాద్ : ఆ మొరగట్ట సామానుకూడా తీసికెళ్ళి ఒకేసారి
కొట్టేస్తే పోద్దిగా!

కొండయ్య : (మొరగట్టు సామాన్లు తీస్తూ) దాసయ్యాడి బాబూ

ప్రసాద్ : జీతంలో కళ్ళాముగా.

కొండయ్య : ఎళ్లావూ? (అంటూ బైటకెళ్ళాడు.)

వీరమ్మ : (యింట్లోనుంచి కేకలేసుకుంటూ)

ప్రసాద్ : ఆఁ... ఎక్కడికమ్మా!

వీరమ్మ : చంద్రమ్మగారి కోటమ్మని పిల్లనిచ్చి పెడ్తె గోగిత్తల్లో సుకుతయ్యాత్తాండి. ఇయ్యాయిచ్చి అయిపొయ్యావని.

ప్రసాద్ : అమ్మా! పంతులు బాపయ్యగారింట్లో తియ్యాదోస గింజలుండాలే వాళ్ళ కొరిగసేలోసి సమవ్రారాగ్గాసినియ్.

వీరమ్మ : ఏవోఁరా! ఆయనసలె గుబుళ్ళ మాటాడు. ఏవం టాడో ఏమో.

ప్రసాద్ : ఆయనమాట ఆయనకే వుంటుంది. ఒకఅమగేసిరా మ్మా..... అమ్మా. లేకపోతె చంద్రమ్మని పంపించే.

అమరయ్య : (వీరమ్మ కెళ్ళాక) యింకా కొంపలుపట్టుకొని తిరిగే కాడనేవుంది. తేలిరానియ్యబోక. (ప్రసాదుతో) రెండో అరకెవ్వరదయ్యా.

ప్రసాద్ : వెంకట్రాయుడిదె.

అమరయ్య : దున్నలుఁగదూ.

ప్రసాద్ : అయినా బాగానె జోతయ్యో!

అమరయ్య : ఏఁ వేసుత్తయ్యో! మరిత్తనాలు పెట్టటానికి ఎవర్ని పిల్చా.

ప్రసాద్ : కొండయ్యని పిలిస్తినే! అడేం. ఇవ్వాళల్లా మనమ్లో నే వుంటాడు.

అమరయ్య : ఎక్కడన్నా మానసుగింజలు దొమ్మకమోగ్గే వాణ్ణెందుకు బిల్చావురా. ఎట్టోకట్టా ఆనాలుగుగింజలా నేనే రాలిపేవాణ్ణిగా.

ప్రసాద్ : అట్టావుండి అరకమ్మటి తిరుగుతా. మంచిపనే. మను
గులో తిరగ్గూడదన్నాడు డాక్టరు.

అమరయ్య : పొద్దుట్నుంచి తలనాదు. తే త్తేయిసికే త్తందయ్యా.

ప్రసాద్ : అందుకనేనా అరకమ్మట తిరుగుతానంటన్నావ్.

కొండయ్య : (వస్తూ) అమరయ్యా బాబూ ఏమైందా పొలం.

అమరయ్య : బంగపోత పోస్తే ఏమవుగాపోటం ఏందిరా.
(లోపికెళ్లాడు)

కొండయ్య : దేవుడు నల్లనినూపే నూత్తండాడు. మడుసులుకే
పుట్టింది. మాయ తెగులు. ఏంది బాబూ యీామళ్లీ
సంచులు పుచ్చుకొని పెద్దోళ్లుసుట్టూ ఏదచ్చనం చేత్త
న్నారంట.

ప్రసాద్ : తిరక్క మాటల్తో వదిలిపెడతారా? పొలం! సరే
గాని నువ్వు అన్నం దిన్నొచ్చావా.

కొండయ్య : నట్టి దానొచ్చాలె. మరేంటింకాలకం. పొద్దో
అరకలన్నీ పోతంబె.

ప్రసాద్ : అయిందైంది. (పట్టెడ పట్టుకున్నాడు)
(కాంతి ప్లాజ తప్పుతీసుకుని వస్తూ పక్కింట్లోవున్న పనుపుముద్ద
కొండయ్య నోట్లోకిన్ని యింట్లోకి వచ్చింది)

కొండయ్య : తు. తు. తు. చూడు బాబూ చూడు.

ప్రసాద్ : కాంత. కాంత.

కొండయ్య : అదేంది. మళ్లీ బెట్టమనా?

వీరమ్మ : (వచ్చింది) ఏందిరా యీగోల (కొండయ్యనుజూచి నవ్వింది)

కాంత : (యింట్లోనుంచి నవ్వుతూవచ్చింది)

కొండయ్య : చూడమ్మా. (అని నోరు చూపించాడు)

కాంత : పెట్టమన్నాడ త్తయ్యా! మా అవ్వ అన్నంపెట్టనందంట.

కొండయ్య : అంటా. అంటా. (ప్రసాదుతో) అబ్బాయ్ నెవ్వు

తుండా. నాగ్గనక కోపంవచ్చిందంటె మంచోణ్ణిగాదు.
ఊఁ ... ...

ప్రసాద్ : (నవ్వుతూ మువ్వలపట్టెడ గబగబా మోగిస్తూనే బైటకెళ్లాడు)

శాంత : (చిరునవ్వుతో సిగ్గుతో ఇంట్లోకెళ్ళింది)

అమరయ్య : (యింట్లోనుంచి పొగాకు పొయుకీస్తూ వచ్చి) ఏరమ్మోయ్ దగ్గేసు పదండిరా కొండలూ, ఆ నాలుగ్గింజలూ నల్ల బూటు రాలిపిరండిరా. అబ్బాయ్! ఓరబ్బాయ్.

వీరమ్మ : రామ్మా రావె యిత్తనాల్ సద్దదాం. కొండయ్యా.

అమరయ్య : ఏవిటో.

ప్రసాద్ : ఆఁ. ఆఁ. (వచ్చి) ఏవిటి! నాన్నా!

అమరయ్య : నూడయ్యా! చుట్టూకాయజొన్న పట్టెలే. రెండు గొర్లదట్టంగానే పెట్టించు. పిల్లి పెసర్లు కొంచెం ఎక్కువ గానే గలుపరె. ఆఁ... పల్లులో కొచ్చ్యాక క్రిందికీ మీదికీ ఒ గొర్రుపెట్టించు గోగులపట్టె.

ప్రసాద్ : సర్లే (గబగబా బైటకెళ్ళి అక్కడనుంచే బిగ్గరగా) నాన్నా మరి కందో!

అమరయ్య : చారెడుసేలో పట్టెలెందుగ్గాని. నాలుకండే పెట్టించరోయ్. ఓయ్.

ప్రసాద్ : (దూరంగా) ఆఁ...ఆఁ...

కొండయ్య : (యింట్లోనుంచి యిత్తనాలుపోసిన అలుకుబుట్ట నెత్తిన ఎత్తుకుని వచ్చాడు.)

అమరయ్య : ఆరేయ్ కొండలూ పైరెట్టుండాలో తెల్సా. కర్ర కర్రరంటకుండా అచ్చున గాయులుండెట్టుండాల.
(కొండయ్య వెనక వీరమ్మ శాంత వచ్చారు)

వీరమ్మ : అమ్మోయ్! మద్దాలే. చారెడుబియ్యం ఏయింది

యిసిరి జావగాసి మీ మావయ్యకి (చెప్పిముందుక సాగుతున్నారు.)

అమరయ్య : సర్లే పద్దరా.

అమీనా : అమరయ్యగారూ. అమరయ్యగారూ.

అమరయ్య : (వచ్చి) ఎవరూ.

అమీనా : అమరయ్యగారు మీరేనా

అమరయ్య : నేనేనండి.

అమీనా : యీ యిల్లుమీదేనా?

అమరయ్య : మాదె. ఎందుకు?

అమీనా : ఆ అరుగా మీదేగా?

అమరయ్య : ఆఁ ఆఁ

అమీనా : (దైటకమాని) ఏమండి. ఆ అరుగని పోనీయకండి.

కొండయ్య : ముసలాంట ఏమువాళ సాగబోంతలే నేమో...

అమీనా : సాగావుతె ముందాబుట్టకొక్కడ పెట్టినోయ్......

అమరయ్య : ఎందుకండి?

అమీనా : ఎందుకా ధర్మయ్యగారికి 17 వందలు బాకీవున్నందు

ప్రసాద్ : (అదే అంటేమాగా, యింతలోకి వచ్చారు.) 17 వందలూ

అమరయ్య : 7 వందలేనండి. (పరధ్యానంగాన్ని అడుగుతారు.)

అమీనా : 7 వందలో 17 వందలో ముందు డిక్రీవినండయ్యా.
విజయవాడ డిస్ట్రిక్ట్ మునసబ్ కోర్టు ఒరిజనల్ సూట్
నెం. 318 of 1952వ. సంవత్సరం.

వడ్డీకానులు ధర్మయ్య......... వాది.
డిక్రీహోల్డర్.....................
ఎదిరి... నేరని అమరయ్య... ప్రతివాది.

జడ్జిమెంట్ డెటాక్.

ప్రతివాది ధర్మవరం గ్రామకాపురస్థుడు నేరని వెంకయ్య కుమారుడు అమరయ్యవల్ల వాదికి రావలసిన ప్రోనోటు బాకీ 17 వందల రూపాయలున్నూ అందుపై 12% చొప్పున దావా తేదీవరకు వడ్డీయున్నూ సదరు తేదీ నుండి 6% చొప్పున దరిమిలా వడ్డీయున్నూ యీదావా ఖర్చులున్నూ మొత్తం 2033–11–9 లు. ప్రతివాది స్థిరచరాస్తులువల్ల రాబట్టవలసి యున్నది. కాబట్టి యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తియున్నూ, యితర చరాస్తులున్నూ, వాది ఏజెంటు వాయిదాల శ్రీరంగంగారికి వప్పగించవలసినది. ఆటంకపరచే ఎడల పోలీసు సహాయంతో ప్రతివాదిని ప్రతివాది మనుషులను తొలగించుటకు అధికారము యివ్వడమైనది.

నాచేవ్రాలున్నూ కోర్టు మొహరున్నూ వేయబడినది—

ప్రసాద్ : ప్లయింట్ చేసింది డిక్రీ పొందింది మాకేం తెలియక— ప్లేదేమండి? (సౌమ్య కాంతతో చెప్పింది. కాంత బైటకి పరుగెత్తింది)

అమీనా : ఎట్లా తెలుస్తుందండి. వచ్చిన నోటీసులు వచ్చినట్టె తిరగ్గొట్టిస్తే.

అమరయ్య : నోటీసులువచ్చిందెప్పుడూ తిరగ్గొట్టించిందెప్పుడూ ఏమయ్యా! శ్రీరంగం!

కొండయ్య : మాట్లాడవేమయ్యా అడిగేది నిన్నుగాదు.

అమీనా : ఏమిటయ్యా ఆయనడిగేది నిన్నడిగేది. ముందు యిల్లు ఖాళీజేసి బైటకి నడవండి.

అమరయ్య : ఎందుకు వెళ్లాలి. చస్తే ఎల్లను. నాదీయిల్లూ పొలం. ఎవడబ్బా సొత్తేంగాదు.

అమీనా : నిన్నటివాకా నీదె.

అమరయ్య : ఎప్పటికీనాదె. నే చచ్చేదాకానాదె.

అమీనా : యిప్పట్నించి ధర్మయ్యగారికి హక్కేర్పడిందయ్యా. ఇదేం అల్లాటప్పా వ్యవహారంగాదు. బుకాయిస్తేపోను. ప్రభుత్వ ప్రవృత్తిస్వ.

కొండయ్య : ఏ పెభుత్వమండీ.

అమీనా : మీ ప్రభుత్వమేనయ్యా.

కొండయ్య : మా పెబుత్వెము మారాజుల పెబుత్తెము 7 వందలని 17 వందలుజేసి ఎవ్వడికొంప ఎవ్వడికెయ్యాలని!

అమీనా : అమాట ప్రభుత్వాన్ని అడగవోయ్.

కొండయ్య : మెవ్వరితో చెప్పిజేసిందివని పెబుత్వం. ఎవరితో చెప్పకుండా చెయ్యకుండా జవ్వుతులు ఏలాలు అన్నీ ఆసిట్టం మీయిష్టవేనే!

అమీనా : (కోపంగా.) అవన్నీ మీకు కోర్టుద్వారా రుజువుజేసుకోవాలండి. మీకు తెలియదు; యిదిమామ్యాటే.

కొండయ్య : ఎస్టేటింకం టి నాటకట్టియమంటవేనా? దూటే అంటె సూటే.

అమీనా : యింతకీ మీరు నేదేమిటండీ. కదలమంటారా?

ప్రసాద్ : అదీ ఒక నేరమేగా.

అమరయ్య : నేరం. నా యింట్లో నేనుంటం నేరం......కాదు.

ప్రసాద్ : అవున్నాన్నా మనింట్లో మనం వుండటం నేరం చమట్లోడ్చి పండించటం నేరం పనిచూపించమనటం నేరం పిల్లాజెల్లా పచ్చపచ్చగా బ్రతికేది నేరం.

అమరయ్య : కాదు. కాదు. నేరంకానేకాదు. నాకీ యిల్లు
ఏమైనా నాదెయిల్లు.

ప్రసాద్ : నాన్నా. యిప్పుడీ యిల్లు కాదంటె పోలీసులు వస్తారు. పరువు మర్యాద పాటించకుండానే బలవంతాన బజార్లో కీడుస్తారు. అదేమంటె ఏమైనా జేస్తారు.

అమీనా : అమరయ్యగారూ.

అమరయ్య : ఏంబాబూ! మీరూ పిల్లాజల్లాగలోళ్లేగా మాకుంది ఆరెండకరాలు యీ కొంపేనే. యీకాస్తతో మేమెట్లాబతికేట్టు చెప్పండి. న్యాయం యిసారిచ్చండి.

అమీనా : నాన్యాయం ఎవరిక్కావాలి చెప్పండి. చెప్పింది. చెయ్యటమెగాని చెప్పిచేయించే అధికారం మాకులేదు.

ప్రసాద్ : అవును లేదు. మీకేగాదు. మన్నిపంపించి దేశాన్ని జీవంపోసే ఆసాములకే లేదు. ఒక్కసారి ప్రభువైన వాడు. ఎంతక్రూరంగా ప్రవర్తించినా ఎంతదుర్మార్గంగా పాలించినా ఎన్నిదౌర్జన్యాలు చేయించినా వాడిని గద్దె నుంచి దొర్లించే అధికారం ప్రజలకే లేకుండా పోయింది. ఎప్పుడు ఎందుకులేకుండా పోయిందో ఎవరికీ తెలియదు.

శ్రీరంగం : ఏమిటంటావ్ యీ సోది.

అమరయ్య : ఏందిరా. సోదంటరా. మాసోకనీకు సోదైందంటరా. (మీదికొస్తాడు)

అమీనా : అమరయ్యగారూ.

కొండయ్య : తన్నూ యీడబ్బ ఎవడొస్తాడో చూద్దాం.

రాము : (శ్రీరంగా వస్తూనే) దొంగనోట్లు పుట్టించి ఎవ్వడిదీనం తీద్దాం అనుకున్నావురా. (కొట్టబోతాడు. ప్రసాద్ ఆపుతాడు)

ప్రసాద్ : రామూ ! – ఆగు...

దాసు : ఆగండి. యీడిపాపిణాలు తియ్యాలి.

ప్రసాద్ : దాసూ. (పెద్దగాఅని వాటేసుకున్నాడు)

అమీనా : చూడండి. అన్ని అర్థమ్ము కీసుకొచ్చిందాయన.
అసలు జరపటానికొచ్చిన మాదేముంది చెప్పండి.
మేంగాదంటె మరొకరైనా వచ్చేదేగా. మీరేదన్నా
అడగదల్చుకుంటె ఆ ధర్మయ్యగార్ని అడగటంమంచిది.

అమరయ్య : అవును. ఆయన్నే అడుగుతా. ఆయనకాళ్లే పట్టు
కుంటా. నాకింత కూడుబెట్టమని ఏడుకుంటా (గబగబా
బైటకెళ్ళుతున్నాడు. అమరయ్యతోబాటు)

ప్రసాద్ : నాన్నా!

వీరమ్మ : నాయనా.

ప్రసాద్ : (తెరలో) దాసూ. (అంటూ బైటకెళ్ళాడు)

అమీనా : ఊఁ... ఊఁ... యింటికి తాళం బెట్టండి శ్రీరంగం
గారూ.

శ్రీరంగం : (నవ్వుతూ)

పరిత్రాణాయ సాధూనాం
వినాశాయచదుష్కృతాం.
ధర్మసంస్థాపనార్థాయ
సమ్భవామి యుగే యుగే.

తాళంచెవి జేబులోనుండి బైటకు తీశాడు.

(తెర)

7_వ రంగం

ధర్మయ్యగారి యిల్లు

(ధర్మయ్య అటూయిటూ తిరుగుతూ. [illegible] చూచి వచ్చి సోఫాలో కూర్చుని పేపరు చదువుతున్నాడు.)

అమరయ్య : (వస్తూనే) బాబూ! బాబూ! (కాళ్ళమీద పడి) ఒకేడుగాదు రెండేళ్ళుగాదు. 14 ఏళ్ళనుంచి నీ పొలం జేస్తున్నా. నెత్తురు మాంసాలొడకట్టుకున్నా. పొళ్ళా ఒళ్ళుదున్నా. పండినా పండకపోయినా కొల్చిచ్చా. బకాయీలకు వడ్డీలు; ఆ వడ్డీలకు వడ్డీలు చెల్లించా. తిన్నానో తిన్లేదో దేవుడికే తెలియాలి.

ధర్మయ్య : నోర్ముయ్. చిలక్కి చెప్పినట్టు చెప్పా. నాకెదు రావద్దని. విన్నారా!

అమర : నన్నన్యాయంసేయకండి. నీమాటకాదన్నదెప్పుడూ లేదు. నా నోటికాడ కూడుతీయకండి. నాటి సంసారిని. వూరు అమ్మనాళ్ళో కట్టిలమ్ముకోలేను. బాబూ. బతికించండి.

ధర్మయ్య : (మెల్లగా లోపలకెళుతూ) నాటిసంసార్లు. పండంటిజనాములు. (వెళ్తాడు)

ప్రసాద్ : నాన్నా! (పుసీగా వచ్చి తండ్రిని కేకేస్తున్నాడు. ఆ వెనక కొండయ్య, వీరమ్మ, చలమయ్య, జ్ఞానయ్య వచ్చారు) నాన్నా! యిప్పటికీవూళ్ళో మనం ఎన్నోవాళ్ళం నాన్నా.

అమరయ్య : అవును బాబూ! యిన్నాళ్ళనుంచి నీ మాటనమ్మి లేకపోయ్యాను. నీకన్యాయంజేశాను. నిన్ను అన్యాయం చాల సన్నాసిని జేశాను. నిలవనీడ నా అని చెప్పుకునేందుకు గోరంత నేలగూడా లేకుండా జేశానంటూ) అయ్యో (గాబరించుకుని ఏడుస్తున్నాడు. అందరి కళ్లల్లో నీరుతిరిగింది.)

ప్రసాద్ : పోతేపోయింది. యిప్పటికైనా నిజం తెలుసుకున్నావ్. ఆదేవది వేలు.

అమరయ్య : ఆఁ! ఎందుకుబాబూ. బమ్మాశాకల్లేవున్న నీసత్తిన పిడికెడు బియ్యం పోసేబదులు బండెఁత సంసారాన్నే కానంటరా అయ్యా నీకెందుకురా యీయయ్య. యింకెందుకురా. (సీతమ్మ ఏడుస్తుంది.)

ప్రసాద్ : నాన్నా!

అమరయ్య : న్నాన్న.

ధర్మయ్య : ఏమిటి ఏడుపు. బైటికినడుస్తారా? గెంటించాలా.

అమరయ్య : నాకెందుకయ్యా యీ బతుకు నాపొలంతో బాటు నన్నుగూడా. ఎత్తుకుపోగూడదయ్యా దేవుడు,

ధర్మయ్య : చెప్పేదిమీకే

కొండయ్య : సెబుతారండి. ఎందుకుసెప్పరూ. మీరెప్పుడూ సెబుతానేవుంటారు. మాకేబుద్ధిలేదు. యహోవదండి. నవిలికంటికి నీరుగారితె యాటగాడికి ముద్దంట.

ధర్మయ్య : ఆకేయ్

ప్రసాద్ : అమ్మా రా! (ముందుకు పోగాడు)

సీతమ్మ : ఎక్కడికెళ్దామయ్యా ఎవ్వరిపంచన తలదాచుకుందాముర్రా. మమ్మల్నిగంగలో కలుపుతావురా. మనం ఎట్టా బతుకుతాంరా అయ్యా!

శాంత : బాబూ! బాబూ! పొలం అంతా రాక్షిలమయమై పోయింది. అరకలు ఆపేశారు.

ప్రసాద్ : ఆఁ... అరకలాపేశారా!

శాంత : ఆపటమేగాదు. అందినవాళ్ళని అందినట్టు లాఠీలతో

చావబొత్తున్నారు. వూరంతా పొలంఅంతా అల్లకల్లో
లంగా వుంది.

కొండయ్య: లేవండి. రోజూ యిట్టా జచ్చేకంటె బతకటం కోసం పోట్లాడదాం. అంతగా సావాల్సొస్తే అంతా కట్టగట్టుకొని ఆ కౌలు పొలంలోనే సద్దాం. పదండి.

ధర్మయ: ఆగండి.

ప్రసాద్: వీల్లేదు. ఏ పొలంకోసం యిన్నేళ్లుగా కొట్లుచుట్టూ తిరుగుతున్నామో. ఏపొలంకోసం నాకుటుంబాని కి గతులొచ్చాయో ఏ పొలంకోసం దేశంలో చావుబ్రతుకుల పోరాటం సాగుతుందో ఏ పొలంకోసం వందల మంది విప్లవయోధులు తమ పవిత్రమైన ప్రాణాల బలిపెట్టారో ఆ పొలంకోసం ఆ కౌలు పొలంకోసం ప్రాణాలకు తెగిస్తాం. మీరుగాదు. మిమ్మల్ను సృష్టించినవాళ్లువచ్చినా ఆగేదిలేదు. పదండి.

ధర్మయ్య: నిలు. కాలుకదిపారంటె కాల్చేస్తా. (తుపాకి అందుకున్నాడు)

అమరయ్య: కాలువు. నన్ను కాలువు. నేనూ చావాల్సింది. మూడుదమ్మిడిలు చెయ్యని నేను నీసాటోణ్ణిగా విర్రవీగినందుకు కాల్చు. కులంఅని, తలంఅని లేనిగొప్పకోసం పాకులాడినందుకు కానియ్. పదుగురిమాట పాటించక నీ అండతో లోకాన్నేలదామని కలలుగన్న యీగాడ్ది, యీణ్ణిగాల్చు. అన్నాయంగా నాపొలం తీసుకుంటున్నావుగా. నాప్రాణాలుగూడా తీస్కో.

ధర్మయ్య: ఆరేయ్! (అమరయ్యను త్రోశాడు. అమరయ్య పడిపోయాడు)

అందరూ : అరేయ్! (ధర్మయ్యపై కురికారు)

సర్కిల్ : ఆగండి. మీ యిష్టమొచ్చినట్లు చెలాయిద్దామను కున్నారా ! మేమంతా ఎందుకున్నామనుకున్నారు (ధర్మయ్య చేతిలో తుపాకీ అందుకుని వ్యాన్‌లో పెట్టమని లోని కొస్తాడు)

కొండయ్య : అలాగా జనాన్ని అదుపులో పెట్టేందుకున్నారు. కలిగిన మారాజుల్ని కాపాడ్డానికుండారు.

ప్రసాద్ : ఆపటానికీ ఆగటానికి హద్దంటూ వుంది. మాగొంతు మీద కత్తిపెట్టి... (సర్కిల్ ఉరిమి ప్రసాదును చూచాడు)

ధర్మయ్య : నాకొంప మీదకి దొమ్మీకొచ్చి.

అమరయ్య : మేమా!

సర్కిల్ : సైలెన్స్.

ప్రసాద్ : దొమ్మీ! ఏ దొంగల్ని యిరవై వందలు చేసి యిల్లూ పొలం కాజేసింది. దొమ్మీగాదు. వూరంతా కడుపులు మాడ్చుకుని కాళ్లరిగేట్టు కోర్టులచుట్టూ తిరిగి తెచ్చు కున్న పర్మిషన్ను... (పర్మిషన్ కాగితం జేబులోనుంచి)

ధర్మయ్య : కొంపలమీద జాస్తివ్యం చెయ్యమని ఎవడిచ్చాడ్రా!

సర్కిల్ : జాస్తివ్యం వాళ్లదిగాదు. (ప్రసాదు చేతిలోని కోర్టు పర్మి షన్ కాగితం తీసుకుని చదువుతాడు)

ధర్మయ్య : మాదంటారా!

ప్రసాద్ : కాదంటారా.

అమరయ్య : ఏ మొకంపెట్టుకుని ఛీ. పెద్దమడిశంట పెద్దమడిశి.

ధర్మయ్య : మేమేం పెద్దమనుషులం కేవోయ్.

ప్రసాద్ : కాడిలాగే వూరును నాశనం జేయించాలన్నా చట్ట బద్ధమైన కోర్టుపర్మిషన్ను కాలదన్నాలన్నా ఆదేం అంటే

తుపాకులు పేల్పించాలన్నా పెద్దమనుషులకుగా... పైద
వాళ్ల కేం చేతవుతుంది.

సర్కిల్ : ఊఁ...

ధర్మయ్య : చూచారా

సర్కిల్ : చూచాను. అంతా అర్థంజేసుకున్నానుగూడా.

ధర్మయ్య:అయితే చెయ్యండి. పిల్లనియివ్వాలె యిక్కడెఅరెస్టు...

కొండయ్య: చెయ్యండి. అరెస్టుగాదు. నిలబెట్టి కాల్చివా రెయ్యండి
వొప్పుకుంటాం. నేరంవున్న చోట దండన జరగాల్సిందే.

ధర్మయ్య : జరిగితీరాల్సిందే.

కొండయ్య : మా శిరుములు క త్తిరించుకపోయినాసరె అన్యా
యాన్నికి అంగీకరించం. చెయ్యండి. మానేరం ఏందో
రుజావుచెయ్యండి. (పైపంచ నెత్తికి చుట్టాడు)
(అందరూ పంచలు పైకి కడుతున్నారు సర్కిల్ అందరిని చూడాడు
వి త్తరపోతాడు)

ధర్మయ్య : సందేహించకండి.

సర్కిల్ : లేదు. సందేహాలకి సమాధానాలకి యిక ఆవ్వలేదు.

ధర్మయ్య : సావకాశంగూడా లేదండి.

సర్కిల్ : అవును లేదు.అందుకే లా అండ్ ఆర్డర్ను వ్యతిరే
కించి ఆరమ్ను ఆక్టును అతిక్రమించి శాంతిభద్రతలకు
భంగకరంగా ప్రవర్తించే ... వారిని ...

ధర్మయ్య : ఆఁ! శాంతిభద్రతల పేరుతో నా భూమిని శాశ్వ
తంగా పీళ్ళకు ధారబోస్తారా!

సర్కిల్ : లేదు.

ధర్మయ్య : మరి...

సర్కిల్ : నాకలాంటి అధికారాలేవీ లేవుకూడా. నేననేది ఒక్కటే. సాగుచేసుకునేందుకు ఆసాములకు కోర్టువర్మిషన్ వుండటంటున్నా దాన్ని కాదనటానికి మీకు నాకు ఎవ్వరికీ ఏవిధమైన అధికారము లేదంటున్నా, అంతే.

ధర్మయ్య : అంతేనంటారా?

సర్కిల్ : అంతే. ఆ భూమిని శాశ్వతంగా మీక్రిందే వుంచుతుందో కౌలుదార్లకు దక్కనే కల్గిస్తుందో అన్నిహక్కులనూ కౌలుదార్లే అనుభవించేట్టు చట్టాలే ప్యాస్ చేస్తుందో ఆలోచించి నిర్ణయించి అమలుకు పెట్టవలసింది ప్రభుత్వం.

ధర్మయ్య : ఊఁ.........

సర్కిల్ : ఆరమ్ను ఆక్టు అతిక్రమణక్రింద, కోర్టుధిక్కరణ నేరం క్రింద మిమ్మల్ని. యిప్పుడు అరెస్టుచేస్తున్నాను. "యు ఆర్ అండర్ అరెస్టు" (ఒకర్నొకరు తీవ్రంగా చూచుకున్నారు.)

శ్రీరంగం : అవునండి. అరెస్టు చెయ్యాల్సిందె. లేకపోతే వూరు బ్రతికేట్టులేదు.

సర్కిల్ : వారితోపాటు మీరుకూడా నడవండి.

శ్రీరంగం : చిత్తం.

సర్కిల్ : యీచిత్తంలోనె వూళ్లకి వూళ్లు చిత్తయిపోతున్నాయి. నడవండి. (శ్రీరంగం యింట్లోకెళ్లుతున్నాడు.) శ్రీరంగంగారూ అటుగాదు. యిటూ. బైటకి. ఏ 444 ఫోర్ డబల్ఫోర్

కెరల్ : సార్.

సర్కిల్ : వీరిద్దర్ని వాన్ ఎక్కించండి.

శ్రీరంగం : వూరును కనిపెట్టుకబ్రతికే నాదేముండండి.

అమరయ్య : ఓరినీ తల్లి కడుపుకాలగదరా!

కొండయ్య : అంది తెజుట్టు అందరివో తైకాళ్ళు.

దాసు : అంతేగా మరి.

సర్కిల్ : మర్యాదగా వస్తారా. చేతిలు వేయించి తీసికెళ్ళమంటారా! (ధర్మయ్య శ్రీరంగం ఇకరి మెడలోను మూడుస్నాను ముందుకు సాగిపోతున్నారు)

తెరలో :
సీతులను వల్లించి నెత్తిన
చేతులిడి నినుకేద నాకల
బాధలను బంధించుటది – నీ
బ్రతుకు దెరువుకు బంధికాన ॥నీతి॥

(సర్కిల్, ధర్మయ్య, శ్రీరంగం వెళ్లిపోయారు)

ప్రసాద్ : చూచావా కొండయన్నా. అంతా ఒక్కమాట మీాద వున్నందువల్ల ఏంజరిగిందో.

కొండయ్య : అవును బాబూ. ఎంటితో ఏనుగును కట్టొచ్చని వూరికె అన్నారా!

దాసు : వూరంతా ఒక్కమాటమీాదుంటె దానిదేవుంది బాబూ. మేడిగుడు బెట్టమంటె పెట్టదూ!

అమరయ్య : ఏంఅయ్యా. యిక మనపొలం మనకుండేట్టేగా.

కొండయ్య : నీపొలం యాడికిపోద్దే. యియ్యాలుమోవులుమిాక కొండంతి ధర్మయ్యా సిరంగంవుంటే!

అమరయ్య : ఊఁ... ఏదికాక్ లేవోయ్. (అందరు నవ్వుతున్నారు)

ప్రసాద్ : సరిలెవదండి.

కొండయ్య : ఆఁ ఆఁ... వూరంతా మనకోసం కాసుక్కూచో నుండాలి. పదండి.

ప్రసాద్ : అమ్మా!

వీరమ్మ : నాదేవుందిరా నాయనా. యీపీడా విరగడైంది. నా దిగులుదీరింది.

ప్రసాద్ : (నవ్వి) అవ్వునేనా. కాదమ్మా. యీ భూస్వామిక విధానం రద్దై దున్నేవాడికి భూమిమ్మీద శాశ్వతహక్కు ఏర్పడి భూమిని అమ్మటం కొనటం అనే నీచపద్ధతి అంతమయ్యేదాక ఆసామికి యీ అగచాట్లు వుంటూనే వుంటాయమ్మా! ఆనాడే అవన్నీజరిగిన్నాడే ఆనందం ఆసామికి వదండి.

తెరలో : — పాట —

లేండోయ్ లేలెండోయ్.
రారండోయ్– కదలండోయ్...
నడవండోయ్– రైతులుకూలీల్.
చిటపట చినుకులు
ఉరుములు– మెరుపులు
మెరిసె మెరిసె– మెరిసె మెరిసె
తొలకరి తల్లికి పొంగలి– పులకం
తొలిమొక్కులిడన్– లెండోయ్–
గణగణ గణగణ–
గంటలు మువ్వలు
మ్రోగె మ్రోగె– మ్రోగె మ్రోగె
పరుగున అందరు
పులుంగ్రలతో
అరకలుపట్టర– లెండోయ్–

సంపూర్ణం

—(లు)—

చదవండి!

నగారా ప్రచురణలు

భార్యాభర్తల మధ్య	0—8—
ఆకాశదీపాలు	1—0—
[illegible]	4—0—
[illegible]	0—10—
[illegible]	1—0—
అసలు	2—12—